Pubilshed from Kakinada

PRGI NO : APTEL/25/A1470

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




కాకినాడ KAKINADA | సంపుటి : 02 Vol.No : 02 | సంచిక : 156 Issue No : 156 | శనివారం Saturday | ఏప్రిల్ 18, 2026 18 APRIL 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



తల్లి, చెల్లిని గుర్తుచేసుకుని

## ఓటేయండి

» ప్రధాని మోడీ

న్యూఢిల్లీ : మహిళా రిజర్వేషన్ చట్ట సవరణలపై కీలకమైన ఓటింగ్ జరగనున్న నేపథ్యంలో ప్రధాని మోడీ శుక్రవారం లోక్‌సభ ఎంపీలందరికీ ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దయచేసి మీ కుటుంబాల్లోని మహిళలను గుర్తుచేసుకుంటూ.. మీ మనస్సాక్షిగా ఈ బిల్లుకు అనుకూలంగా ఓటు వేయండి.



కుప్పం కోర్టు ఉత్తర్వులను సస్పెండ్

## చేసిన హైకోర్టు

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : సిఎం చంద్రబాబుపై పోస్టులు పెట్టిన కేసులో నిందితుడు, వైసిపి మీడియా విభాగం ప్రధాన కార్యదర్శి పూడి శ్రీహరిపై కుప్పం కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సస్పెండ్ చేసింది. చంద్రబాబుపై అనుచిత పోస్టులు పెట్టిన నేపథ్యంలో...శ్రీహరితోపాటు, గిరిధర్‌రెడ్డిని పోలీసులు అరెస్టు చేశారు. అయితే, ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి పోస్టులు పెడుతున్నట్లు ఆధారాలు సేకరించిన పోలీసులు వాటిని కోర్టుకు సమర్పించారు.

- మిగతా 2లో..

వంకలు మాయం...

# వాగులు మాయం..!



ప్రజా భూమిప్రతినిధి, తిరుపతి రూరల్ : సంపాదనే ధ్యేయంగా పెట్టుకున్న కొంతమంది స్వార్థపరులు సహజ వనరుల సహజతవ్వాన్ని కూడా చెరిపేస్తున్న సంఘటనలు చోటుచేసుకోవడం ఈ దరిత్రి చేసుకున్న దౌర్భాగ్యమా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

### సహజ వనరులను విచ్ఛిన్నం చేస్తున్నా..

- చేష్టలుడిగి చూస్తున్నారు అధికారులు...
- నదులను ఈ పామరులు పాడు చేస్తుంటే...
- ప్రకృతి ప్రకోపం సంభవిస్తే...
- పేద ప్రజల ప్రాణాలకు దిక్కులేకపోతే..
- దండిచాల్సిన అధికారులు దండుకోవటమే పనిగా ఉంటే...
- ఈ దరిత్రి దారేటో మరి...
- ఈ దుర్మాగాపు పనులకు దండుగా నిలిచేదెవరు..
- స్వర్ణముఖీ నదికి ఎన్ని శాపాలో మరి...
- తిరుచానూరుఅక్రమాలకు అడ్డుకట్ట వేసేదెవరు..?

2 పేజీలో..

ప్రకృతి మాత అస్థిత్వాన్ని స్వార్థపూరిత ప్రయోజనాల కోసం పాడు చేస్తే భవిష్యత్ లో ప్రకృతి మాత ప్రకోపం చెందితే బడాబాబులు ,అవినీతి పరుల అరాచకపు పనులకు పేద ప్రజల ప్రాణాలు అదే ప్రకృతిలో ఒదిగి పోయే ప్రమాదం ఎంతయినా లేకపోలేదు. ఈ అన్యాయ పు,అక్రమ పనులను అడ్డుకో వాల్సిన అధికార యంత్రాంగం దండుకోవడానికే పరిమితం అయితే ఈ దరిత్రి కన్నెర్ర కు దిగువ స్థాయిలో ఉన్న దీన ప్రజలు మరింత దీనస్థితికి చేరుకుని వారి జీవన ప్రమాణాలు గాలిలో దీపం లా తయారు కాక తప్పవన్నది జగమెరిగిన సత్యం.. ఇంతకీ ఇంతటి దుర్మాగాపు పనులు ఎక్కడ ఏ ప్రాంతంలో జరుగుతున్నాయనే వివరాల్లోకి వెళితే..తిరుపతి రూరల్ మండలం తిరుచానూరు గ్రామపంచాయతీ పరిధిలో నీటి వనరులపై జరుగుతున్న అక్రమాలు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నాయి.





స్వచ్ఛాంధ్ర సాకారానికి పటిష్ట

# కార్యాచరణ

### 100 శాతం చెత్త సేకరణ, ప్రాసెసింగ్ జరగాలి

» మున్సిపాలిటీల్లో కొత్తగా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం » పార్కులుగా గ్రామీణ, పట్టణ సరిహద్దు డంపింగ్ యార్డులు » 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు » స్వచ్ఛాంధ్ర ర్యాంకుల్లో విశాఖ జిల్లాకు మొదటి స్థానం...చివరన నిలిచి ఏఎస్ఆర్ జిల్లా

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : స్వచ్ఛాంధ్ర సాకారం కావడానికి నిర్దేశించుకున్న లక్ష్యాలు నిర్ణీత సమయానికి పూర్తయ్యేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. లక్ష్యాలు చేరుకోవడంలో విఫలమైతే... కారణాలు అన్వేషించి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. క్యాంపు కార్యాలయంలో 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' పురోగతిపై ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఈ ఏడాది మార్చి 31 వరకు రూపొందించిన స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర ర్యాంకులను అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు.

- మిగతా 2లో..

భారత ఎన్నికల మ్యాప్‌ని మార్చాలని

## ప్రభుత్వం కోరుకుంటోంది

» లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ

న్యూఢిల్లీ : లోక్‌సభలో రాజ్యాంగ సవరణ బిల్లుపై శుక్రవారం లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ప్రసంగించారు. ఈ రాజ్యాంగ సవరణ బిల్లుకు, మహిళా రిజర్వేషన్‌తో ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు.

2 పేజీలో..



ఆర్టీజీఎస్ సీసీటీవీ 360..

# నమ్మికైన నేస్తం

- ప్రజల భద్రతకు భరోసా ఇస్తున్న సర్వైలెన్సు వ్యవస్థ
- రోజుల వ్యవధిలోనే ముగ్గురు బాలల ఆచూకీ కనుగొన్న సీసీకెమెరాలు
- యలమంచిలిలో ఇద్దరు, అనంతపురంలో ఒకర్ని కనిపెట్టిన కెమెరాలు
- తప్పిపోయిన చిన్నారులను తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు



ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి: ప్రభుత్వం ఏర్పాటు చేసిన సర్వైలెన్సు కెమెరాలు ప్రజా భద్రతకూ భరోసా కల్పించే దిశగా కీలక పాత్ర పోషిస్తున్నాయి. ఇంటి నుంచి తప్పిపోయిన చిన్నారుల ఆచూకీ కనిపెట్టి, వారిని వారి కుటుంబసభ్యులకు అప్పగించడంలో ఆర్టీజీఎస్‌లోని సీసీటీవీ360 వ్యవస్థ పోలీసులకు కీలక సహకారం అందిస్తోంది.

2 పేజీలో..




గల్ఫ్ ను వీడిన మూడు ఇరాన్

## చమురు నౌకలు : క్ప్లర్

బ్రస్సెల్ : ఐదు బ్యారెల్స్ చమురుతో నిండిన మొదటి మూడు ఇరాన్ నౌకలు హోర్ముజ్ జలసంధి ద్వారా గల్ఫ్ ను వీడినట్లు సముద్రయాన ట్రాకింగ్ సంస్థ క్ప్లర్ శుక్రవారం తెలిపింది. అమెరికా దిగ్బంధించినట్లు ప్రకటించిన తర్వాత.. ఇవి హోర్ముజ్ నుండి బయలుదేరినట్లుగా ఆ సంస్థ పేర్కొంది. డీప్ సీ, సోనియా 1, డియోనా నౌకలు, వరుసగా ఏప్రిల్ 2, 8 మరియు 9 తేదీల్లో చమురుతో ఇరాన్ లోని ఖర్గ్ ద్వీపం నుండి బయలుదేరిన నౌకలు బుధవారం హోర్ముజ్ జలసంధిని దాటినట్లు వెల్లడించింది.

బంగారం దిగుమతులపై

# కేంద్రం కీలక నిర్ణయం..

### 15 బ్యాంకులకు అనుమతి

- బంగారం, వెండి దిగుమతికి 15 బ్యాంకులకు కేంద్రం అనుమతి
- 2026 ఏప్రిల్ 1 నుంచి 2029 మార్చి 31 వరకు అమల్లో ఉండేలా ఉత్తర్వులు
- దిగుమతుల్లో పారదర్శకత పెంచడమే లక్ష్యమని ప్రభుత్వం వెల్లడి
- మార్చిలో 9 నెలల కనిష్ఠానికి పడిపోయిన బంగారం దిగుమతులు
- భారత్‌లో గోల్డ్ ఈటీఎఫ్‌లు, డిజిటల్ గోల్డ్‌కు పెరుగుతున్న ఆదరణ



2 పేజీలో..

న్యూఢిల్లీ : బంగారం, వెండి దిగుమతుల విషయంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని 15 ప్రధాన బ్యాంకులకు పసిడి, వెండిని దిగుమతి చేసుకునేందుకు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) శుక్రవారం ఒక నోటిఫికేషన్ జారీ చేసింది.

మమతా బెనర్జీ పాదయాత్రలో

# అనూహ్య ఘటన..

### దూసుకొచ్చిన యువకుడు

- భద్రతా వలయాన్ని ఛేదించుకుని వచ్చిన యువకుడు
- మమత కాళ్లు మొక్కే ప్రయత్నం చేసిన వైనం
- దిగ్భ్రాంతికి గురైన మమతా బెనర్జీ
- యువకుడిని పక్కకు లాగేసిన సెక్యూరిటీ సిబ్బంది

2 పేజీలో..



పశ్చిమ బెంగాల్ : పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో ఎన్నికల వేడి తారాస్థాయికి చేరిన వేళ, ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పర్యటనలో అనూహ్య ఘటన చోటుచేసుకుంది.



భక్తులకు రుచికరమైన, శుచికరమైన

# అన్నప్రసాదం

### అందించడమే ప్రభుత్వ లక్ష్యం



» దేవాదాయ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ డాక్టర్ ఎం. హరిజవహర్ లాల్

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:రాష్ట్ర దేవాదాయ శాఖ ఎక్స్ అఫీషియో సెక్రటరీ డాక్టర్ ఎం. హరిజవహర్ లాల్ శుక్రవారం ఉదయం కుటుంబ సభ్యులతో కలిసి ఇంద్రకీలాద్రిపై వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ మర్యాదలతో దేవస్థానం అర్చక బృందం స్వాగతం పలికిన అనంతరం, వారు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితులు వారికి వేద ఆశీర్వచనం చేయగా, ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ మరియు ఈవో వీకే శీనా నాయక్ కలిసి అమ్మవారి చిత్రపటం మరియు ప్రసాదాలను అందజేశారు. అమ్మవారి దర్శనం అనంతరం, హరిజవహర్ లాల్ దంపతులు దేవస్థాన అన్నప్రసాద వితరణ కేంద్రానికి చేరుకున్నారు.

2 లో..

ప్రజాభూమి

శనివారం, ఏప్రిల్ 18, 2026 2

# సంపాదకీయం

## ప్రజలకు మరింత భారం కానున్న సీట్ల పెంపు !

మహిళా బిల్లు, డీలిమిటేషన్‌పై పార్లమెంటు సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. ఈ సమావేశాలకు చాలా ప్రత్యేకత ఉంది. ఎందుకంటే ఎన్నో ఏళ్ల నుంచి ఎదురుచూస్తున్న, చట్టసభల్లో అమలుకు నోచుకుని మహిళలకు 33శాతం రిజర్వేషన్ చట్టం నారీ శక్తి వందన్ అధినియమ్ మోడీ ప్రభుత్వం అమలు చేసేందుకు పట్టుదలగా ఉంది. నిజానికి ఇది ఎన్నో ఏళ్ల కల. ఇప్పటికే చాలా ఆలస్యం అయ్యింది. ఈ క్రమంలో దేశంలో 50శాతం ఉన్న మహిళలకు రిజర్వేషన్ అన్నది హక్కుగా దక్కాల్సిందే. పురుషాధిక్యాన్ని ఎదురొడ్డి నిలబ డాలంటే వారికి రిజర్వేషన్లు ఉండాల్సిందే. అయితే ఈ విషయంలో ఇప్పటికే ఉన్న సీట్లకు అనుగుణంగా అమలు చేయకుండా లోక్‌సభ సీట్లను 816కి పెంచడం అన్నది చాలా దారుణం. ఎందుకంటే ఉన్న లోక్‌సభ, అసెంబ్లీ సీట్లతోనే దేశం ఆర్థికంగా తీవ్రంగా నష్టపోతోంది. ప్రజాప్రతినిధులకు ఇచ్చే జీత భత్యాలు, పెన్షన్లు, క్వార్టర్లు, విమాన ఖర్చులు ఇలా చెప్పకుంటూ పోతే తడిసి మోపెడువుతున్నాయి. ఈ ఖర్చులను తగ్గించి, జీతభత్యాల్లో కోత విధించి, పెన్షన్లు తగ్గించాల్సి ఉన్నా వాటిపై ఎవ్వరూ మాట్లాడడం లేదు. ఉద్యోగులకు లేని పెన్షన్లు వీరికెందుకన్నది చెప్పడం లేదు. ఒక్కొక్కరు రెండేసి పెన్షన్లు పొందుతు న్నప్పటికీ ఘనత వహించిన మోడీ ప్రభుత్వం గుర్తించడం లేదు. దీనిగురించి చట్టసభల్లో అడిగేవారు లేరు. ఇప్పుడు ఎంపిలు, ఎమ్మెల్యేల ఖర్చులు వేల కోట్లల్లో ఉంటోంది. దీనిని మరింతగా పెంచడం కన్నా తగ్గించాలి. ఒకవేళ సీట్లు పెంచాల్సి వస్తే ఓ 50 లేదా 60 వరకు పెంచి వుంటే బాగుండేది. కనీసం ఓ 600 వరకు పెంచి, అందులో 250 మహిళలకు కేటాయిస్తే మంచిది. ప్రజాప్రతినిధుల సంఖ్యను పెంచి జనం మీద బాదే బదులు తగ్గిస్తే మంచిది. సీట్లు పెంచడం లాభం కనుక పెంచుతున్నారన్న విమర్శలు కూడా ఉన్నాయి. కానీ మహిళా భివృద్ధి కోసం పాటుపడే లక్ష్యంలో మాత్రం అభినందించాల్సిందే. మహిళల విద్యకు, ఆర్థికంగా ఎదిగేందుకు ఊతమివ్వాలి. విద్యారంగంలో మహిళలకు వడ్డీలేని రుణాలు ఇవ్వాలి. మహిళా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలి. ఉదారంగా వారికి రుణాలు ఇవ్వాలి. ఇవన్నీ చేస్తూనే కేంద్ర ప్రభుత్వం చట్టసభల్లో కూర్చోబెట్టడానికి అవకాశం కల్పించాలి. డీలిమిటేషన్‌ను వ్యతిరేకిస్తున్న పార్టీలు ఇవన్నీ చర్చించాలి. సీట్ల సంఖ్యను పరిమితం చేసి, జీతభత్యాలన ఎత్తేసి, పెన్షన్లను రద్దు చేసేలా చర్చ చేయాలి. కేవలం రాజకీయ లబ్ది కోసమే చేయడం అన్నది సరికాదు. బిజెపికి గత ఎన్నికల్లో కూడా మహిళా ఓటు బ్యాంకు చాలా కీలకంగా మారిందన్న గణాంకాలు ఉన్నాయి. 2014 నుంచి 2024 సార్వత్రిక ఎన్నికల్ని పరిశీలిస్తే.. మహిళల ఓట్ల వల్లే బిజెపి గెలిచిందనడంలో అతిశయోక్తి లేదు. 1998 ఎన్నికల్లో బిజెపికి మహిళా ఓటింగ్ 33 శాతం. అప్పుడు అటల్ బీహారీ వాజ్‌పేయి అధికారంలోకి వచ్చింది. కాంగ్రెస్‌కి 30 శాతమే. ఆ తర్వాత మళ్లీ బిజెపికి మహిళా ఓటింగ్ తగ్గినా.. 2014 నుంచి క్రమేణా పెరుగుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్‌కి 22 శాతం అయితే.. బిజెపికి 36 శాతం మహిళా ఓటింగ్ నమోదైందని ఎన్ఇఎస్ గణాంకాలే వెల్లడించాయి. అంటే మహిళలు అండగా ఉన్నందున ప్రతి విషయంలోనూ బిజెపి వారికి అనుకూల నిర్ణయాలు తీసుకోవాలి. ఇబ్బడిముబ్బడిగా ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెంచి, మహిళల కోసమే అని చెప్పడం సరికాదు. సీట్ల సంఖ్యను పెంచకుండానే వారికి 33శాతం అమలు చేయవచ్చు. విపక్షాలు కూడా ఇదే కోరుతున్నాయి. 2019లో 89.6 కోట్ల మంది ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు. వీరిలో 46.5 కోట్ల మంది పురుషులు, 43.1 కోట్ల మంది మహిళలు తమ ఓటు హక్కును వినియోగించు కున్నారు. 2024కి 96.8 కోట్ల మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికల్లో మహిళా ఓటర్లు 47.1 కోట్లకి చేరారు. అంటే 2019కి కంటే 2024కి నాలుగు కోట్లమంది మహిళా ఓటర్లు పెరిగారు. ఇక

ఈ ఎన్నికల్లో కొత్త ఓటర్లు 2.63 పెరగగా వారిలో 1.41 కోట్ల మంది మహిళలు, 1.22 మంది పురుషుల ఓటర్లు పెరిగారు. 2019లో 12 రాష్టాల్లో రికార్డు స్థాయిలో మహిళా ఓటర్లు పెరిగారు. అయితే 2024లో 36 రాష్టాలు కేంద్రపాలిత ప్రాంతాల్లో 19 రాష్ట్రాల్లో మహిళా ఓటింగ్ పెరిగింది. అందువల్ల న్యాయంగా వారికి దక్కాల్సిన సీట్లను ఇవ్వాల్సిందే. అయితే అందుకోసం ఉన్న పార్లమెంట్, అసెంబ్లీ సీట్లను భారీగా పెంచడం సరికాదు. ఇప్పుడున్న లోక్‌సభ సీట్లు 543 కాస్తా.. 816కి పెరుగుతాయని హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ఈ సీట్ల కేటాయింపుల్లో కూడా ఉత్తరప్రదేశ్, బీహార్ రాష్ట్రాలకే ఎక్కువ సీట్లు వచ్చే అవకాశం ఉంది. లోక్‌సభ స్థానాల పరంగానూ, ఇటు రాష్ట్రాల పరంగానూ ఎంపి, ఎమ్మెల్యే సీట్లు పెరగడం ఓ రకంగా రాజకీయ పార్టీలకే తప్ప ప్రజలకు ఒనగూరే ప్రయోజనం ఉండదు. ఈజకీయంగా మహిళలు ఎదగాలన్నది, పరిపాలనలో భాగస్వామ్యం కావాలన్న విషయంపై ఎవరికీ వ్యతిరేకత లేదు. రాజకీయాల్లో ధనబలం, కండబలం నిరోధించాలంటే మహిళలను రాజకీయాల్లోకి తీసుకుని రావాల్సిందే. ఆ విషయంలో మహిళకు ఆర్థిక స్వేచ్ఛను కూడా ఇవ్వాల్సిందే. ఆస్తిలో హక్కులు కల్పించాల్సిందే. ఒకవేళ గెలిచినా.. మహిళల్ని తమ ఆలోచనలకు తగ్గట్టుగా పనిచేయనివ్వాలి. సామాజిక, ఆర్థిక పరంగా మహిళలు చైతన్యవంతంగా ఉంటే మంచి సమాజాం ఏర్పడుతుంది. సీట్ల పెంపు వల్ల పెద్దగా ప్రయోజనం లేదు. మహిళా కోటాను అమలు చేయడం కోసం సీట్లు పెంచాలనుకోవడం సరికాదు. అందువల్ల ఉన్న సీట్లలో 33శాతం అమలు చేయడమో లేదా, ఇపుడు 542ను 200కు పెంచడమో సబబుగా ఉంటుంది. ఏకంగా 816కు పెంచడం దేశంపై ముఖ్యంగా పన్నులు కట్టే ప్రజలపై భారం మోపడమే అవుతుంది.

### మమతా బెనర్జీ పాదయాత్రలో

## అనూహ్య ఘటన..

పటిష్ఠమైన భద్రతా వలయం మధ్య ఆమె ఎన్నికల ప్రచార పాదయాత్ర నిర్వహిస్తుండగా, ఊహించని విధంగా ఒక యువకుడు రక్షణ కవచాన్ని ఛేదించుకుని నేరుగా ఆమె వద్దకు దూసుకురావడంతో తీవ్ర కలకలం రేగింది.

అభిమానులకు అభివాదం చేస్తూ దీదీ ముందుకు సాగుతున్న సమయంలో, జనం మధ్య నుంచి మెరుపు వేగంతో వచ్చిన ఆ యువకుడు ఒక్కసారిగా ఆమె కాళ్లు మొక్కే ప్రయత్నం చేశాడు.

అకస్మాత్తుగా జరిగిన ఈ పరిణామంతో మమతా బెనర్జీ దిగ్భ్రాంతికి లోనయ్యారు. భద్రతా సిబ్బంది తేరుకునేలోపే ఆ యువకుడు ముఖ్యమంత్రికి అత్యంత సమీపంలోకి వచ్చేయడంతో అక్కడ ఉన్న వారంతా భయాందోళనకు గురయ్యారు. వెంటనే అప్రమత్తమైన సెక్యూరిటీ సిబ్బంది అతడిని అడ్డుకుని పక్కకు లాగేశారు. గతంలో ఎన్నికల ప్రచార సమయంలో మమతా బెనర్జీ పలుమార్లు గాయపడిన చేదు అనుభవాలు ఉండటంతో, తాజా భద్రతా లోపం తృణమూల్ కాంగ్రెస్ శ్రేణుల్లో ఆందోళన నింపింది.

మొదటి పేజీ తరువాయి

### భక్తులకు రుచికరమైన, శుచికరమైన అన్నప్రసాదం

## అందించడమే ప్రభుత్వ లక్ష్యం

భక్తులతో కలిసి కూర్చుని అన్నప్రసాదాన్ని స్వీకరించారు. అన్నప్రసాదం యొక్క రుచి, నాణ్యత మరియు వడ్డన తీరుపై స్వయంగా భక్తులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడం పై వారు హర్షం వ్యక్తం చేశారు. అన్న ప్రసాదం స్వీకరిస్తున్న వృద్ధులు, చిన్న పిల్లలు, మహిళలు, పురుషుల పేరు వివరాలను డాక్టర్ హరిజవహర్ లాల్ అడిగి సంతృప్తి స్థాయి తెలుసుకున్నారు.

- అన్నప్రసాదశాల పరిశీలన అనంతరం, ఆలయ ఈవో మరియు చైర్మన్లకు హరిజవహర్ లాల్ పలు కీలక సూచనలు చేశారు.
  అన్నప్రసాద వితరణ జరిగే ప్రాంతంలో పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం ఉండాలని, వంటశాలలో నిరంతరం పరిశుభ్రత పాటించాలని ఆదేశించారు.
- వంటల తయారీలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, తాజా కూరగాయలు మరియు నాణ్యమైన దినుసులను మాత్రమే వాడాలని స్పష్టం చేశారు.
- వంటశాలలో పనిభారాన్ని తగ్గించి, నాణ్యతను పెంచేందుకు అత్యాధునిక పరికరాలను వినియోగించాలని సూచించారు. అన్న ప్రసాదం స్వీకరించే భక్తుల సంతృప్తి స్థాయి పెంచేలా చర్యలు తీసుకోవాలని, క్షేత్ర స్థాయిలో ప్రతి రోజు పరిశీలన చేయాలని ఆదేశించారు.
- రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు భక్తులకు కడుపునిండా, తృప్తికరంగా భోజనం అందించడమే ప్రధాన ఉద్దేశమని, దీని కోసం అవసరమైతే 'దిట్టం' (మెనూ పరిమాణం) పెంచడానికి తక్షణమే ప్రతిపాదనలు పంపాలని అధికారులను ఆదేశించారు.
- భక్తుల సౌకర్యార్థం అన్నదాన కార్యక్రమాన్ని మరింత పటిష్టంగా, భక్తులు మెచ్చుకునేలా నిర్వహించాలని వారు ఈ సందర్భంగా అధికారులకు దిశానిర్దేశం చేశారు.

తమ కుమార్తె జన్మదినాన్ని పురస్కరించుకుని అన్నదాన పథకానికి డాక్టర్ హరి జవహర్ లాల్ విరాళం అందజేశారు.

## ఆర్టీజీఎస్ సీసీటీవీ360..నమ్మికైన నేస్తం

రోజుల వ్యవధిలోనే ఇలా తప్పిపోయిన ముగ్గురు చిన్నారుల ఆచూకీ కనుగొనడంలో పోలీసులకు సీసీటీవీ360 వ్యవస్థ సహకరించి ఆ పిల్లలను వారి కుటుంబసభ్యుల చెంతకు మళ్లీ చేరేలా తోడ్పాటు అందించింది.

అనకాపల్లి జిల్లా యలమంచిలి పట్టణంలో తప్పిపోయిన ఇద్దరు బాలురను ఆర్టీజీఎస్ సీసీటీవీ 360 సహకారంతో పోలీసులు రియల్ టైములో పట్టుకుని ఆ పిల్లలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించిన సంఘటన ఇది. ఒక ప్రైవేటు పాఠశాలలో చదువుతున్న ఈ ఇద్దరు బాలురు స్నేహితులు. వీరు కనిపించకుండా పోయారని 15వ తేదీ యలమంచిలి పోలీసులకు వారి తల్లిండ్రుల నుంచి ఫిర్యాదు అందింది. దీనిపై స్పందించిన పోలీసులు వీరి ఆచూకీ కనుగొనడానికి ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా వీరి ఆచూకీని కనుగొని సహకారం అందించాలని పోలీసులు ఆర్టీజీఎస్‌లోని సీసీటీవీ360 విభాగాన్ని కోరారు. తప్పిపోయిన బాలురకు సంబంధించి పోలీసులు ఇచ్చిన ఫొటోలను ఆర్టీజీఎస్ సీసీటీవీ360లో అప్ లోడు చేశారు. వీటిని ఏఐ ఆధారిత సీసీకెమెరాల ద్వారా విశ్లేషిస్తూ ఈ బాలుర కదలికలను రియల్ టైములో ట్రాక్ చేసి కనుగొన్నారు. ఈ ఇద్దరు విశాఖపట్నం నగరంలో ఉన్నట్లుగా అక్కడి సీసీ కెమెరాలు గుర్తించి ఆర్టీజీఎస్ సీసీటీవీ360 ద్వారా పోలీసులకు రిలయ్ టైములో అలర్టులు పంపాయి. విశాఖనగరంలో వీరిద్దరు ఫలాన చోటున ఉన్నారనే సమాచారం అందించాయి. దీంతో పోలీసులు అప్రమత్తమై అక్కడికి చేరుకుని ఆ ఇద్దరు చిన్నారులను పట్టుకుని వారిని వారి కుటుంబ సభ్యులకు తిరిగి అప్పగించారు.

అనంతపురంలో జిల్లాలోనూ ఇలాగే తప్పిపోయిన బలుడ్ని ఆర్టీజీఎస్ సీసీటీవీ360 సాంకేతిక సహకారంతో పోలీసులు సకాలంలో పట్టుకుని అతడ్ని వారి కుటుంబ సభ్యులకు తిరిగి అప్పగించగలిగారు. అనంతపురం పట్టణంలో తమ బిడ్డ తప్పిపోయాడని బాలుడి తల్లిదండ్రులు ఈ నెల 11న పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ పిల్లాడి ఆచూకీ కనుగొనడానికి ఆర్టీజీఎస్ సీసీటీవీ360 విభాగం సహకరాం కోరారు. ఆ పిల్లాడికి సంబంధించిన ఫొటోని ఆర్టీజీఎస్ సీసీటీవీ360లో అప్‌లోడు చేసి ఆ పిల్లాడి కదలికలను ఆన్‌లైన్‌లో ట్రాక్ చేశారు. సీసీటీవీ360లోని పర్సన్ ఆఫ్ ఇంట్రెస్ట్ (పీఓఐ) సాంకేతిక విశ్లేషణ ద్వారా ఆ బాలుడు హైదరాబాద్‌వైపు వెళుతున్నాడని ఆర్టీజీఎస్ రియల్ టైము అలర్టులను పోలీసులకు అందజేసింది. దీంతో పోలీసులు సకాలంలో ఆ బాలుడ్ని పట్టుకుని వారి కుటుంబ సభ్యులకు అప్పగించగలిగారు.

**సత్ఫలితాలిస్తున్న సాంకేతికత**

ఆర్టీజీఎస్‌లోని సీసీటీవీ360 విభాగంలో ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్సు సాంకేతిక తప్పిపోయిన వారి ఆచూకీ కనుగొనడంలో సత్ఫలితాలు సాధిస్తోంది. అలాగే రాష్ట్రంలో నేరస్థులను, చోరీకి గురైన వాహనాల ఆచూకీ కనుగొనడానికి కూడా ఇప్పుడు పోలీసులు ఈ సాంకేతిక సహకారాన్ని విరివిగా వినియోగించుకుంటున్నారు. కేసుల దర్యాప్తులో పోలీసులకు అవసరమైన సాంకేతిక సహకారం అందిస్తూ ఆర్టీజీఎస్ సీసీటీవీ360 విభాగం సత్ఫలితాలు సాధిస్తోంది.

### స్వచ్ఛాంధ్ర సాకారానికి

## పటిష్ట కార్యాచరణ



విశాఖపట్నం, విజయనగరం, గుంటూరు జిల్లాలు స్వచ్ఛాంధ్రలో మొదటి మూడు స్థానాల్లో ఉండగా... శ్రీ సత్యసాయి, పార్వతీపురం మన్యం, ఏఎస్ఆర్ జిల్లాలు చివరి మూడు స్థానాల్లో ఉన్నట్టు తెలిపారు. ఇందులో విశాఖ జిల్లాకు 92 శాతం, విజయనగరం, గుంటూరు జిల్లాలకు 85 శాతం మార్కులు వచ్చాయి. అట్టడుగున ఉన్న ఏఎస్ఆర్ జిల్లాకు కేవలం 53 శాతం మార్కులు మాత్రమే వచ్చాయి. డోర్ టు డోర్ కలెక్షన్, తడి చెత్త-పొడి చెత్త వేరు చేయడం, వ్యక్తిగత మరుగుదొడ్లు, ఓడీఎఫ్ ప్లస్ మోడల్ వంటివి ర్యాంకులకు ప్రాతిపదికగా తీసుకున్నట్టు చెప్పారు.. అయితే ఇకపై జిల్లాలకు స్వచ్ఛాంధ్ర ర్యాంకులు థర్డ్ పార్టీ ఇచ్చేలా చూడాలని సీఎం సూచించారు.

**జూన్ కల్లా 100 శాతం చెత్త క్లియర్**

మున్సిపాలిటీల్లో అవసరమైన చోట కొత్తగా పబ్లిక్ టాయిలెట్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. అలాగే నిర్ణీత పరిధిలో వేస్ట్ టు ఎనర్జీ ప్లాంట్లు నెలకొల్పేలా చూడాలన్నారు. గతంలో వ్యర్థాలతో నిండిపోయిన డంపింగ్ యార్డుల్లో... ప్రస్తుతం చెత్త క్లియర్ చేయడంతో పాటు ఆయా స్థలాలను పచ్చదనంతో నింపేలా చూడాలన్నారు. గ్రామాలు, పట్టణానికి సమీపంలో ఉన్న డంపింగ్ కేంద్రాలను ముందుగా పార్కులుగా తీర్చిదిద్దాలని సీఎం సూచించారు. 2024 జూన్ నుంచి నేటి వరకు పట్టణాల్లో 153 లక్షల టన్నుల చెత్తకు గాను, 114 లక్షల టన్నుల చెత్త తొలగించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ జూన్ కల్లా 100 శాతం క్లియర్ చేయాలని సీఎం ఆదేశించారు. గ్రామాల్లో పేరుకు పోయిన 10 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలిగించేందుకు చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే, ఇంటింటికీ చెత్త సేకరణ, చెత్త ప్రాసెసింగ్ కూడా 100 శాతం జరగాలన్నారు. కంపోస్ట్ మార్కెటింగ్ చేసేందుకు మార్క్‌ఫెడ్‌కు సమన్వయ బాధ్యతలు అప్పగించాలని సీఎం సూచించారు. మ్యాజిక్ డ్రెయిన్లకు అనుసంధానంగా కమ్యూనిటీ సోక్ పిట్స్ తీసుకురావడం ద్వారా మురుగునీటి సమస్య పరిష్కారం కావడంతో పాటు, భూగర్భ జలాలు పెరిగేందుకు దోహద పడుతుందని సీఎం అన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలల్లోనూ తడి చెత్త, పొడి చెత్త నిర్వహణ, సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు, నెట్ జీరో, గ్రీనరీ పెంపు, క్లీన్-హైజీన్ కిచెన్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి పలు మార్గదర్శకాలు జారీ చేశారు. గాలి నాణ్యత పర్యవేక్షణకు ప్రస్తుతమున్న 83 ప్రాంతాలతో పాటు, అదనంగా 53 మాన్యువల్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు.

**డిసెంబర్ కల్లా గోబర్ ధన్ ప్లాంట్లు సిద్ధం**

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నియంత్రణకు, ఈ వేస్ట్ కలెక్షన్‌కు సంబంధించి అమలు చేస్తున్న విధానాలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్రంలో 633 స్వచ్ఛ రథాలతో రోజుకు 125 టన్నుల పొడి చెత్త సేకరిస్తున్నామని, గోబర్ ధన్ యూనిట్లు, గ్రీన్ షాప్స్ ద్వారా చెత్తను ఆదాయంగా మారుస్తున్నామని అధికారులు తెలిపారు. మురుగు నీటి నిర్వహణలో కూడా సమూల మార్పులు తెస్తున్నామని... గ్రే వాటర్, బ్లాక్ వాటర్ నిర్వహణకు భారీ ప్రాజెక్టులు చేపట్టినట్టు వివరించారు. పొడి చెత్తను సేకరించే గ్రీన్ షాపులకు స్వచ్ఛ రథం ఏజెన్సీ నుంచి, పంచాయతీ నుంచి సాయం అందించేలా ప్రయత్నిస్తున్నామని తెలిపారు. డిసెంబర్ కల్లా గోబర్ ధన్ ప్లాంట్లు సిద్ధం అవుతాయని వెల్లడించారు. అలాగే 'స్వచ్ఛ పథం' పేరుతో గ్రామీణ రోడ్ల శుభ్రత కోసం ప్రత్యేక వాహనాలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

**590 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులు**

10 జిల్లాల్లో 590 ఎకరాల్లో సర్క్యులర్ ఎకానమీ పార్కులు అభివృద్ధి చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి చెప్పారు. పట్టణాల్లో 2024-2026 మధ్య గ్రీన్ స్పేస్ పార్కులు 57 అభివృద్ధి చేసినట్టు వివరించారు. మరో 284 గ్రీన్ స్పేస్ పార్కులు, 100 స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర పార్కులు అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించామని అధికారులు తెలపగా, ఔట్ సోర్సింగ్ ఏజెన్సీలకు నిర్వహణ బాధ్యతలు అప్పగించాలని సూచించారు. గ్రామాల్లో మురుగునీటి నిర్వహణకు సోక్ పిట్స్, కిచెన్ గార్డెన్స్, మ్యాజిక్ డ్రెయిన్స్ వంటి విధానాలు అవలంభిస్తున్నామని, ఈ ఏడాది డిసెంబర్ కల్లా... 7.14 లక్షల కిచెన్ గార్డెన్స్, 1 లక్ష సోక్ పిట్స్, 8,000 కమ్యూనిటీ సోక్ పిట్స్, 100 కి.మీ. మ్యాజిక్ డ్రైన్స్ నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఈ ఏడాది సెప్టెంబర్ కల్లా అన్ని గ్రామాలను ఓడీఎఫ్ ప్లస్‌గా నిలపాలని సీఎం సూచించారు. రాష్ట్రంలో ప్రస్తుతం 31.33 శాతంగా ఉన్న గ్రీన్ కవర్‌ను... 2030 నాటికి 37 శాతానికి, 2047 కల్లా 50 శాతానికి పెంచేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. సమీక్షలో మంత్రి నారాయణ, పీసీబీ చైర్మన్ కృష్ణయ్య, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ పట్టాభి, ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్, ఎంఏయూడీ కమిషనర్ సంపత్ కుమార్, పంచాయతీరాజ్ శాక డైరెక్టర్ కృష్ణ తేజ, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

### భారత ఎన్నికల మ్యాప్‌ని మార్చాలని ప్రభుత్వం కోరుకుంటోంది : రాహుల్

అయితే ఈ బిల్లుల ద్వారా దక్షిణ, ఈశాన్య, చిన్న రాష్ట్రాల నుండి ప్రాతినిధ్యాన్ని తొలగించి దేశ ఎన్నికల మ్యాప్‌ని మార్చాలని ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. ఈ చర్య దేశ వ్యతిరేక చర్యకు ఏమాత్రం తక్కువ కాదు అని రాహుల్ ధ్వజమెత్తారు. ఇంతటి ప్రమాదకరమైన బిల్లును ప్రతిపక్షం ఓడిస్తుంది అని రాహుల్ అన్నారు.

### తల్లి, చెల్లిని గుర్తుచేసుకుని ఓటేయండి : మోడీ

శాసనసభలలో మహిళలకు రిజర్వేషన్ కల్పించే ఈ చట్టం, మన దేశంలోని మహిళలకు న్యాయం చేయడానికి లభించిన ఒక గొప్ప అవకాశం. దయచేసి మన నారీశక్తికి కొత్త అవకాశాలను దూరం చేయవద్దు. ఈ సవరణ ఏకగ్రీవంగా ఆమోదం పొందితే, అది మన దేశ మహిళలకు మరింత సాధికారతను కల్పించి, మన ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది అని మోడీ సామాజిక మాధ్యమం ఎక్స్‌లో పోస్టు చేశారు. చరిత్ర సృష్టించడానికి ఈ రోజు మనమందరం ఏకమవుదాం. దేశ జనాభాలో సగంగా ఉన్న భారతదేశ మహిళలు తమకు దక్కాల్సిన న్యాయమైన హక్కులను పొందేలా చూద్దాం. ఇంట్లో ఉన్న మీ తల్లి, సోదరి, కుమార్తె, లేదా భార్యను దృష్టిలో ఉంచుకుని మీ మనస్సాక్షి చెప్పిన మాట విని మహిళా కోటా బిల్లుకు ఓటు వేయండి అని మోడీ ఎక్స్ పోస్టులు లోక్‌సభ ఎంపీలకు విజ్ఞప్తి చేశారు.

### కుప్పం కోర్టు ఉత్తర్వులను సస్పెండ్ చేసిన హైకోర్టు

విచారణ చేపట్టిన కుప్పం కోర్టు.. నిందితులను రిమాండ్‌కు పంపేందుకు గురువారం నిరాకరించింది. దీనిపై పోలీసులు హైకోర్టును ఆశ్రయించగా.. కుప్పం కోర్టు ఉత్తర్వులను ఉన్నత న్యాయస్థానం తాజాగా సస్పెండ్ చేసింది.

### వంకలు మాయం... వాగులు మాయం...!



తిరుచానూరు నుండి తనపల్లి వెళ్లే మార్గంలో ఉన్న సహజ వంకలు, వాగులు మరియు స్వర్ణముఖి నదికు కలిసే నీటి ప్రవాహ మార్గాలను కొందరు అక్రమంగా పూడ్చివేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి. ఒకప్పుడు వర్షపు నీటిని సజావుగా పారించే ఈ వంకలు ఇప్పుడు మట్టితో నింపబడుతూ, ఆక్రమణలకు గురవుతున్నాయి. దీని వల్ల భవిష్యత్తులో వరదలు, నీటి నిల్వ సమస్యలు, భూగర్భ జలాల తగ్గుదల వంటి తీవ్రమైన సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని స్థానికులు ఆవేదన చెందుతున్నారు.

ప్రజలు పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదులు చేసినా, మీడియా గొంతెత్తి మొత్తుకున్నా ఇరిగేషన్ శాఖతో పాటు స్థానిక అధికారులు స్పందించకపోవడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది. నీటి మార్గాలను కాపాడాల్సిన బాధ్యత ఉన్న అధికారులు కార్యాలయాలకే పరిమితమవుతూ ప్రజల సమస్యలను పట్టించుకోకపోవడం బాధాకరం.

ఈ అక్రమ పూడ్చివేతలు కొనసాగితే రాబోయే తరాలు వంకలు, వాగులు, సహజ నీటి ప్రవాహాల గురించి పుస్తకాలలో మాత్రమే చదివే దుస్థితి ఏర్పడుతుందని అక్కడి ప్రజలు వాపోతున్నారు. ఇది కేవలం ఒక గ్రామ సమస్య కాదు... భవిష్యత్తు పర్యావరణానికి పెద్ద ముప్పని నిపుణులు సూచిస్తున్నారు. ఇప్పటికైనా తిరుపతి రూరల్ అధికారులు, ఇరిగేషన్ శాఖ తక్షణమే స్పందించి వంకలు, వాగుల పూడ్చివేతలను అడ్డుకుని ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకోవాలి అని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. "ప్రకృతిని కాపాడటం అంటే భవిష్యత్తును కాపాడటమే... ఇప్పుడే చర్యలు తీసుకోకపోతే రేపు చాలా ఆలస్యం అవుతుందనీ ప్రజలు తమ బాధని వ్యక్తం చేస్తున్నారు.

## బంగారం దిగుమతులపై కేంద్రం కీలక నిర్ణయం..

ఈ అనుమతులు 2026 ఏప్రిల్ 1 నుంచి 2029 మార్చి 31 వరకు మూడేళ్ల పాటు అమల్లో ఉంటాయి. బులియన్ దిగుమతులను క్రమబద్ధీకరించడం, నియంత్రిత మార్గాల ద్వారా వాటిని ట్రాక్ చేయడం ఈ నిర్ణయం వెనుక ఉన్న ప్రధాన ఉద్దేశం. దీని ద్వారా పారదర్శకతను పెంచడంతో పాటు, బంగారం, వెండి వ్యాపారంలో జరిగే అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) నుంచి అధికారం పొందిన ఈ బ్యాంకుల్లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ), హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యెస్ బ్యాంక్ వంటి దిగ్గజ ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు ఉన్నాయి. అయితే, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్బేర్‌బ్యాంక్ (రావవతీఝఅవ)లకు మాత్రం కేవలం బంగారం దిగుమతికి మాత్రమే అనుమతి లభించింది. ఈ నేపథ్యంలో, దేశంలో బంగారం మార్కెట్ సరళిపై ప్రపంచ స్వర్ణ మండలి (వరల్డ్ గోల్డ్ కౌన్సిల్) విడుదల చేసిన నివేదిక ఆసక్తికర విషయాలను వెల్లడించింది. దీని ప్రకారం, 2026 మార్చి నెలలో భారత్ బంగారం దిగుమతులు భారీగా తగ్గి 9 నెలల కనిష్ఠ స్థాయికి చేరాయి. ఆ నెలలో కేవలం 3.1 బిలియన్ డాలర్ల విలువైన పసిడి మాత్రమే దిగుమతి అయింది. పరిమాణం పరంగా చూస్తే ఇది 20-25 టన్నులు మాత్రమే. సాధారణంగా 12 నెలల సగటు దిగుమతి 62 టన్నులుగా ఉండగా, అందులో ఇది చాలా తక్కువ. మధ్యప్రాచ్యం నుంచి విమాన రాకపోకలకు అంతరాయాలు కలగడం, డిమాండ్ తగ్గడం వంటివి ఇందుకు కారణాలని



నివేదిక పేర్కొంది. అయితే, మార్చిలో పడిపోయిన బంగారం ధరలు ఏప్రిల్‌లో పాక్షికంగా కోలుకున్నాయి. దిగుమతులపై ఆంక్షలు, సరఫరా సమస్యల కారణంగా దేశీయ మార్కెట్‌లో డిస్కౌంట్లు తగ్గాయి. ఇదే సమయంలో, 2026 మొదటి త్రైమాసికంలో లిస్టెడ్ జ్యువెలరీ సంస్థలు బలమైన వృద్ధిని నమోదు చేశాయి. వివాహాల సీజన్, అధిక విలువైన కొనుగోళ్లు, సంస్థల విస్తరణ ఇందుకు దోహదపడ్డాయని తెలిపింది. మరోవైపు, పెట్టుబడిదారుల్లో బంగారంపై ఆసక్తి కొనసాగుతోంది. భారత గోల్డ్ ఈటీఎఫ్‌లలోకి వరుసగా 11వ నెల కూడా పెట్టుబడులు వెల్లువెత్తాయి. మార్చిలో నికరంగా రూ. 22.7 బిలియన్ల (244 మిలియన్ డాలర్లు) పెట్టుబడులు వచ్చినట్లు అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా గణాంకాలు చెబుతున్నాయి. అలాగే, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ (యూపీఐ) ద్వారా డిజిటల్ గోల్డ్ కొనుగోళ్లు కూడా బలంగానే ఉన్నాయి. ఫిబ్రవరిలో రూ. 30.3 బిలియన్ల విలువైన డిజిటల్ బంగారం కొనుగోళ్లు జరిగాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ వివరించింది.

# కేడీసీసీ బ్యాంక్ ప్రగతి పథం.. సీఎం చంద్రబాబు ప్రశంసల జల్లు

## సహకార రంగంలో సరికొత్త రికార్డులు - రూ.106 కోట్ల లాభంతో కృష్ణా జిల్లా బ్యాంక్ జోరు

అమరావతి (ప్రజాభూమి ప్రతినిధి): ఉమ్మడి కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ (KDCC) చైర్మన్ నెట్టెం రఘురాం అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో సహకార రంగ బలోపేతం, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, రైతు సంక్షేమంపై ముఖ్యమంత్రితో రఘురాం సుదీర్ఘంగా చర్చించారు.రూ.106 కోట్ల లాభం.. డిజిటల్‌లో నెంబర్ వన్ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో KDCC బ్యాంక్ రూ.106 కోట్ల లాభాన్ని ఆర్జించిందని చైర్మన్ రఘురాం ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యంగా సహకార రంగంలో సాంకేతిక విప్లవా నికి శ్రీకారం చుడుతూ:జిల్లా సహకార బ్యాంకుల్లోనే తొలిసారిగా UPI సేవలను విజయవంతంగా అమలు చేయడం.425 PACS (ప్రాథమిక సహకార సంఘాల)ను 100% కంప్యూటరీకరణ పూర్తి చేయడం వంటి చారిత్రాత్మక విజయాలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఘనత సాధించిన సిబ్బందిని, అధికారులను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.రైతు సంక్షేమానికి పెద్దపీటరైతుల సంక్షేమంపై చంద్ర బాబు ఆరా తీయగా.. బ్యాంక్ అందిస్తున్న పలు పథకాలను రఘురాం వివరించారు:భారీ వడ్డీ మాఫీ మరణించిన రైతు కుటుంబాలకు 'వన్ టైం సెటిల్మెంట్' (OTS) ద్వారా వడ్డీ మాఫీ చేసి ఆర్థిక ఉపశమనం కలిగిస్తున్నట్లు తెలిపారు.బీమా సేవలు రైతులకు అంత్యక్రియల సహాయం, వ్యక్తిగత ప్రమాద బీమా పథకాలను పారదర్శకం గా అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

నేరుగా ప్రజ ల్లోకి జగ్గయ్యపేట, విజయవాడ ఈస్ట్, పెన మలూరు, గన్నవరం నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలతో కలిసి చెక్కుల పంపిణీ పూర్తి చేశామని, త్వరలో మిగిలిన నియోజకవర్గాల్లోనూ నిర్వహిస్తామని వివరించారు. సీఎంKDCC బ్యాంక్ పనితీరుపై



ముఖ్యమంత్రి చంద్రబాబు సంతృప్తి వ్యక్తం చేశారు. రైతులకు మరింత సులభంగా, పారదర్శకమైన సాంకేతిక సేవలు అందించాలని సూచించారు. భవిష్యత్తులో మరిన్ని వినూత్న కార్యక్రమాలతో సహకార రంగాన్ని దేశంలోనే ఆదర్శంగా నిలపాలని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి మార్గదర్శకత్వంలో రైతు సంక్షేమమే లక్ష్యంగా KDCC బ్యాంక్ ముందుకు సాగుతుందని చైర్మన్ నెట్టెం రఘురాం ఈ సందర్భంగా పునరుద్ఘాటించారు.

# కొనకళ్ళ,వీరంకిలకు ప్రజా భూమి వార్షికోత్సవ డైరీ అందజేత

## ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రజా భూమి అగ్రగామిగా ఉండాలి ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ కొనకల్ల నారాయణ



మచిలీపట్నం,(ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా) కృష్ణాజిల్లా రాజకీయ దిగ్గజం, ఏపీఎస్ఆర్టీసీ చైర్మన్ మరియు టీడీపీ జాతీయ కోశాధికారి కొనకల్ల నారాయణ, అలాగే కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు మరియు గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ల ను ప్రజాభూమి పత్రిక కృష్ణాజిల్లా బ్యూరో అనంత సురేష్ మర్యాదపూర్వకంగా కలిశారు. మచిలీపట్నంలోని కొనకల్ల నారాయణ నివాసం లో శుక్రవారం ఈ భేటీ జరిగింది.ఈ సంద ర్భంగా ప్రజాభూమి బ్యూరో అనంత సురేష్, పత్రిక వార్షికోత్సవ ప్రత్యేక డైరీని నాయకులకు అందజేశారు.ప్రజా సమస్యలపై పోరాడాలి కొనకల్ల నారాయణడైరీని అందుకున్న అనంతరం కొనకల్ల నారాయణ మాట్లాడుతూ, పత్రికలు సమాజానికి అద్దం పట్టాలని ఆకాంక్షించారు. ప్రజా భూమి పత్రిక రానున్న రోజుల్లో సామాన్య ప్రజల పక్షాన నిలబడి, క్షేత్రస్థాయిలోని అనేక సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యంలో పత్రికల పాత్ర కీలకమని, బాధ్యతాయుతమైన జర్నలిజంతో ప్రజల మన్ననలు పొందాలని ఆయన ఆశీర్వదించారు. వార్తల సేకరణలో ప్రజా భూమి మేటి వీరంకి గురుమూర్తిజిల్లా టీడీపీ అధ్యక్షులు వీరంకి గురు మూర్తి మాట్లాడుతూ, కృష్ణా జిల్లాలో నిరంతరం వార్తలను సేకరించడంలో ప్రజాభూమి ముందుం దని కొనియాడారు. జిల్లా అభివృద్ధికి, ప్రజా సమస్యల గుర్తింపునకు పత్రికలు తమ వంతు సహకారం అందించాలని, పత్రిక మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పత్రిక ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య నేతలు పాల్గొన్నారు.

# అగ్నిప్రమాదాలపై అప్రమత్తత అవసరం

విద్యార్థులకు అవగాహన సదస్సు
సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్‌లో అగ్నిమాపక సిబ్బంది ప్రదర్శన



మచిలీపట్నం, (క్రైమ్ ప్రజాభూమి ప్రతినిధి) స్థానిక సెయింట్ ఫ్రాన్సిస్ హై స్కూల్ ఆవరణలో విద్యార్థులకు విపత్తు నిర్వహణ మరియు అగ్నిప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రాణ ఆస్తి నష్టాన్ని ఎలా నివారించాలనే అంశాలపై విద్యార్థులకు ప్రత్యక్షంగా వివరించారు.ప్రమాదాల పట్ల నిర్లక్ష్యం వద్దు: డీఎఫ్ఓ (DFO)ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన అగ్నిమాపక అధికారి మాట్లా డుతూ, ప్రతి విద్యార్థి అగ్నిప్రమాదాల పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంట్లో గానీ, పాఠశాలలో గానీ ప్రమాదవశాత్తు మంటలు చెలరేగితే భయపడకుండా, అందుబాటులో ఉన్న వనరులతో వాటిని ఎలా అదుపు చేయాలో వివరించారు.ప్రత్యక్ష ప్రదర్శనతో అవగాహన:అగ్నిమాపక సిబ్బంది వివిధ రకాల ఫైర్ ఎక్స్‌టింగ్విషర్ల (అగ్నిమాపక యంత్రాలు) పనితీరును ప్రదర్శిం చారు. గ్యాస్ లీకేజీలు లేదా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరిగినప్పుడు తక్షణమే స్పందించే తీరును విద్యార్థులకు ప్రాక్టికల్‌గా చూపించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ, విద్యార్థుల భద్రత దృష్ట్యా ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ అధికారులు, సిబ్బంది, పాఠశాల ఉపాధ్యాయులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.అగ్నిప్రమాదాల నివారణపై విద్యార్థులకు అవగాహన.ఫైర్ ఎక్స్‌టి ంగ్విషర్ల పనితీరుపై ప్రత్యక్ష ప్రదర్శన.అప్రమత్తతే రక్షణ అని నిపుణులు వెల్లడించారు.



# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

## జగ్గయ్యపేట నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు

జగ్గయ్యపేట,ప్రజా భూమి ప్రతినిధి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణం ఏర్పాటు చేయాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు డిమాండ్ చేశారు.వత్సవాయి గ్రామం లో జగ్గయ్యపేట వైఎ స్ఆర్ సీపీ ఇన్-ఛార్జ్ తన్నీరు నాగేశ్వరరావు మరియు జిల్లా రైతు విభాగ అధ్యక్షులు ఏలూరి శివాజీ స్థానిక రైతులు, నాయకులతో కలిసి మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారుఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ రైతులు తమ పంటలను సరైన ధరకు అమ్ముకునేందుకు మొక్కజొన్న కేంద్రాలు ఎంతో అవసరమని తెలిపారు. ప్రస్తుతం ఈ కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యవర్తుల ఆధీనంలో రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోతే, రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. రైతుల సమస్యలను పరిష్కరించడం ప్రభుత్వ బాధ్యత అని ఆయన అన్నారు.ఎన్నిసార్లు చెప్పినా మొక్కజొన్న కేంద్రాలు ఏర్పాటు చేయలేని అసమర్థ కూటమి ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు.కూటమి ప్రభుత్వం వెంటనే స్పందించి కేంద్రాలను ప్రారంభించడంతో పాటు, రైతులకు అవసరమైన సదుపాయాలను అందుబాటులోకి తీసుకురావాలని తన్నీరు నాగేశ్వరరావు కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు యేసుపోగు దేవమణి-శ్రీనివాస రావు, వైస్ ఎంపీపీ కూలికపోగు వెంకటేశ్వర్లు, వత్సవాయి, జగ్గయ్యపేట మండల పార్టీ అధ్యక్షులు గుత్తా శంకర్రావు, బూడిద నరసింహారావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మెట్టుకోలు నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా వైకుంఠ రావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మండవ శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శామ్యూల్, రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి నంబూరి రవి, రాష్ట్ర ప్రచార విభాగ కార్యదర్శి కాటేపల్లి రవి, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి శివరాత్రి పృథ్వీరాజ్, నియోజకవర్గ రైతు విభాగ అధ్యక్షులు కనగాల రమేష్, జిల్లా రైతు విభాగ కార్యదర్శి చప్పిడి సాయిబాబా, జిల్లా రైతు విభాగ కార్యవర్గ సభ్యులు మోరే దుర్గ ప్రసాద్, బెదడం సత్యనారాయణ, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కార్యదర్శి శీలం మంగరావు, నియోజకవర్గ యువజన, ఆర్టిఐ విభాగాల అధ్యక్షులు, నరమానేని వెంకటేష్, వాసిరెడ్డి కృష్ణారావు, వత్సవాయి జగ్గయ్యపేట మండల రైతు విభాగాల అధ్యక్షులు చిరుమామిళ్ల శ్రీనివాసులు, గూడపాటి శేషగిరిరావు పట్టణ ప్రధాన కార్యదర్శి పింగళి నరసింహారెడ్డి, స్థానిక రైతులు తదితరులు పాల్గొన్నారు.



# మోపిదేవి ఆశ్రమ పాఠశాలలో నిధులపై విచారణ



## విచారణలో వెలుగులోకి వచ్చిన అనేక ఆరోపణలు ఖాళీ చెక్కులపైనే సంతకాలు ఉద్యోగులను మందలించిన విచారణ అధికారి

అవనిగడ్డ / మోపిదేవి ప్రజా భూమి ప్రతినిధి మోపిదేవి లోని ప్రభుత్వం ఆశ్రమ పాఠశాలలో నాడు నేడు నిధులలో జరిగిన అవకతవగలపై ఉయ్యూరు డివిజన్ విద్యాశాఖ అధికారినీ పద్మా రా ణి శుక్రవారం రెండవ విచారణ చేపట్టారు .మచిలీపట్నం డివిజన్ విద్యాశాఖ అధికారి శేఖర్ సింగ్ మొదటి చేపట్టిన విచారణ ప్రకారం సదరు పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహించి ప్రస్తుతం ఉయ్యూరు మండలం ఏకమూరు పాఠశాలకు బదిలీపై వెల్లిన దుర్గా సాగర్ కు షోకాజ్ నోటీసులు ఇవ్వడం జరిగింది .ప్రధానోపాధ్యాయుడు ఇచ్చిన సమాచారం పై సంతృప్తి చెందని కాకినాడ ఆర్జెడి రెండవ విచారణగా ఉయ్యూరు డివిజన్ విద్యాశాఖ అధి కా రినీ నియమించగా ఫిర్యాదుదారులు, ఇంజ నీరింగ్ సిబ్బంది, సిఆర్పి, పేరెంట్స్ కమిటీ సభ్యులను నేరుగా ఆమె విచారణ చేపట్టి వివరాలు సేకరించారు.

2022వ సంవత్సరంలో ప్రారంభమైన నాడు నేడు పనులకు సంబంధించి 2024 - 25 సంవత్సరం వరకు జరిగాయి. పనులు సంబంధించి పేరెంట్స్ కమిటీ తీర్మానా లు లేకుండానే పనులు లోపభూయిష్టంగా చేయడం కమిటీ సభ్యులు ఉద్యోగుల సంతకాలు లేకుం డా పనులు చేసినట్లు విచారణ అధికారులు గుర్తించడం జరిగింది .పనులకు సంబంధించి వివరాలు నమోదు చేయకుండా, పనులు చేయకుండా ముందస్తుగానే ఖాళీ చెక్కులపై సంతకాలు తీసుకున్నట్లు ఇంజనీరింగ్ ఉద్యోగులు విచారణ అధికారికి రాతపూర్వకంగా తెలియజేయడంతో విచారణ అధికారులు సైతం విస్తు పోయారు. బాధ్యత కలిగిన ఉద్యోగులుగా ఉంటూ ఖాళీ చెక్కులపై ఎలా సంతకాలు చేశారంటూ ఆమె మందలించడం జరిగింది .నాడు నేడు పండు లకు సంబంధించి ప్రభుత్వ ఆదేశాలలో భాగంగా పనులు చేసిన సంస్థలు పేరున రాయాల్సిన చెక్కులు వారి ఇష్టం వచ్చిన వారి అనుచరుల పేరుణ, కమిటీ సభ్యుల సంతకాలు లేకుండానే చెక్కుల రాసి డ్రా చేయటాన్ని బ్యాంక్ స్టేట్మెంట్ ల ద్వారా విచారణ అధికారులు గుర్తించారు.2025 జూన్ నెలలో ప్రభుత్వం నాడు నేడు పనులను యధావిధిగా నిలుపుదల చేస్తూ జీవో జారీ చేయగా పనులు నిలిపివేసిన అనంతరం జూలై నెలలో ఇంజ నీరింగ్ అధికారులకు ఏ విధమైన సమాచారం లేకుండా పనులు చేపట్టినట్లు విచారనాధికారులు గుర్తించారు. నిధులు డ్రా చేసి నెలలు గడిచిన అనంతరం హడావిడిగా పనులు చేయటంపై ఫిర్యాదుదారులు రాతపూర్వకంగా విచారణ అధికారులకు తెలియజేశారు. ప్రభుత్వ ఆదేశాలు, ఉత్తర్వులు ధిక్కరిస్తూ నాడు నేడు పనులు వారి ఇష్టం వచ్చిన రీతిలో చేయటం నిధులను దుర్వినియోగపరచడం జరిగిందని అధికారులకు రాతపూర్వకంగా తెలియజేయగా.. ఆమె వాటికి సంబంధించిన ఆధారాలను సేకరించటం జరిగింది.చేసిన కొంతమేర పనులు నాణ్యత లోపం గా ఉండటం కమిటీ సభ్యులు ఉద్యోగులుకు ఏ విధమైన సమాచారం లేకుండా నిధులు డ్రా చేయడంపై విచారణ అధికారికి రాతపూర్వకంగా ఫిర్యాదులు అంద జేశారు .విచారణకు హాజరైన ప్రతి ఒక్కరి నుండి నేరుగా రాతపూర్వకంగా వారి నుండి అభ్యంతరాలను, ఆధారాలను సేకరించిన విచారణ అధికారి పూర్తిస్థాయి నివేదికను వారం రోజులలో ఆర్జెడి గారికి అందించనున్నట్లు ఆమె చెప్పారు ఎంఈఓ లు శివశంకర్, జివిఎన్బి గోపాల్ ,ఏవి రమణ, తదితరులు కార్యక్రమంలో ఉన్నారు.




# గ్రామాల అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం :ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



ప్రజాభూమి పెడన తోటమూల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ ప్రజా దర్బార్ కార్యక్రమని నిర్వహించారు. ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ కూటమి నాయకులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు పెడన నియోజకవర్గంలోని గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తమ సమస్యలను అర్జీల రూపంలో సమర్పించారు. అందిన అర్జీలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి పలు సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. ప్రభుత్వ విధానాలు మరియు ఆర్థిక అంశాలకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి కొంత సమయం పట్టవచ్చని, అయితే వాటిని కూడా తప్పకుండా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# కోసూరు శివాజీ ఆధ్వర్యంలో వేడుకగా వల్లభనేని అనుదీప్ జన్మదిన వేడుకలు




అవనిగడ్డ / చల్లపల్లి ప్రజా భూమి ప్రతినిధి జనసేన పార్టీ సీనియర్ నేత కోసూరు శివా జీ ఆధ్వర్యంలో జనసేన పార్టీ మచిలీపట్నం పార్లమెంట్ యువనేత వల్లభనేని అనుదీప్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి.చల్లపల్లిలో గల రెండు వృద్ధాశ్రమాలలో శుక్రవారం వృద్ధుల నడుమ అనుదీప్ పుట్టినరోజు వేడుకలను పండగ వాతావరణంలో నిర్వహించారు. సీయో ను వృద్ధా శ్రమంలో నిర్వాహకులు శీలం భాస్కరరావు పర్యవేక్షణలో ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ తోట కనకదుర్గతో పాటు నేతలు కేకును కట్ చేసి, ఒకరికొకరు తినిపించుకుంటూ, అనుదీప్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు కూటమి నేతలు భోజన పదార్థాలను స్వ యంగా వడ్డించారు.అలాగే ఆదరణ వృద్ధాశ్రమంలో మేనేజర్ లంకా అపర్ణ పర్యవేక్షణలో కేకును కట్ చేసి, వృద్ధులకు భోజన సదుపాయాన్ని సమకూర్చారు.ఈ సంద ర్భంగా తోట కనకదుర్గ, కోసూరు శివాజీ, జనసేన పార్టీ మోపిదేవి మండల అధ్యక్షులు పూషడపు రత్న గోపాల్, బాదర్ల లోలాక్షుడు, శీలం భాస్కరరావు లు అనుదీప్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలపడంతో పాటు ఆయన సేవలను కొనియాడారు.తొలుత మోపిదేవిలోని కోసూరు శివాజీ కార్యాలయంలో కేకును కట్ చేసి, అనుదీప్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ బొందలపాటి వీరబాబు, వి కొత్తపాలెం సొసైటీ రేపల్లె పిచ్చేశ్వర రావు, బిజెపి మండల అధ్యక్షులు సనకా ప్రశాంత్, మాజీ ఉప సర్పంచ్ కోసూరు రాధాకృష్ణమూర్తి, పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు యడ్లపల్లి లక్ష్మణరావు, కూరేటి రాఘవ, అనుమకొండ పూర్ణ చంద్రశేఖర్ ( ప్రెస్ పూర్ణ ), గంగిశెట్టి బాబు రాజేంద్ర కుమార్, ఆకుల పవన్ కళ్యాణ్, మత్తి మురళీ కృష్ణ, రావి రాజేశ్వరరావు, కేతరాజు రామకృష్ణ, కోసూరు వేణుగోపాలరావు పాల్గొన్నారు.

# 15వ డివిజన్‌లో బ్లాక్ స్పాట్' నిర్మూలన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆదర్శం



మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి): నగరంలోని 15వ డివిజన్‌ను పరిశు భ్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో వినూ త్న కార్యక్రమం చేపట్టారు. డివిజన్ పరిధిలో పారిశుధ్యానికి సవాలుగా మారి న ఒక ప్రధాన బ్లాక్ స్పాట్ ను గుర్తించి, సంస్థ కార్యదర్శి హసీన్ బేగ్ నేతృత్వంలో భారీ పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిం చారు. సమిష్టి కృషితో చెత్త తొలగింపుఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ వెల్ఫేర్ డైరెక్టర్ పీవీ ఫణి కుమార్, నగరపాలక సంస్థ అసి స్టెంట్ కమిషనర్ గోపాలరావు, మరియు మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ కో-కన్వీనర్ ముదిగొండ శాస్త్రి పాల్గొన్నారు. మానవత సేవ సంస్థ సభ్యులతో, స్థానికులతో కలిసి బ్లాక్ స్పాట్ వద్ద పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించారు.ఇంటింటికీ తిరిగి చైతన్యంకేవలం శుభ్రం చేయడమే కాకుండా, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ప్రతినిధులు ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయవద్దని, పారిశుధ్య కార్మికులకు సహకరించాలని ప్రజలను కోరారు.బ్లాక్ స్పాట్ వద్ద మొక్క నాటేందుకు నిర్ణయంచెత్తతో నిండిన ఆ ప్రాంతం మళ్లీ మురికిగా మారకుండా ఉండేందుకు, అక్కడ మొక్క నాటేందుకు హసీన్ బేగ్ ముందుకు వచ్చారు. ఈ వినూత్న ఆలోచనను అధికారులు మరియు స్థానికులు కొనియాడారు.పరిసరాల పరిశుభ్రత అనేది ప్రతి ఒక్కరి బాధ్యత. కేవలం శుభ్రం చేయడమే కాదు, అక్కడ మొక్కను నాటడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుడుతున్నాం. హసీన్ బేగ్, కార్యదర్శి, మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ.ఈ సేవా కార్యక్రమంలో స్థానికులు ఉత్సాహంగా పాల్గొని పారిశుధ్యం పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారు.

# పిల్లల పెంపకంలో 'పాజిటివ్ పేరెంటింగ్' కీలకం

## బ్లోసమ్స్ బిజీ బడ్స్ ప్రీ స్కూల్ టాక్ షోకు విశేష స్పందన



మచిలీపట్నం, (ప్రజాభూమి ప్రతినిధి) కృష్ణా జిల్లా కేంద్రమైన మచిలీపట్నంలోని బ్లోసమ్స్ బిజీ బడ్స్ (Blossoms Busy Buds) ప్రీ స్కూల్ వేదికగా నిర్వహించిన 'పాజిటివ్ పేరెంటింగ్ టాక్ షో' విజయవంతమైంది. నేటి తరం తల్లిదం డ్రులు ఎదుర్కొంటున్న సవాళ్లు, పిల్లల మానసిక వికాసంపై నిపుణులు అందించిన సూచనలకు తల్లిదండ్రుల నుండి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమంలో చైల్డ్ సైకాలజీ, విద్యారంగ నిపుణులు పాల్గొని విలువైన సలహాలు అందించారుచైల్డ్ సైకాలజిస్ట్ & పేరెంటింగ్ కోచ్.యాస్మిన్ షరీఫ్ ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేటర్ & జోలీ ఫోనిక్స్ ట్రైనర్.డాక్టర్ ప్రియ మేఘన చైల్డ్ డెవలప్‌మెంట్ థెరపిస్ట్.పిల్లల భవిష్యత్తును ప్రభావితం చేసే 10 ముఖ్యమైన అంశాలపై ఈ టాక్ షో సాగింది. ప్రధానంగామొబైల్ వాడకం పిల్లల్లో మొబైల్ వ్యసనాన్ని ఎలా తగ్గించాలి? పిల్లల ఎదుగుదలలో పేరెంట్స్ పాత్ర. పిల్లలతో భావోద్వేగ అనుబంధాన్ని పెంచుకోవడం.పాజిటివ్ డిసిప్లిన్ దండిం చకుండా క్రమశిక్షణను ఎలా అలవాటు చేయాలి?"మచిలీపట్నంలో ఇలాంటి వినూత్న కార్య క్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉంది. ఈ టాక్ షో ద్వారా తల్లిదండ్రుల మనసులోని ఎన్నో సందేహాలకు నిపుణుల ద్వారా స్పష్టమైన సమాధానాలు దొరికాయని ఆశిస్తున్నాను. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.



# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 18, ఏప్రిల్ 2026


# విద్యార్థి దశ నుంచి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### డీఎస్పీ యు.రవిచంద్ర.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ యు. రవిచంద్ర ఆధ్వర్యం లో శక్తి టీం సభ్యులు ఇన్స్పెక్టర్ ఎం.సుబ్బారావు, మహిళా ఎస్ఐ నాగమణి శక్తి యాప్ యొక్క ఉపయోగాలను గురించి, మహిళా చట్టాలు, ఫోక్సు చట్టం, మైనర్ లు పై జరిగే అనర్థాలను గురించి వాటి యొక్క నివారణ కొరకు తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి ఏలూరు శ్రీ రామ చంద్ర ఇంజినీరింగ్ కాలేజీ విద్యార్థునీ విద్యార్థులకు అవగాహన నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు మాట్లాడుతూ శక్తి యాప్ ఒక మహిళా భద్రతకు సంబంధించిన అత్యవసర సందర్భాలలో మొబైల్ అప్లికేషన్. దీనిని ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖ అభివృద్ధి చేసినట్లు తెలిపారు. ఇది ముఖ్యంగా మహిళలు, బాలికలకు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయం అందించేందుకు రూపొందించబడింది అని, ఏది అయినా అత్యవసర పరిస్థితుల్లో శక్తి యాప్ను ఉపయోగించిన ఎడల లేదా డయల్ 112 కు సమాచారం అందించిన యెడల బాధితులకు పోలీస్ శాఖ నుంచి తక్షణ సహాయం అందుతుందన్నారు.దీని ద్వారా సమీప శక్తి టీం గస్తీ బృందం తక్షణమే మీ వద్దకు చేరుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు.మహిళా రక్షణ పై నమ్మకమైన సాధనం ఈ యాప్ ద్వారా మహిళ లు రాత్రి పూట లేదా ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడు భద్రతగా భావించవచ్చని విద్యార్థులకు తెలియజేశారు.అవగాహన, శక్తి యాప్ లో మహిళల హక్కులు, చట్టాలు, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్ లు మొదలైన సమాచారం లభిస్తుంది.సైబర్ నేరాలు, హరాస్మెంట్ వంటి వాటి గురించి కూడా అవగాహన పొందవచ్చు అన్నారు.శక్తి యాప్ ను ఉపయోగించ వలసిన సందర్భాలు వేధింపులు కిడ్నాప్ ప్రయత్నం గృహహింస రహదారి లో ఒంటరిగా ప్రయాణం అనుమానాస్పద వ్యక్తుల ప్రవర్తన,శక్తి యాప్ ఒక ఆత్మ విశ్వాసానికి కలిగి ఉంటాడడానికి నిదర్శనం, మహిళలు ఎక్కడ ఉన్నా సురక్షితంగా ఉండేందుకు పోలీస్ శాఖ తీసుకున్న అద్భుతమైన చర్య. ప్రతి మహిళా తమ ఫోన్ లో ఈ యాప్ తప్పనిసరిగా ఉంచు కోవాలి అని ఏలూరు మహిళా ఎస్ఐ నాగమణి విద్యార్థులకు తెలియచేసినారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ చంద్ర ఇంజినీరింగ్ కాలేజీ ప్రిన్సిపల్ ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థులు, శక్తి టీం సభ్యులు పాల్గొన్నారు.

# పేదలకు ప్రీతిపాత్రమైన అన్న క్యాంటీన్లు

### ఆర్ఆర్ పేట అన్న క్యాంటీన్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు మాజీ ముఖ్యమంత్రి దివంగత ఎన్టీ రామారావు ఆశయ సాధనలో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు సారధ్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న అన్న క్యాంటీన్లు పేదల కడుపు నింపుతూ వారికి ప్రీతిపాత్రంగా మారాయని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి వ్యాఖ్యానించారు. ఏలూరు రామచంద్రరావు పేట సర్వీసు రిజర్వాయర్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ ను శుక్రవారం టిడిపి జిల్లా అధ్యక్షులు, ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి తనిఖీ చేశారు. అక్కడ భోంచేస్తున్న వారిని అడిగి వివరాలు సేకరించారు. ఆహార పదార్థాలు నాణ్యతగా ఉన్నది, లేనిది తెలుసుకున్నారు. అనంతరం కూటమి నాయకులు, ప్రజలతో కలిసి అన్న క్యాంటీన్ లో భోజనం చేశారు. ఆహార పదార్థాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ఈ అన్న క్యాంటీన్ ను ఉదయం 450 మంది, మధ్యాహ్నం పూట 500 మంది, రాత్రి 200 మంది సద్వినియోగం చేసుకుంటున్నారని చెప్పారు. ఆహార పదార్థాల నాణ్యతను తెలుసుకునేందుకే తాను కూడా ఈరోజు అన్న క్యాంటీన్ తనిఖీ చేసి, భోజన పదార్థాలను స్వీకరించినట్లు చెప్పారు. ఇక్కడ సిబ్బంది యోగక్షేమాలను కూడా అడిగి తెలుసుకున్నానని, వారికి మూడు నెలలకు ఒకసారి జీతం ఇస్తున్నట్లు తన దృష్టికి తీసుకువచ్చారని, ఇకపై ప్రతినెల వారికి జీతం అందేలా చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ఎన్టీ రామారావు ఆశయాల సాధనకు కృషి చేస్తున్నామని, దానిలో భాగంగానే అన్న క్యాంటీన్లను సమర్ధవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నట్లు బడేటి చంటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్, ఏలూరు నగర టిడిపి అధ్యక్షులు చోడే వెంకటరత్నం, కార్యదర్శి రెడ్డి నాగరాజు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ అక్కినేని రాజా, కార్పొరేటర్ కత్తెర రామ్మోహన్, డివిజన్ ఇంచార్జ్ పిల్లారి శెట్టి సంధ్యా సురేష్, టిడిపి నాయకులు ఈతకోట శ్రీనివాసరావు, ఆర్ ఎన్ ఆర్ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ప్రజల కోసం ఎమ్మెల్యేగా పనిచేస్తున్నా...

- మంత్రి నిమ్మల రామానాయుడు
- రూ.4.90 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన...



**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

పాలకొల్లు నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకునేలా అభివృద్ధి పనులకు నిధులు సమీకరించేందుకు అన్ని శాఖల మంత్రులతో పాటు కార్యదర్శుల వద్దకు స్వయంగా ఓ మంత్రిగా కాకుండా ఎమ్మెల్యేగా వెళ్లి పనిచేస్తున్నానని రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు తెలిపారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిపించిన ప్రజల రుణం తీర్చుకునేలా రోజుకు 18 గంటల పాటు 365 రోజులు కష్టపడుతున్నానన్నారు . శుక్రవారం పాలకొల్లు పట్టణ, ఉల్లంపర్రు గ్రామ పరిధిలో నరసాపురం ప్రధాన కాలువ వెంబడి రూ. 4.90 కోట్లతో పలు అభివృద్ధి పనులకు కూటమి నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఆయన నాయకులతో కలిసి మోటార్ సైకిల్ పై ప్రతి కార్యక్రమం వద్దకు వెళ్లారు. మంత్రి నిమ్మల కు ఆయా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఘనస్వాగతం పలికారు. ముఖ్యంగా మహిళలు పూల వర్షం కురిపించి హారతులు ఇచ్చి దీవించారు. తీన్మార్ డప్పులతో సందడి వాతావరణం చోటుచేసుకుంది. ఈ సందర్భంగా ఉల్లంపరు గ్రామంలో జరిగిన సభలో మంత్రి రామానాయుడు మాట్లాడుతూ గత టిడిపి ప్రభుత్వంలోనూ, మళ్లీ నేడు కూటమి ప్రభుత్వ 20 నెలల్లోనూ నియోజకవర్గంతో పాటు ఈ గ్రామంలోనూ కోట్లాది రూపాయల అభివృద్ధి పనులు జరిగాయని, గత వైసిపి ఐదేళ్లలో రూపాయి పని కూడా నోచుకోలేదన్నారు. గత ఐదేళ్లు ఈ గ్రామంతో పాటు పూలపల్లి, పాలకొల్లు రూరల్, అడవి పాలెం, కొంతేరు గ్రామాల అభివృద్ధికి ఎన్ ఆర్ జి ఎస్ నిధులు గాని, తాగునీటి అవసరాలకు జల జీవన మిషన్ నిధులు గాని రూపాయి కూడా రాలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వద్దకు స్వయంగా వెళ్లి పరిస్థితిని వివరించి ఎన్ ఆర్ ఈ జి ఎస్ నిధులు 25 లక్షలు వరకు తీసుకువచ్చారన్నారు. అదేవిధంగా తాగునీటి అవసరాలకు జలజీవన్ మిషన్ నిధులు 21 కోట్లు వరకు తీసుకువచ్చానని, ఈ ఒక్క గ్రామానికి రెండు కోట్లు వరకు లబ్ధి చేకూరింది అన్నారు. ఇదే రకమైన పనిని గత వైసిపి ఐదేళ్లలో ఆ నాయకులు ఎందుకు చేయలేకపోయారో మీరే ఆలోచన చేయాలన్నారు. పనిచేసే ప్రభుత్వాన్ని, నాయకుడిని ఎప్పుడు ఆశీర్వదించాలని , ఎటువంటి ఎన్నికలు జరిగినా ఏకపక్షంగా పనిచేసే ప్రభుత్వం బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని మంత్రి రామానాయుడు కోరారు. జగన్ మానవత్వం లేని దుర్మార్గుడు అయితే చంద్రబాబు మానవత్వంతో పాలన అందిస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 269 అన్నా క్యాంటీన్ లలో చంద్రబాబు రోజుకు 5 లక్షల మందికి ఐదు రూపాయలకే పేదల కడుపు నింపుతున్నారన్నారు. నాటి కాలంలో జగన్ ఉంటే డొక్కా సీతమ్మ వంటి వారిని కూడా భోజనం పెట్టనిచ్చేవాడు కాదని,కాశి అన్నపూర్ణ లాంటి భోజనాన్ని రోడ్డుపై పారపోసిన జగన్కు రాజకీయాల్లో ఉండే అర్హత లేదన్నారు. పరబ్రహ్మ స్వరూపమైన అన్నాన్ని నేలపాలు చేసిన దుర్మార్గుడు జగన్ అని, పేదవాడి నోటి కాడ కూడు లాక్కున్న గొడ్డలి పార్టీ రాష్ట్రానికి ఏం చేస్తుందన్నారు. 5 రూపాయలకు అన్నం పెట్టే అన్న క్యాంటీన్లను రద్దుచేసిన జగన్ కు, పార్టీని నడిపే హక్కు లేదని,అన్నా క్యాంటీన్ లను జగన్ నిలిపివేస్తే, దాతలు ముందుకొచ్చి అన్నం పెడితే, కేసులు పెట్టి అరెస్టులు చేశారు. ఐదేళ్లు అన్నం పెట్టక పోగా,అన్నదానం చేసిన వాళ్ళ పై కేసులు పెట్టి, వేధించారని,పేదవాడు కడుపునింపని, మానవత్వం లేని జగన్ మనకు అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ అంగర రామమోహన్ , రాష్ట్ర టిడిపి కార్యదర్శి పెచ్చెట్టి బాబు, ఏఎంసీ చైర్మన్ కోడి విజయ భాస్కర్, నాయకులు ఉన్నమట్ల కబర్ది, బోణం చిన్నబాబు, తుల రామలింగేశ్వరరావు, పాశర్ల సింహాచలం, బొడ్డు శ్రీనివాసరావు, రావాడ వెంకటేశ్వరరావు, మన్యల వెంకటరమణ, రంధి రమణ, మడ్డు సత్యనారాయణ, మడ్డు వాసు, పాశర్ల శ్రీనివాస్, పాశర్ల రమణ అంబటి శేషగిరి, చొక్కాకుల శ్రీనివాసరావు, పాముల రజిని కుమార్ కలిదిండి రామచంద్ర రాజు, కౌరు సందీప్ కుమార్, గండేటి వెంకటేశ్వరరావు, మామిడి శెట్టి పెద్దిరాజు కర్నేని గౌరీ నాయుడు, పొట్నూరి శ్రీనివాస్, పీతల శ్రీను, వల్లభ శ్రీనివాస్, మహమ్మద్ జానీ అందికోటి వీరభద్రరావు, సాగ సత్యనారాయణ, పెనుమత్స శ్రీనివాసరాజు, రాయి ప్రసాద్, గ్రామ ప్రజలు తదితరు నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్.



**ప్రజాభూమి ప్రతినిధి-పెదవేగి.**

స్వయం ఉపాధి అవకాశాలను పెంపొందించేందుకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై రైతులకు, ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అధికారులకు సూచించారు.దుగ్గిరాల్లోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రజల నుంచి వినతుల స్వీకరణ - అర్జీదారుల సమస్య పరిష్కారాలకు అండగా ఉంటానని భరోసా.దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఈరోజు దుగ్గిరాలలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన గ్రీవెన్స్‌లో నియోజకవర్గ ప్రజల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై అధికారులకు కీలక దిశా నిర్దేశం చేశారు.అధికారులకు ఆదేశం: ప్రధాన మంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాం పీఎం కిసాన్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధిని ప్రోత్సహించాలని ఎమ్మెల్యే గారు సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో రైతులకు, నిరుద్యోగ యువతకు ఈ పథకాలపై పూర్తి అవగాహన కల్పించి, వారు ఆర్థికంగా ఎదిగేలా అధికారులు చొరవ చూపాలని స్పష్టం చేశారు. గ్రామాల్లో రైతులకు యువతకు ఎంతో మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వం అన్ని విధాల అండగా నిలుస్తుందని, వాటినీ సద్వినియోగం జరిగేలాగా అధికారులు ప్రత్యేక చొరవ చూపి గ్రామస్తులకు అవగాహన కల్పించాలని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సూచించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# హాస్టల్ విద్యార్థులకు దుస్తుల పంపిణీ



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు**

గ్రేట్ ఫుల్ గిఫ్ట్ సొసైటీ (జిజిఎస్) ఆధ్వర్యంలో స్థానిక అల్లూరి సీతారామరాజు స్టేడియం ఎదురుగా ఉన్న ఐసిఎంసి కేథడ్రల్ వసతి గృహంలో చదువుతున్న పేద విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. జి. బాలా త్రిపుర సుందరి, దుర్గారావు దంపతులు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులకు బట్టలు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించి తల్లిదండ్రులు,గురువులకు పేరు తీసుకురావాలని సూచించారు. సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించడం కష్టమైనప్పటికీ, సమాజానికి ఉపయోగపడాలన్న తపనతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన ఆశయాలను గుర్తుచేసుకోవాలని బహుజన ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ నాయకుడు దేవరకొండ వెంకటేశ్వరరావు అన్నారు. అనంతరం సతీష్ జన్మదినాన్ని విద్యార్థులతో కలిసి జరిపి కేక్ పంపిణీ చేశారు.కార్యక్రమంలో ఐసిఎంసి చర్చి నిర్వాహకురాలు బిషప్ రోసి జాన్ డికె, సిఐటియు నాయకులు మంచెల ఇస్సాకు పాల్గొన్నారు.

## కొర్రా అనూషను సత్కరించిన కలెక్టర్ హరేంధిర ప్రసాద్



**ప్రజాభూమి ప్రతినిధి-గొల్లప్రోలు**

పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం ఎంపీసీ చదువుతున్న కొర్రా అనూష ఇటీవల విడుదలైన ఇంటర్మీడియట్ ఫలితాల్లో 987 మార్కులు సాధించి ఎంపీసీ విభాగంలో జిల్లాస్థాయి ప్రథమ స్థానం సంపాదించింది. ఈ నేపథ్యంలో శుక్రవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్.. అనూషను తల్లి గంగారత్నం లను ప్రత్యేకంగా సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. కుటుంబాన్ని పోషించే తండ్రి లేకపోయిన తల్లి ప్రోత్సాహంతో అనూష ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివి జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం అభినందనీయమన్నారు. ఇదే స్ఫూర్తి, పట్టుదలతో పై చదువులు అభ్యసించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో గొల్లప్రోలు జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఎ. వెంకట్రావు, వైష్ణవి స్కూల్ ఎన్. గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే వరస ప్రమాదాలు

### ప్రమాదాలపై కన్నెత్తి కూడా చూడని కాంట్రాక్టర్లు.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు జిల్లా టీ నర్సాపురం పరిధిలో శ్రీరవరం సమీపంలో గ్రీన్ ఫీల్డ్ హైవేలో వరుస ప్రమాదాలు చోటుచేసుకున్నాయి.ఒక లారీలో డీజిల్ అయిపోవడంతో ఒక్కసారిగా ఆగిపోయిన లారీ, వెనక వస్తున్న మరో రెండు లారీలు ఒకదానిని ఒకటి ఢీకొనడంతో, ప్రమాదం జరిగిన లారీలో ఉన్న డ్రైవర్ క్యాబిన్లో ఇరుక్కుపోయాడు.స్థానికుల సహాయంతో డ్రైవర్ను బయటకు తీశారు.ఒక డ్రైవర్ కు కాలు విరిగిపోవడంతో అంబులెన్స్ కోసం ఎదురుచూస్తున్న పరిస్థితి అక్కడ ఏర్పడింది.గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రమాదాలు జరిగితే అటువైపు కన్నెత్తి కూడా చూడని నేషనల్ హైవే అధికారులు.ప్రమాదాలు జరగడానికి ప్రధాన కారణం డ్రైవర్లు మాటల్లో లారీ డీజిల్ అయిపోయిన రోడ్డు పక్కన లాగిన సరైన సౌకర్యాలు లేవని ఆవేదన వ్యక్తం చెందుతున్నారు. ప్రయాణించే సమయంలో పంచరయ్యి ఆగిపోయే పరిస్థితి వచ్చిన కనీసం సైడ్ మార్జిన్ లో ఒక లారీ ఆగేంత గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు ఏర్పాటు చేయకపోవడమే ప్రమాదాలకు కారణమని లారీ డ్రైవర్లు చెబుతున్నారు.అతివేగంగా వెళుతున్న లారీలు ఒక్క లారీ గ్రీన్ ఫీల్డ్ హైవే నిలిచిపోయిన వెనుక నుంచి వస్తున్న లారీలు కచ్చితంగా ప్రమాదాలకు గురికావాల్సిందే. గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రమాదాలు జరగడానికి కారణం మాత్రం హైవే నిర్వాహకులదేని ప్రమాదాన్ని బట్టి అర్థమవుతుంది.

## హీల్ సేవలు అభినందనీయం: కె. నారాయణ



**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండలం తోటపల్లి గ్రామంలో ఉన్న హీల్ పారడైజ్‌ను సందర్శించిన సిపిఐ జాతీయ కార్యదర్శి కె. నారాయణ, ఇబ్బందుల్లో ఉన్న బాలలకు సిబిఎస్ఇ ఇంగ్లిష్ మీడియంలో ఉచిత వసతి-విద్య, అంధ బాలలకు ఉచిత నివాసంతో పాటు విద్య, కంప్యూటర్ శిక్షణ, క్రీడలు, సంగీతం అందించడం మాత్రమే కాకుండా దక్షిణాది రాష్ట్రాల దివ్యాంగులకు ఉచితంగా హైటెక్ కృత్రిమ కాళ్లు అందించడం వంటి సేవలు ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కృత్రిమ అవయవాల తయారీ విధానాన్ని పరిశీలించి, అంధ విద్యార్థులు మరియు శిక్షణార్థులతో మాట్లాడారు. ఇటీవల విడుదలైన సిబిఎస్ఇ పదవ తరగతి ఫలితాల్లో హీల్ విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించడం పట్ల ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో హీల్ కార్యదర్శి తాతినేని లక్ష్మి, సిఈఓ కూరపాటి అజయ్ కుమార్, డైరెక్టర్ వైపి చౌదరి, సిపిఐ నాయకులు, సిఆర్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ ముప్పాళ్ళ నాగేశ్వరావు, డైరెక్టర్ వి. చెన్నకేశవరావు తదితరులు పాల్గొన్నారు.

## నవోదయం 2.0లో నాటు సారా పై కఠిన చర్యలు



**ప్రజా భూమి ప్రతినిధి-నూజివీడు**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన "నవోదయం 2.0" కార్యక్రమం భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారులు నాటు సారా నిర్మూలనపై చర్యలు వేగవంతం చేశారు. ఈ క్రమంలో పరారీలో ఉన్న నలుగురు ముద్దాయిలను అదుపులోకి తీసుకుని తిరువూరు కోర్టుకు రిమాండ్‌కు తరలించినట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఏ. మస్తానయ్య తెలిపారు.ఆగిరిపల్లి, నూజివీడు, ముసునూరు, చాట్రాయి మండలాల్లో నాటు సారా తయారీ, విక్రయం, బెల్ట్ షాపుల నిర్వహణపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

## క్రికెట్ పోటీలకు ట్రోఫీలను అందించిన హెల్త్ అసిస్టెంట్ కూరం ప్రసాద్

**ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం**



ఏజెన్సీ ప్రీమియర్ లీగ్ క్రికెట్ పోటీలలో విజేతలకు బహుకరించే ట్రోఫీలను వైద్య ఆరోగ్యశాఖ ఉద్యోగి కూరం ప్రసాద్ నిర్వాహకులకు అందించారు. బుట్టాయగూడెం - దొరమామిడి రోడ్డు లో గల ఆర్ అండ్ ఆర్ కాలనీ గ్రౌండ్ నందు ఈ నెల 19వ తేదీన ఏజెన్సీ ప్రీమియర్ లీగ్( ఏ పి ఎల్ ) సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ కు అవసరమైన ట్రోఫీలను జీలుగుమిల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెల్త్ అసిస్టెంట్ గా పని చేస్తున్న కూరం ప్రసాద్ శుక్రవారం నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ యువతలో క్రీడాసక్తిని పెంపొందించడానికి తన వంతు ప్రోత్సాహంగా కమిటి సభ్యుల కోరిక మేరకు రూ.22000 విలువ గలట్రోపీలను,మెడల్స్ ను అందించినట్లు చెప్పారు. క్రికెట్ ను క్రీడగానే కాకుండా, యువత మధ్య స్నేహ సంబంధాలను, పోటీ తత్వాన్ని పెంచుకునే విధంగా చూడాలన్నారు. యువత క్రీడా నైపుణ్యంతో ఉద్యోగావకాశాలను మెరుగుపరుచుకునే విధంగా ముందుకు సాగాలని చెప్పారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రీడలు శరీరాన్ని దృఢంగా, ఆరోగ్యంగా ఉండడానికి దోహదపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు, క్రీడాకారులు, యువకులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలను నిర్మూలించాలి

- బాల్యవివాహాలు చేసేవారిపై కేసులు నమోదు చేయాలి
- బాల్య వివాహాలు జరిగే అవకాశం ఉన్న దేవాలయాలు, తదితర ప్రదేశాల వద్ద గట్టి నిఘా ఉంచాలి.
- బాలికా విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి.
- బాల్య వివాహాలు నిర్మూలనపై అధికారులతో సమీక్షించి, గోడపత్రికలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి.



**ప్రజాభూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా.**

జిల్లా కలెక్టరేటు గౌతమీ సమావేశ మందిరంలో శుక్రవారం బాల్య వివాహాలు నిర్మూలనపై తీసుకోవలసిన చర్యలపై అధికారులతో సమీక్షించి, గోడపత్రికలను జిల్లా కలెక్టరు కె.వెట్రి సెల్వి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ బాల్య వివాహాలు చట్ట విరుద్ధమని, నిర్మూలనకు సమాజం అంతా కలిసికట్టుగా పనిచేయ్యవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాల్యవివాహాలు బాలికలు ఆరోగ్యం, విద్య మరియు భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతాయని పేర్కొన్నారు. బాలికలకు విద్య అందించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. మహిళలు పురుషులతో దేంట్లోనూ తక్కువ కాదని, ఉన్నత విద్యావంతురాలైన తరవాత తన కాళ్ల పై తాను నిలబడిన తరవాత వివాహం చేయాలన్నారు. 18 సంవత్సరాలు లోపు బాలికలకు, 21 సంవత్సరాలు లోపు బాలురకు వివాహం చేయడం చట్ట విరుద్ధమని, అలాంటి ఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ గోడపత్రికలు ద్వారా గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు అవగాహన పెంపొందించి, బాల్యవివాహాలను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలు విద్యకు అత్యంత ప్రాధాన్య తనిస్తూ, వారి భవిష్యత్తును సురక్షితంగా తీర్చిదిద్దాలని కలెక్టర్ సూచించారు.

రాబోవు అక్షయ తృతీయ నాడు శుభకార్యాలకు చాలా శుభం జరుగునని మంచి లగ్నమని బాల్యవివాహాలు చేయడానికి అవకాశం ఎక్కువగా ఉందని వాటిని అరికట్టడానికి సంబంధిత శాఖలందరూ సమన్వయంతో నిశితంగా పరిశీలించి నిఘా ఉంచాలన్నారు. ప్రత్యేకించి దేవాలయాల వద్ద దేవాలయాలుకి అనుబంధంగా ఉన్న కళ్యాణ మండపాలలోనూ ఏ విధమైన బాల్య వివాహము జరగకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రీ సెల్వీ ఆదేశించారు. మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ జిల్లా బాలల సంరక్షణ యూనిట్ మరియు క్రాఫ్ స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో అక్షయ తృతీయ నాడు బాల్యవివాహాలు జరగకుండా నిరోధించాలని ప్రతి ఒక్కరూ వారి వారి శాఖల పరిధిలో గ్రామస్థాయిలో మరియు కమ్యూనిటీ లెవెల్ లో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ప్రత్యేకించి 10వ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు, ఇంటర్ విద్యార్థులు పట్ల వారి నడవడికల పట్ల నిఘా ఉంచాలని గ్రామస్థాయిలో అంగన్వాడీ కార్యకర్తలు ,స్కూల్ టీచర్లు , గ్రామ వెల్ఫేర్ సెక్రెటరీ , మహిళా సంరక్షణ కార్యదర్శులు తదితరులు సమన్వయంతో పనిచేయాలని తెలియజేశారు . జిల్లాలోని అన్ని శాఖల వారు వారి గ్రామ స్థాయి అధికారుల వరకు సరైన దిశా నిర్దేశం చేసి జిల్లాలో ఎక్కడా బాల్య వివాహాలు జరగకుండా చూడాలని, ఎక్కడైనా బాల్యవివాహం జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే 1098 టోల్ ఫ్రీ నెంబర్ కు లేదా ఎమర్జెన్సీ పోలీస్ నంబర్ 112 కు కాల్ చేసి వివరాలు తెలియజేయవచ్చున్నారు. దేవాదాయ ధర్మదాయ శాఖ వారు ప్రతి గుడిలోనూ బాల్యవివాహాలను నిరోధించటం, బాల్య వివాహంలో పాల్గొన్న , జరిపించిన విధించే శిక్షలు గురించి అవగాహన కల్పించే పోస్టర్లను ప్రదర్శించాలన్నారు. వివాహం కొరకు రిజిస్ట్రేషన్ కొరకు దరఖాస్తు వచ్చిన వెంటనే వధువు, వరుడు వయస్సు ధృవీకరణ సర్టిఫికెట్లకు స్కూల్ స్టడీ సర్టిఫికెట్ ని ప్రామాణికంగా తీసుకోవాలని ఆధార్ ప్రామాణికంగా తీసుకున్నప్పుడు వారి యొక్క స్కూల్ ఎన్రోల్మెంట్ డేట్ అఫ్ బర్త్ తో ధృవీకరించుకోవాలన్నారు. చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ పి శారద, డిఆర్డిఏ పీడీ విజయలక్ష్మి, డిఇఓ శ్రీమతి వెంకట లక్ష్మమ్మ , డీసీపీఓ సిహెచ్. సూర్య చక్రవేణి, ఏలూరు మహిళా పోలీస్ స్టేషన్ సిఐ యం.సుబ్బారావు; సిడిపిఓ లు పద్మా వతి, రాజశేఖర్, దీప్తి నోడల్ ఆఫీసర్ తులసి ఎండోమెంట్స్ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ కమిషనర్ మరియు ద్వారకాతిరుమల అసిస్టెం ట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బ్రాహ్మణ ఐక్యవేదిక సభ్యులు మైలవరపు గురుశర్మ , వెంకటేశ్వర శాస్త్రి మరియు మ్యారేజ్ పెర్ఫార్మెన్స్ లైసెన్స్ హోల్డర్స్ నేతల రమేష్ బాబు, మ్యారేజ్ నిర్వహించు పాస్టర్స్, కాజాస్ - ముస్లిం మత పెద్దలు, క్రాఫ్ స్వచ్ఛంద సంస్థ జిల్లా కోఆర్డినేటర్ వినోద్, డిసిపియు సిబ్బంది జయలక్ష్మి , రాజు, బాలస్వామి, రాజేష్, రాజకుమార్, మాధవి మరియు ఐసిడిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జాబ్ మేళాలో 107 మందికి ఉద్యోగాలు

**-అపాయింట్మెంట్ లెటర్లు అందజేసిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు**



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం బర్రింకలపాడు లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన జాబ్ మేళాను ఆయన ఘనంగా ప్రారంభించారు.ఈ జాబ్ మేళాలో మొత్తం 205 మంది అభ్యర్థులు పాల్గొనగా, వివిధ ప్రైవేట్ సంస్థలు నిర్వహించిన ఇంటర్వ్యూలలో 107 మంది అభ్యర్థులు ఎంపికయ్యారు. ఎంపికైన వారికి ఎమ్మెల్యే చిర్రి బాలరాజు చేతుల మీదుగా అపాయింట్మెంట్ లెటర్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపికైన యువత ఆనందం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించడం ద్వారా ఉపాధి అవకాశాలు పెంచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని చెప్పారు. గ్రామీణ ప్రాంత యువతకు కూడా సమాన అవకాశాలు అందించాలనే ఉద్దేశంతో ఇలాంటి జాబ్ మేళాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు.ప్రతి యువకుడు తన ప్రతిభను మెరుగుపరుచుకొని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న నైపుణ్య శిక్షణా కార్యక్రమాలను యువత ఉపయోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటలక్ష్మి, ఎమ్మార్వో వెంకటేశ్వరరావు, డిటి పెద్దరాజు, ఏపిఎం, ఏపిడి, జనసేన మండల అధ్యక్షులు పసుపులేటి రాము, బుచ్చిరాజు, నాలి శ్రీనివాస్, జనసేన జిల్లా సంయుక్త కార్యదర్శి మద్ద తేజ, దుగ్గిన శ్రీనివాస్, చిర్రి కృష్ణయ్య, మన్నీడి సాయిబాబా, గురజాల వెంకటేశ్వరరావు, పదం వెంకటకృష్ణతో పాటు వివిధ శాఖల అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికులకు మరింత భరోసా

- సామాజిక భద్రత పథకాల పునరుద్ధరణ
- జిల్లాలోని భవన ఇతర నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

**ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, కార్మికశాఖ వారు భవన మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులకు సామాజిక భద్రత కల్పించాలనే ముఖ్య ఉద్దేశ్యంతో కొన్ని సంక్షేమ పథకాలను అమల్లోకి తీసుకొచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

కార్మికుల సంక్షేమ బోర్డు (ఆంధ్రప్రదేశ్ భవన ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు) లో నమోదైన కార్మికుడు, కార్మికురాలికి అండగా నిలిచేందుకు సెప్టెంబర్, 2020 సంవత్సరంలో నిలిపివేసిన సంక్షేమ పథకాలను మార్చి 1వ తేది, 2026 నుంచి తిరిగి పునరుద్ధరించడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రభుత్వం తిసుకున్న ఈ నిర్ణయంతో కార్మికుల సంక్షేమ బోర్డు కింద నమోదైన కార్మికులకు ఈ క్రింది ప్రధాన సంక్షేమ పథకాలు వర్తించనున్నాయన్నారు.

**-వివాహ కానుక:**

రూ .20,000/-కార్మికుని కుమార్తె లేదా మహిళా కార్మికురాలి వివాహానికి ఆర్థిక సహాయం (గరిష్టంగా ఇద్దరు కుమార్తెలకు).

**-ప్రసూతి సహాయం:**

రూ .20,000/-మహిళా కార్మికురాలికి లేదా కార్మికుని భార్య/కుమార్తెకు మొదటి రెండు కాన్పుల వరకు వైద్య సహాయం.

**-సహజమరణం:**

రూ.60,000/-కార్మికుడు సహజంగా మరణించిన పక్షంలో వారి నామినీకి ఆర్థిక సహాయం.

**-దహన సంస్కారాల నిమిత్తం:**

రూ .20,000/-కార్మికుడు సహజంగా మరణించిన పక్షంలో వారి నామినీకి ఆర్థిక సహాయం.



భవన ఇతర నిర్మాణ రంగ కార్మికులుగా నమోదు చేసుకొనేందుకు వయస్సు18 నుండి 60 సం.ల లోపు వారు మాత్రమే అర్హులని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇందుకు ఆధార్, రేషన్ కార్డు, కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు ఉండాలన్నారు. పైన పేర్కొన్న సంక్షేమ పథకాలకు అర్హత పొందిన కార్మికులు తమ సమీపంలో గల కార్మిక శాఖ అధికారి కార్యాలయములో భవన నిర్మాణ కార్మికులుగా తప్పని సరిగా నమోదు చేయించుకోవాలని ఆయన కోరారు. ఇప్పటికే కార్మికులు నమోదైతే తప్పనిసరిగా రెవిన్యువల్ చేయించుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని భవన ఇతర నిర్మాణ కార్మికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇందుకు తమ సమీపంలో గల కార్మిక శాఖ కార్యాలయాన్ని సంప్రదించి నమోదు చేసుకోవచ్చున్నారు. వివరాలకు ఫోన్ నెం: 9492555112.కు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సూచించారు.

## తలుపులమ్మ ఉత్సవ తీర్థంలో ఆధ్యాత్మిక శోభ

**-అమ్మవారికి సారె సమర్పించిన యనమల రాజేష్**



**ప్రజా భూమి ప్రతినిధి-తుని**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం లోవ గ్రామంలో కొలువై ఉన్న శ్రీ తలంపులమ్మ అమ్మవారి వార్షిక జాతర మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా లోవ కొత్తూరులోని ఉపాలయంలో జరిగిన ఉత్సవ తీర్థం వేడుకలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది.ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే యనమల దివ్య పంపిన చీర సారెను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు యనమల రాజేష్ ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈఓ పి. విశ్వనాధ రాజు వారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంగళవాయిద్యాల నడుమ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, శాస్త్రోక్తంగా సారెను సమర్పించారు.అనంతరం ఈఓ రాజేష్‌ను శేష వస్త్రంతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందజేశారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు చింతంనేడి అబ్బాయి మాట్లాడుతూ.. యనమల రామకృష్ణుడు ఎమ్మెల్యే దివ్య ఆకాంక్షించిన విధంగా రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో భక్తులు మరియు పార్టీ శ్రేణులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు.

## సీఎం పర్యటనను విజయవంతం చేద్దాం

**ప్రజలకు, కూటమి నాయకులకు, కార్యకర్తలకు మంత్రి కందుల దుర్గేష్ పిలుపు**

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను దగ్గరుండి పరిశీలించిన మంత్రి కందుల దుర్గేష్**

**ప్రజా భూమి ప్రతినిధి-నిడదవోలు**



నేడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తొలిసారి నిడదవోలు పర్యటనకు వస్తుండ టంతో సంబంధించి ఏర్పాట్లు మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో యుద్ధప్రతిపాదికన జరుగు తున్నాయి. స్వయంగా మంత్రి దుర్గేష్ క్షేత్రస్థాయిలో పర్యటించి, పనుల పురోగతిని నిశితంగా పర్య వేక్షించారు.తొలుత మాలకోడు చెరువు సమీపంలోని ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను మంత్రి దుర్గేష్ పరిశీలించారు. సభాస్థలికి వెళ్లే రహదారుల మరమ్మత్తులు మరియు నూతన రోడ్ల నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. సభకు భారీ సంఖ్యలో తరలివచ్చే ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తాగునీరు, నీడ మరియు పార్కింగ్ వంటి సౌక ర్యాలను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఎస్.టి.పి ప్లాంట్ మరియు హెలిప్యాడ్ నిర్మాణ పనులను పరిశీలించి, భద్రతా ప్రమాణాల విషయంలో రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అధికారులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు సమన్వయంతో పనిచేసి, ముఖ్యమంత్రి పర్యటనను జయప్రదం చేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

## పవర్ లిఫ్టర్ ఇందిరను సత్కరించిన వైసిపి నేత రమణారావు

**ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం**



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఉప్పలగుప్తంకు చెందిన వైసిపి బిసి విభాగం మండల అధ్యక్షుడు యనమదల పల్లంరాజు కుమార్తె ఇందిర పవర్ లిఫ్టింగ్ లో తన ప్రతిభను చూపు తుంది.ఇందిరను శుక్రవారం ఆమె ఇంటి వద్ద అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు ఇందిరకు దుశ్శాలువా కప్పి సత్కరించి అభినందిం చారు.ఇందిర ఎనిమిదో తరగతి చదువుతూ అనతికాలంలోనే జాతీ యస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికయింది. ఇప్పటికే జిల్లా,రాష్ట్ర స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో సిల్వర్ మెడల్స్ సాధించింది. ఇందిర జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో కూడా పతకాలు సాధించాలని ఈ సందర్భంగా రమణారావు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఉపాధ్యా యుడు చిక్కం మైనర్ బాబు,మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్,వైసిపి నాయకులు నేలపూడి సుగంధ కుమార్, నేరేడుమిల్లి శ్రీను,పందిరి సుబ్బరాజు,జొన్నాడ చిన్ని, బొర్రాపాలెపు సూర్య నారాయణ,,పరమట రాజేష్, పరమట మురళి,దోనిపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## శుక్రవారం అమాయాం తిదవ్ సందర్భంగా ప్రత్యేక పూజలు





**ప్రజా భూమి ప్రతినిధి-ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామంలోని శ్రీ శోభనాచల క్షేత్రం గట్టుపై ఉన్న స్వయంభు బ్రహ్మ సూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో శుక్రవారం చైత్రమాసం కృష్ణపక్షం అమాయశీ తిదవ్ (అమావాస్య) సందర్భంగా మహాన్యాస పూర్వక ఏకవారాభిశేషనం పంచామృత ఫలామృతాలతో అభిషేకాలు, సహస్రనామార్చన వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వరాహ పుష్కరణ సమీపంలో గల స్వయంభు కనకదుర్గమ్మ వారి ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, స్నపన అలంకరణ, లలితా సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి నిర్వహించి అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసామూర్తిచే తీర్థ ప్రసాద వినియోగం జరిగినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు.

# భీమవరం కలెక్టరేట్‌లో ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్ ప్రారంభం

**సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధికి మార్గం**

**ప్రజా భూమి ప్రతినిధి-భీమవరం**




సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమలు అభివృద్ధికి ఊతమివ్వడానికి జిల్లా పరిపాలన కీలక చర్యలు చేపట్టింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆధ్వర్యంలో భీమవరం కలెక్టరేట్‌లో ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్‌ను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రం ద్వారా స్థానిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, జిల్లాలో సులభంగా మరియు వేగంగా వ్యాపారం ప్రారంభించే వాతావరణం కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు అధికారులు తెలిపారు. ముఖ్యమంత్రి విజన్‌కు అనుగుణంగా ఉపాధి అవకాశాలను పెంచడంలో, అలాగే ఆక్వా ఉత్పత్తులు, వ్యవసాయం, కోయిర్, అరటి ఫైబర్, బియ్యం ఉప ఉత్పత్తుల వంటి స్థానిక వనరులకు విలువ జోడించడంలో దోహదపడతాయని కలెక్టర్ నాగరాణి తెలిపారు. ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్ ద్వారా వ్యాపార ఆలోచనల ఎంపిక నుంచి మార్కెట్ విశ్లేషణ, డీటైల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్స్ తయారీ వరకు పూర్తి స్థాయి సహాయం అందించనున్నారు. ఆహార ప్రాసెసింగ్, ఆక్వా ఆధారిత పరిశ్రమలు, బయోడిగ్రేడబుల్ పదార్థాలు, టెక్స్టైల్స్, రెడీమేడ్ గార్మెంట్స్, నిర్మాణ రంగానికి



సంబంధించిన పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. అదనంగా, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ , స్టాండ్-అప్ ఇండియా, సిజిటీఎంఎస్ఈ వంటి పథకాల ద్వారా ఆర్థిక సహాయం పొందే విధానంపై మార్గనిర్దేశం చేయడంతో పాటు, రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు గురించి అవగాహన కల్పించనున్నారు. భూమి ఎంపిక, మౌలిక వసతుల ప్రణాళిక, యంత్రాల ఎంపిక, జీఎస్టీ రిజిస్ట్రేషన్, కాలుష్య నియంత్రణ అనుమతులు, సర్టిఫికేషన్, ఫ్యాక్టరీ లైసెన్స్ వంటి అనుమతుల పొందడంలో కూడా సహాయం అందించనున్నారు. ముడి సరుకుల సమీకరణ, మార్కెట్ లింకేజీలు కల్పించడం ద్వారా వ్యాపారులను కొనుగోలుదారులు, ఎగుమతిదారులతో అనుసంధానం చేయనున్నారు. మూలధన సబ్సిడీ, స్టాంప్ డ్యూటీ రీయింబర్స్మెంట్, విద్యుత్ టారిఫ్ సబ్సిడీ, టెక్నాలజీ అప్‌గ్రేడేషన్ వంటి ప్రోత్సాహకాలపై కూడా అవగాహన కల్పించనున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మార్గదర్శకత్వంలో ఈ ఇండస్ట్రియల్ గైడెన్స్ సెంటర్ జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడి, పెట్టుబడులను ఆకర్షించి, స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధించడంలో కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ నాగరాణి ఆశాభావం వ్యక్తం చేశారు.

## ఎస్టీ సర్టిఫికెట్లు ఇవ్వండి.. విద్యార్థుల భవిష్యత్తును కాపాడండి

**- సీపీఐ (ఎంఎల్) డిమాండ్..**



**ప్రజాభూమి ప్రతినిధి-తుని**

తుని మండలంలోని రామకృష్ణ నగర్‌లో నివసిస్తున్న ఎస్టీ ఎరుకల కులస్తులకు వెంటనే కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేయాలని సీపీఐ (ఎంఎల్) నాయకులు జనార్ధన్, శివ డిమాండ్ చేశారు.సర్టిఫికెట్లు లేకపోవడంతో తమ పిల్లలు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని, విద్యాపరంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బాధిత కుటుంబాలు ఈ సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశాయి. ప్రభుత్వం స్పందించి తక్షణమే సర్టిఫికెట్లు అందజేయాలని వారు కోరారు.

## ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద బీసీ మహిళలకు రిజర్వేషన్ బిల్లు మద్దతుగా: ఎంపీ అంబిక

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

న్యూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద 33% మహిళల రిజర్వేషన్ బిల్లులో బీసీ మహిళలకు ఉపకోటా కల్పించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నాలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గురువారం టీడీపీ పార్టీ తరఫున రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావుతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొని మా మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇతర పార్టీలకు చెందిన ఎంపీలు కూడా పాల్గొని బీసీ మహిళలకు న్యాయం చేయాలనే డిమాండ్‌ను బలంగా వ్యక్తం చేశారు. 131వ రాజ్యాంగ సవరణ బిల్లుపై దేశ చరిత్రలో కొన్ని కీలక ఘట్టాలుంటాయి. ఇది అలాంటి సమయమే 30 ఏళ్ల క్రితం ఆమోదించాల్సిన బిల్లు ఇప్పుడు సభ ముందుకు వచ్చింది. ప్రధాని మోదీ మహిళలకు నిర్ణయాధికారం ఉండాలనేదే మా లక్ష్యం. దేశానికి మేం కొత్త దిశను చూపిస్తున్నాం. వికసిత్ భారత్ అంటే కేవలం మౌలిక వసతుల కల్పన కాదు మహిళలను అందులో భాగస్వాములను చేయడమే లక్ష్యం. మహిళా రిజర్వేషన్ బిల్లుకు పార్టీలన్నీ మద్దతిచ్చాయి. బిల్లుకు మద్దతు ఇచ్చే పార్టీలకే రాజకీయ మనుగడ 30ఏళ్లలో ఇదే రుజువైంది. పంచాయతీల్లో మహిళా రిజర్వేషన్లకు అందరూ అంగీకరించారు. లోక్‌సభలో అమలుచేస్తుంటే అడ్డుకుంటున్నారు. మహిళల్లో రాజకీయ చైతన్యం బాగా పెరిగింది. పంచాయతీల్లోనే కాదు అత్యున్నత చట్టసభల్లోనూ భాగస్వామ్యం కోరుకుంటున్నారు.





## అనంతపురం జెడ్పీ సీఈఓగా విజయలక్ష్మి

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా పరిషత్ సీఈఓగా గుంతకల్లు విజయలక్ష్మి నియమితులయ్యారు. ప్రస్తుతం గుంతకల్లు డీడీఓగా పనిచేస్తున్న ఆమెను జెడ్పీ రెగ్యులర్ సీఈఓగా నియమించారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. కొంతకాలంగా సీఈఓగా విజయలక్ష్మి వస్తారని ఊహాగానాలు కొనసాగాయి. వాటిని నిజం చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులను శుక్రవారం జారీ చేసింది. ఒకటి, రెండు రోజుల్లో ఆమె బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో డ్వామా ఏపీడీగా పని చేస్తూ, ఐసీడీఎస్ ఇంచార్జ్ పీడీగా పని చేసిన విషయం అందరికీ గుర్తుండే ఉంటుంది. ఇప్పటి వరకు పని చేసిన సీఈఓల తీరుతో జెడ్పీ ప్రతిష్ట దెబ్బతింది. పాలన అస్తవ్యస్థంగా మారి, అనేక అక్రమాలు, అవకతవకలు జరిగాయి. జెడ్పీ నిధులను కొల్లగొట్టి, దోపిడీ చేశారు. బాధ్యత లేకుండా వ్యవహరించడంతో పాలన పట్టుతప్పింది. ఈ నేపథ్యంలో వస్తున్న సీఈఓ విజయలక్ష్మికి జెడ్పీ వ్యవహారాలు సవాల్ గా మారాయి. జెడ్పీలో ఒకరిద్దరు ఏఓలు, కొందరు సిబ్బంది సీఈఓ, డిప్యూటీ సీఈఓలను డమ్మీలను చేసి, చక్రం తిప్పారు. జెడ్పీ మొత్తాన్ని తమ గుప్పెట్లో పెట్టుకొని అక్రమాలకు తెరలేపారు. వాటన్నింటినీ కొత్త సీఈఓ విజయలక్ష్మి కంట్రోల్ చేయాల్సి ఉంది.



## రహదారులపై నూర్పిడి పనులు చేయవద్దు

### -రైతులకు అవగాహన కల్పించిన సీఐ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రహదారులపై పండించిన పంటలు,శ ధాన్యాలను ఆరబెట్టడం వంటి నూర్పిడి పనులు చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉంటాయని సీఐ జనార్ధన్ పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ సర్కిల్ పరిధిలో కొంత మంది రైతులు రహదారులపై పండించిన పంటలను ఆరబెట్టడం గమనించి వీటివల్ల రహదారులపై ప్రయాణించే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు కలిగించడమే కాకుండా ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉంటుందని, ఎవరూ రహదారులపై ధాన్యం గింజలను ఆరబెట్టడం, తూర్పు పట్టడం వంటి పనులు చేయరాదన్నారు. రహదారులపై పంటలను ఆరబెట్టడం వల్ల రహదారి ఉపరితలం జారుడుగా మారి, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు అదుపు కోల్పోయి ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ప్రధానంగా రాత్రి వేళల్లో, అధిక వేగంతో ప్రయాణించే సమయంలో ఈ ప్రమాదం మరింత ఎక్కువగా జరుగుతుంటాయని తెలిపారు. రైతులు పంటలను రహదారులపై ఆరబెట్టకూడదని, పంట ఆరబెట్టేందుకు తమ వ్యవసాయ భూములు, ఖాళీ ప్రదేశాలను వినియోగించుకోవాలని సూచించారు. రహదారులపై ప్రజలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, గ్రామ స్థాయిలో ఈ విషయంపై అవగాహన కల్పించాలని కోరారు. ప్రజల ప్రాణ భద్రతను దృష్టిలో ఉంచుకొని రహదారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, ఎవరైనా ఈ సూచనలను పాటించకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ తెలియజేశారు.



## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని 132కేవీ తూమకుంట సబ్ స్టేషన్ లో మరమ్మతుల కారణంగా హిందూపురం గ్రామీణ మండలంలోని పలు గ్రామాల్లో శనివారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ అధికారులు తెలిపారు. మండలంలోని తూమకుంట, కిరికెర, చౌళూరు, సంతేబిదనూరు, బేవినహళ్లి, ఊడుగులపల్లి, నక్కలపల్లి, సంజీవ రాయనపల్లి, కె.బసనపల్లి, దేవరపల్లి, కొటిపి, కగ్గల్లు, సుబ్బిరెడ్డి పల్లి అప్పలకుంట గ్రామాల్లో ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 1.00 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు. ఇందుకు ఆయా గ్రామాల ప్రజలు విద్యుత్ శాఖ అధికారులతో సహకరించాలని కోరారు.

## అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం సమీపంలోని వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వ్యక్తి మృతిథ చెందగా టిప్పు సుల్తాన్ సేవా సంఘం అంత్యక్రియలు నిర్వహించి మానవత్వం చాటుకుంది. సేవామందిరం ప్రశాంతి మందిరం వృద్ధాశ్రమంలో కర్ణాటక టుంకూరుకు చెందిన సోమశేఖర అలగప్ప మృతి అనారోగ్యంతో చెందారు. ప్రశాంతి మందిరం సేవకురాలు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ జాతీయ అధ్యక్షులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ కు సంప్రదించగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో టిప్పు సుల్తాన్ మానవతా రక్త దాన సంఘం అధ్యక్షుడు షేక్ షబ్బీర్, నాగిరెడ్డి, మొండ్ చాందు, ఫయాజ్, ప్రశాంతి మందిరం స్మశాన వాటికలో హిందూ సాంప్రదాయం ప్రకారం అంత్యక్రియలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమర్ ఫారూఖ్ ఖాన్ మాట్లాడుతూ, టిప్పు సుల్తాన్ సామాజిక సేవా సంఘ ఇప్పటివరకు వేయి కి పైగా కులమతాలకు అతీతంగా అంత్యక్రియలు నిర్వహించడం జరిగిందన్నారు. అలాగే ఇరవై ఐదు వేల తలసీమియా ప్రసవాలు రక్తహీనత శస్త్ర చికిత్సలకు అత్యవసర సమయాల్లో దాతల ద్వారా రక్తదానం చేయించి అందించామని పేర్కొన్నారు. కుల మతాలకు అతీతంగా మానవత్వం, శాంతి సందేశమే తమ ధ్యేయమన్నారు.



## జనగణన కార్యక్రమంలో తమ కుటుంబ వివరాలు ప్రతి ఒక్కరూ స్వీయ నమోదు చేసి దేశ ప్రగతిలో భాగస్వామ్యులు కావాలి

- జనగణనలో నమోదు చేసే వివరాలు ఎవరికి షేర్ చేయబడవు.... అత్యంత గోప్యంగా నిర్వహించబడతాయి... ఇందులో ఎలాంటి అపోహలు వద్దు - : స్వీయ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

-ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

- లిస్వీయగణన ప్రక్రియలో భాగంగా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జనగణన ఆన్లైన్ నందు తమ వివరాలను నమోదు చేసి పలువురికి స్ఫూర్తినిచ్చిన జిల్లా కలెక్టర్

ప్రజా భూమి, ప్రతినిధి అనంతపురము

జిల్లాలో ఏప్రిల్ 16వ తేదీ నుండి 30వ తేదీ వరకు జనగణన 2027 కి సంబంధించిన స్వీయ నమోదు ప్రక్రియ కొనసాగుతోందని, జనగణన కార్యక్రమంలో తమ వివరాలు పూర్తిగా నమోదు చేయాలని, వారి వివరాలు గోప్యంగా ఉంటాయని, ఇందులో ఎలాంటి అపోహలు లేకుండా జనగణనలో నమోదుకు సహకరించాలని ప్రిన్సిపాల్ సెన్సస్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ విజ్ఞప్తి చేశారు. శుక్రవారం స్వీయగణన ప్రక్రియలో భాగంగా నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జనగణన ఆన్లైన్ నందు తమ వివరాలను నమోదు చేసి జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ పలువురికి స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జన గణనలో స్వీయ నమోదు చేసుకునే వారు ఆన్‌లైన్‌లో తమ వివరాలు వెబ్‌సైట్ నందు నమోదు చేసుకోవాలని సూచించారు. మొబైల్ లో ఐతే వారు హెచ్.ఎల్.ఓ (హౌస్ లిస్టింగ్ యాప్) యాప్ నందు నమోదు చేసుకోవాల్సి ఉంటుందని, ఇది సులువైన ప్రక్రియ అని తెలిపారు. ఇలా ముందుగానే ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవడం వల్ల సెన్సస్ హౌస్ లిస్టింగ్ ఆపరేషన్ సమయంలో మీ సమయం ఆదా అవుతుందనీ, మరియు సిబ్బంది త్వరగా గణనను పూర్తి చేయడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరూ తమ వివరాలను స్వీయ నమోదు చేయాలన్నారు. మీరు ఇచ్చే ప్రాథమిక వివరాలు అత్యంత గోప్యంగా సురక్షితంగా ఉంటాయనీ, ఈ డేటాను ఇతరులకు షేర్ చేయడం జరగదనీ, ఇది కేవలం సెన్సస్ డిపార్ట్‌మెంట్ వద్ద మాత్రమే ఉంటుందనీ, సదరు సమాచారం భవిష్యత్తులో మనకు అవసరమయ్యే వసతులు, అవసరాల కోసం ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేయడానికి ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు. ప్రజలు నమోదు చేసే వారి సమాచారానికి, వారికి అందుతున్న ప్రభుత్వ పథకాలకు లేదా బెనిఫిట్స్‌కు ఎటువంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు. కాబట్టి ఎటువంటి భయం లేదా అపోహలు లేకుండా ఖచ్చితమైన సమాచారాన్ని అందించాలని కోరారు. జిల్లాలో సుమారు 10 లక్షల గృహాలు ఉన్నట్లు అంచనా. ఈ 15 రోజుల వ్యవధిలో ప్రతి ఒక్కరూ తమ ఇంటి సంబంధిత వివరాలను స్వీయ నమోదు చేయాలని కోరుతున్నామన్నారు. ప్రభుత్వం మన భవిష్యత్తు ప్రణాళికల కోసం ఈ గణన ఎంతో కీలకం, జన గణనలో పాల్గొందాం – సమాజ అభివృద్ధిలో భాగస్వామ్యులైదామని, తాను కూడా నేడు ఆన్లైన్ నందు తన వివరాలను నమోదు చేసానని, జిల్లాలోని అందరూ కూడా స్వీయ నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వీయ గణన కోసం చేపట్టిన 15 రోజుల ప్రచార కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం సచివాలయ సిబ్బంది, శాఖాధిపతుల కార్యాలయాల సిబ్బంది, జిల్లా కార్యాలయాల సిబ్బంది, మండల కార్యాలయాల సిబ్బంది తమ వివరాలను ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా జనగణన 2027 కి సంబంధించిన స్వీయ నమోదు ప్రక్రియలకి సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, డిఐపిఆర్ఓ ఏ.బాలకొండయ్య, సెన్సెస్ విభాగం డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్ రేవు, జూనియర్ అసిస్టెంట్ షఫీ, మాస్టర్ ట్రైనర్లు కిరణ్, జీఎల్ఎన్.ప్రసాద్, ఆపరేటర్ శ్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.





## మహిళలకు చట్ట సభల్లో 33% రిజర్వేషన్ ఒక ముందడుగు

### భారతీయ జనతా పార్టీ శింగనమల నియోజకవర్గం - కో కన్వీనర్ కుందూ శ్రీనివాసుల రెడ్డి.

ప్రజాభూమి,పుట్లూరు.

రాజకీయాలలో సర్పంచ్ స్థాయి నుండి ఎంపీ స్థాయి వరకు స్త్రీలకు 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ఇది చాలా గొప్ప విషయం. ఆది పరా శక్తులకు,సోదరీమణులకు,తల్లులకు చట్ట సభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించడం ఇది ఒక ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి చెల్లుతుంది.ఈయన మహిళలకు ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం, మహిళా సాధికారతకు ప్రాధాన్యతనిస్తూ, చట్టాలు, పథకాలు, విధానాల ద్వారా మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడానికి కృషి చేస్తోంది. ఆ ప్రభుత్వం చేపట్టిన కొన్ని ముఖ్యమైన చట్టాలు, సంక్షేమ పథకాలు నారీ శక్తి వందన్ అధినియం (మహిళా రిజర్వేషన్ చట్టం – 2023): దీని ప్రకారం లోక్ సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33% సీట్లు రిజర్వ్ చేయాలి. ఈ చట్టం 16 ఏప్రిల్ 2026 నుండి అమల్లోకి వచ్చింది, 2029 ఎన్నికల నుండి అమల్లోకి వస్తుంది. ప్రధాని మోదీ ఇది “21వ శతాబ్దపు అతి పెద్ద నిర్ణయం” అని అన్నారు. ట్రిపుల్ తలాక్ చట్టం ఇది ముస్లిం మహిళల వివాహ బంధానికి చాలా బాగా ఉపయోగపడుతుంది. లక్షపతి దీదీ పథకం స్వసహాయక బృందాల మహిళలు స్థిరంగా ఏటా రూ.1 లక్ష కనీస ఆదాయాన్ని సంపాదించేలా చేయడమే లక్ష్యం. 3 కోట్ల మంది లక్షపతి దీదీల లక్ష్యాన్ని అధిగమించిన ప్రభుత్వం, ఇప్పుడు 6 కోట్ల మంది మహిళలను ఈ కార్యక్రమంలోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది. సుకన్య సమృద్ధి యోజన బాలికల చదువు, పెళ్లి కోసం దీర్ఘకాలిక పొదుపు కార్యక్రమం. బేటీ బచావో, బేటీ పఢావో ఆడపిల్లల రక్షణ, విద్య ప్రోత్సాహానికి 2015లో ప్రారంభించారు. ప్రధానమంత్ర ఉజ్వల యోజన ఈ పథకము ప్రతి కుటుంబమూ మహిళలకు వంట గ్యాస్ కనెక్షన్ అందించి,పొగ రహిత వంటను అందించి,మహిళల ఆరోగ్యాన్ని కాపాడుతుంది. ప్రధానమంత్రి మాతృ వందన యోజన ఈ పథకము గర్భిణీ స్త్రీలకు మరియు తల్లులకు పోషక అహారాలను,నగదు సహాయాన్ని అందిస్తుంది. ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు మహిళలకు మోడిగారు చేశారు.ఇది భారతీయ జనతా పార్టీకి మహిళల మీద ఉన్న చిత్త శుద్ధి.ఈ కార్యక్రమములో బిజెపి నాయకులు శ్రీనాథ్ యాదవ్,రామిరెడ్డి నరసింహ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి ఉత్తం రెడ్డి ,మధుసూదన్ రెడ్డి మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ‘పురం’లో సైరన్ల నవ్వడి...!! -భద్రత పేరిట పోలీసులు

### -ఇబ్బందులు పడుతున్న ప్రజలు చిందిస్తున్న పోలీస్ -పోలీస్ వ్యవహార శైలి పై విమర్శలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం పట్టణంలో రాత్రి పది గంటలు దాటితే ప్రజలకు నిశ్శబ్దం కాదు, సైరన్ల సవ్వడి వినిపిస్తోంది. భద్రత కోసం పనిచేయాల్సిన పోలీస్ వ్యవస్థ, ప్రజల్లో భయాందోళనలు కలిగించేలా వ్యవహరిస్తోందన్న విమర్శలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసుల ప్రవర్తనపై స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. హిందూపురం పట్టణంలో రాత్రి పది గంటలు దాటితే పరిస్థితి ఒక్కసారిగా మారిపోతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పగలు మండే ఎండలు, రాత్రివేళలలో విద్యుత్ కోతలతో ఇళ్లలో ఉక్కపోత తట్టుకోలేక ప్రజలు ప్రధాన రహదారులలో నివాసం ఉంటున్న వారు వారి ఇళ్ల ముందు కూర్చునే ప్రజలు రాత్రి పది గంటల తర్వాత పోలీసుల ఆగ్రహానికి గురవుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. బయట కూర్చున్నా తప్పే, లోపల ఉంటే ఉక్కపోతే అన్న పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నేరాల నియంత్రణ పేరుతో రాత్రి 10 గంటలకే హోటల్స్, చిన్న దుకాణాలను మూసివేయించే చర్యలు చేపడుతున్న పోలీసులు, అదే సమయంలో బార్ అండ్ రెస్టారెంట్లపై మాత్రం కఠినంగా వ్యవహరించడం లేదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నేరాలకు దారితీసే అంశాలపై కంటే, జీవనోపాధి కోసం నడిచే చిన్న వ్యాపారాలపైనే ఒత్తిడి పెడుతున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. మరోవైపు, సాధారణ కానిస్టేబుళ్లు కూడా తమ ద్విచక్ర వాహనాలకు సైరన్లు అమర్చుకుని రాత్రివేళల్లో వినియోగించడం చర్చనీయాంశమైంది. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే వినియోగించాల్సిన సైరన్లు, ఇప్పుడు సాధారణ పహారాలోనే వినిపించడం ప్రజలను అసహనానికి గురిచేస్తోంది. సైరన్ మోతలతో చిన్న పిల్లలు, వృద్ధులు భయపడుతుండగా, ప్రజలలో ఆందోళన మరింత పెరుగుతోంది. ఇది మాత్రమే కాకుండా, బయట కూర్చున్న వారిపై దుర్భాషలాడడం, గట్టిగా హెచ్చరించడం వంటి ఘటనలు తరచుగా చోటుచేసుకుంటున్నాయని స్థానికులు చెబుతున్నారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరించాల్సిన బాధ్యత ఉన్న పోలీసులే, అనుచిత భాష ఉపయోగించడం సరైంది కాదని సామాజిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. పోలీసులు, ప్రజల మిత్రులు అన్న నినాదం కేవలం మాటలకే పరిమితమైందా...అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. నిబంధనలు అమలు చేయడంలో సమానత్వం లేకపోవడం, సిబ్బంది ప్రవర్తనపై పర్యవేక్షణ లోపించడం, అధికార దుర్వినియోగం వంటి అంశాలు పోలీసు వ్యవస్థలోని లోపాలను బహిర్గతం చేస్తున్నాయి. ప్రజల భద్రత కోసం తీసుకునే చర్యలు, ప్రజలకే ఇబ్బందులు కలిగించేలా మారితే ఆ వ్యవస్థపై విశ్వాసం తగ్గిపోతుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి టూ టౌన్ పరిధిలో జరుగుతున్న ఈ పరిస్థితులపై సమగ్రంగా సమీక్షించి, అవసరమైన మార్పులు తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు. భదత పేరుతో తీసుకునే చర్యలు ప్రజల జీవన విధానాన్ని ఇబ్బందులకు గురిచేయకుండా, సమన్వయంతో అమలు చేయడం ద్వారానే పోలీస్ వ్యవస్థపై నమ్మకం పెరుగుతుందని వారు సూచిస్తున్నారు.

**శాంతి భద్రతలో భాగంగానే చర్యలు :** అబ్దుల్ కరీం, టూటౌన్ సిఐ పట్టణంలో శాంతి భద్రతలను కాపాడడం కోసమే రాత్రి పహారా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. రాత్రి వేళల్లో అనవసరంగా గుంపులు గుమికూడకుండా ఉండేందుకు, చిన్నచిన్న గొడవలు పెద్ద సమస్యలుగా మారకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున న్నామని వివరించారు. సైరన్ వినియోగం కూడా అత్యవసర పరిస్థితుల్లోనే చేయాలని సిబ్బందికి సూచనలు ఉన్నాయని, ఎక్కడైనా దుర్వి నియోగం జరిగినట్లయితే దానిపై విచారణ చేసి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలనే స్పష్టమైన అదేశాలు ఉన్నాయని, ఎవరైనా పోలీసుల ప్రవర్తనపై అభ్యంతరం ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. అదే విధంగా హోటల్స్, దుకాణాల మూసివేతపై ప్రభుత్వం విధించిన నిబంధనల మేరకే చర్యలు తీసుకుంటున్నామని, అందరికీ సమానంగా నిబంధనలు అమలు చేసే దిశగా కృషి చేస్తున్నామని తెలిపారు.





## శారీరక ఆరోగ్యాన్ని పెంపొందించుకోవాలి

### -ఎన్.ఎస్.పి.ఆర్.లో వ్యాయామశాలను ప్రారంభించిన డిఎస్పీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్

విద్యార్థులు చదువుతోపాటు శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని హిందూపురం డివిజన్ డిఎస్పీ కేవీ మహేష్ విద్యార్థినులకు సూచించారు. పి.ఎం. ఉషా పథకం క్రింద కేటాయించిన నిధులతో ఎన్.ఎస్.పి.ఆర్ కళాశాలలో అత్యాధునిక సదుపాయాలతో ఏర్పాటు చేసిన జిమ్ ను శుక్రవారం డీఎస్పీ తోపాటు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రగతి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ, శారీరక ఆరోగ్యం వల్ల విద్యార్థినులు చదువులో కూడా చురుకుగా ఉంటారన్నారు. ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం. ప్రగతి మాట్లాడుతూ, నూతనంగా ప్రారంభించిన వ్యాయామశాలలో 8 స్టేషన్ మల్టీ జిమ్, ట్రెడ్ మిల్, వెయిట్ లిఫ్టింగ్, స్పిన్ బైక్, అప్ రైట్ బైక్, క్రాస్ ట్రైనర్, పవర్ డంబెల్స్, జిమ్ బాల్ తదితర ఆధునిక వ్యాయామ పరికరాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

**సోషల్ మీడియా దుర్వినియోగంతో అనర్థాలు :** వ్యాయామశాలను ప్రారంభించిన అనంతరం జరిగిన అవగాహన సదస్సులో డిఎస్పీ మాట్లాడుతూ, సామాజిక మాధ్యమాలను అతిగా వాడుతూ జీవితాన్ని వృథా చేసుకోవద్దని విద్యార్థులకు సూచించారు. సామాజిక మాధ్యమాల వినియోగం అనే అంశంపై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు హాజరై ప్రసంగించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన ప్రసంగిస్తూ తాత్కాలిక ఆనందాలకు విద్యార్థి యువత బానిసై, బంగారు జీవితాన్ని నాశనం చేసుకోవద్దన్నారు. పట్టణ సీఐ రాజగోపాల్ నాయుడు మాట్లాడుతూ, మొబైల్ ఫోన్లను గోప్యంగా వాడుతున్నామనే భ్రమలో ఉన్న విద్యార్థులు నిఘా నీడలో ఉన్నామనే విషయాన్ని మరచిపోకూడదన్నారు. వ్యక్తిత్వాన్ని దెబ్బతీసుకుంటే జీవితంలో మాయనిమచ్చగా మిగులుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ వెంకటేశులు, ఐ.క్యు.ఏ.సీ కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, అధ్యాపకులు సరస్వతి, డాక్టర్ రవినాయక్, సీనియర్ అసిస్టెంట్ నరసింహులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం 18 ఏప్రిల్ 2026

# పారిశుధ్యంపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

- సిబ్బందికి 6 నెలల నుంచి జీతాలు అందడం లేదు.
- సమస్యలు పరిష్కరించకపోతే నిరాహార దీక్షలు చేపడుతాం
- కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జీ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి



ప్రజాభూమి, పులివెందుల

మేజర్ పంచాయతీ అయిన వేంపల్లె గ్రామ పంచాయతీలో నెలకొన్న పారిశుధ్య సమస్యలపై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ పులివెందుల నియోజకవర్గం ఇంచార్జీ మూలంరెడ్డి దృవకుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి స్థానిక ఎంపిడిఓ కుళాయమ్మకు వినతిపత్రం అందజేశా రు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పారిశుధ్య, వివిధ సిబ్బందికి జీతాలు అందడం లేదని, దీంతో వేంపల్లె పంచాయతీ పరి ధిలో ఎక్కడ వేసిన చెత్త అక్కడే పడి దుర్వాసన వెలువడుతుందని, అలాగే మురికి కాలువల్లో నీరుకు బదులు ప్లాస్టిక్ కవర్ల, బాటిళ్లు, చెత్తాచెదా రం దాపురించి ఉందని మండిపడ్డారు. ఎక్కడ చూసినా పారిశుధ్యం అధ్వానంగా తయారై ఉన్నందున విష జ్వరాలు ప్రభలుతున్నాయని, ప్రజలు రోగాల బారిన పడకుండా ఉండేందుకు అధికార యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఎంపిడిఓ దృష్టికి తీసుకెళ్లామన్నారు. అలాగే పారిశుధ్య సిబ్బందికి జీతాలు చెల్లింపుతో పాటు పిఫ్ నిధులు కూడా చెల్లించేందుకు కృషి చేయాలని కోరామన్నారు. దీంతో ఎంపిడిఓ కుళాయమ్మ సానుకూలంగా స్పందించి వీటిపై హామీ ఇచ్చారన్నా రు. తక్షణమే చర్యలు చేపట్టకపోతే కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పంచాయతీ కార్యలయం ముందు నిరాహార దీక్షలు చేపడుతామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వేంపల్లి మండలాద్య క్షుడు రామకృష్ణ, చక్రాయపేట మండలాధ్యక్షుడు రామాంజనేయులు రెడ్డి, కిస్సాన్ సెల్ పులివెందుల నియోజకవర్గ అధ్యక్షులు బద్రీనాథ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డా.సుబ్రమణ్యం, నాయకులు వేమయ్య, రాఘవయ్య, పంచాయతీ ఈఓ నాగ భూషణ్ రెడ్డి, పంచాయతీ పారిశుద్ద సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పులివెందులలో సంచలనం - ఇంటర్‌తోనే క్యాంపస్ ఉద్యోగాలు

### శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీలో తొలి క్యాంపస్ సెలక్షన్స్ -హెచ్‌సిఎల్ ద్వారా 22 మంది విద్యార్థులకు అవకాశం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల విద్యారంగంలో కొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టుతూ, పట్టణంలోని శ్రీ సాయి చైతన్య జూనియర్ కాలేజీలో మొట్టమొదటి సారిగా ఇంటర్మీడియట్ స్థాయిలోనే క్యాంపస్ సెలక్షన్లు శుక్రవారం నిర్వహించారు. సాఫ్ట్వేర్ రంగంలో ఉద్యోగాలపై ఆసక్తి ఉన్న విద్యార్థులకు ఇది గొప్ప అవకాశంగా నిలిచింది. ఇంటర్మీడియట్‌లో 75 శాతం మార్కులు సాధించిన విద్యార్థులకు ఈ క్యాంపస్ డ్రైవ్ నిర్వహించగా, మొత్తం 22 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ప్రముఖ సాఫ్ట్వేర్ సంస్థ హెచ్‌సిఎల్ ద్వారా ఈ ఎంపిక ప్రక్రియ కొనసాగిం ది.ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ఈ నారాయణరెడ్డి డైరెక్టర్లు నీరజారెడ్డి,పీవీ సుబ్బారెడ్డి లో మాట్లాడుతూ పులివెందులలో తొలిసారిగా ఇంటర్మీడియట్ స్థాయిలోనే ఉద్యోగ అవకాశాలు కల్పించడం విశేషమని తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఏడాది పాటు ట్రైనింగ్ అందించ డంతో పాటు, ఆ కాలంలోనే సంవత్సరానికి రూ.2,64,000 ప్యాకేజీ ఇవ్వనున్నట్లు వెల్లడించా రు.అదేవిధంగా, ఉద్యోగంతో పాటు ఉన్నత చదువులకు కూడా సంస్థల ద్వారా అవకాశాలు కల్పించబడతా యని తెలిపారు. వచ్చే సంవత్స రాల్లో మరిన్ని ప్రముఖ కంపెనీలను తీసుకురా వడానికి కృషి చేస్తామని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పులివెందుల విద్యార్థులకు నూతన దిశను చూపించిందని, తల్లిదండ్రులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అగ్నిమాపక వారోత్సవాలు

### విద్యార్థులకు అగ్ని భద్రతపై అవగాహన

### అగ్నిమాపక అధికారి శివ రామిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా స్థానిక శ్రీ చైతన్య హైస్కూల్‌లో విద్యార్థులకు అగ్ని భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక అధికారి శివ రామిరెడ్డి మాట్లాడుతూ అగ్ని ప్రమా దాల కారణాలు, నివారణ చర్యలు, మంటలను అదుపులోకి తీసుకురావడానికి అనుసరించాల్సిన విధానాలను విద్యార్థులకు వివరించారు. అనంతరం శ్రీ చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి, పాఠశాల డైరెక్టర్ బి. చైతన్య రెడ్డి ల సమక్షంలో కరపత్రాలు పంపిణీ చేశారు. పై అంతస్తుల్లో ప్రమాదాలు సంభవించినప్పుడు బాధితులను తాడుతో సురక్షితంగా క్రిందికి దించే విధానాన్ని ప్రదర్శించారు. అలాగే ప్రథమ చికిత్సపై అవగాహన కల్పించారు. వేసవి కాలంలో చెరువులు, కుంటల్లో ఈత కొట్టేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. మహిళా ఉపాధ్యాయులకు గ్యాస్ సిలిండర్ వినియోగంలో తీసుకోవాల్సిన భద్రతా చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది వెంకట సుబ్బయ్య, చిన్ను, బీమాంజనేయులు, సంజీవ రెడ్డి, నవీన్‌కుమార్ రెడ్డి, ఆసిఫ్ తదితరులు పాల్గొన్నారు.

## చిద్విలాస్‌కు వినికిడి లోపం

## -రూ.50 వేల పరికరాల అందజేసిన ఎమ్మెల్యే

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండల పరిధిలోని కిరికెర వీవర్స్ కాలనీకి చెందిన చిద్విలాస్ పుట్టుకతో చెవుడు లోపం ఉంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సహకారంతో రూ.50 వేల విలువైన వినికిడి పరికరాలను అందించారు. ఈ పరికరాలను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి డాక్టర్ సురేంద్రబాబు అందజేశారు. గత వారం పట్టణంలోని సెవెన్ స్టార్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ా-4 సమావేశంలో బాలుడి తండ్రి తన కుమారుడి సమస్యను ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి బాలాజీ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన ఆయన, సభా సాక్షిగా వినికిడి యంత్రాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట మేరకు డాక్టర్ సురేంద్రబాబు చేతుల మీదుగా వినికిడి పరికరాలను అందించడం స్థానికంగా ప్రశంసలు అందుకుంది. చిన్నారి చిద్విలాస్‌కు ఇది కొత్త ఆశలను నింపిందని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## పోరుమామిళ్లలో కృష్ణ శారద జూనియర్ ఒకేషనల్ కళాశాల విజయం --డియండయల్ గ్రూప్ విద్యార్థుల ప్రతిభ కిరీటం

ప్రజాభూమి పోరుమామిళ్ళ :

పోరుమామిళ్ల పట్టణంలోని కృష్ణ శారద జూనియర్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు 15 న విడుదలైన ఇంటర్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి జిల్లాలోనే మంచి ఫలితాలను నమోదు చేశారు. విద్యార్థుల కృషి, ఉపాధ్యాయుల మార్గదర్శకత్వం కలిసి ఈ విజయానికి కారణమయ్యాయి. ఈ ఫలితాల్లో భాగంగా 500 మార్కులకు గాను షేక్ రజియా 440 మార్కులు సాధించి అగ్రస్థానంలో నిలవగా, అన్నపురెడ్డి ప్రవీణ్ 437 మార్కులు, రఘాన్సీ రాణి 432 మార్కులు, జాల మేఘన 427 మార్కులు సాధించి కళాశాలకు గర్వకారణంగా నిలిచారు. మొత్తం 82 శాతం ఉత్తీర్ణత నమోదు కావడం విశేషం. ఈ సంద ర్భంగా కళాశాల కరస్పాండెంట్ మరియు మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా మంచి పౌరులుగా ఎదగాలని, క్రమశిక్షణతో కష్టపడి పనిచేస్తే ఏ రంగంలోనైనా విజయాలు సాధించవచ్చని తెలిపారు. పునాది స్థాయిలోనే సరైన విద్య, మార్గదర్శకత్వం అవసరమని, అదే దిశగా కళాశాల కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ విజయానికి ముఖ్య కారణంగా నిలిచిన ఒకేషనల్ డియండయల్ గ్రూప్ ప్రత్యేకతను స్థానికులు విశేషంగా కొనియాడుతున్నారు. ఈ గ్రూప్ చదివే విద్యార్థులకు భవిష్యత్తులో విస్తృత అవకాశాలు లభిస్తాయి. పశుసంవర్ధక రంగంలో ఆధునిక పరిజ్ఞానం, డెయిరీ నిర్వహణ, పాలు ఉత్పత్తి, పశు సంరక్షణ వంటి అంశాల్లో ప్రాక్టికల్ నాలెడ్జ్ అందుతుందని, అదేవిధంగా డియండయల్ గ్రూప్ ద్వారా పశుసంవర్ధక శాఖ, డెయిరీ రంగంలో ఉద్యోగ అవకాశాలు స్వయం ఉపాధి అవకాశాలు (పాలు, పాల ఉత్పత్తులు, పశు పెంపకం),వ్యవసాయానికి అనుబంధంగా ఆదాయం పెంచుకునే మార్గాలు,ప్రభుత్వ పథకాల ద్వారా సబ్సిడీలు, లోన్లు పొందే అవకాశంభవిష్యత్తులో డిప్లొమా, డిగ్రీ కోర్సులకు మార్గంగ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఈ కోర్సు ఎంతో ఉపయోగకరంగా మారుతుందని అన్నారు.చదువు పూర్తయ్యే సరికి ఉద్యోగం లేదా స్వయం ఉపాధి దిశగా ముందుకు వెళ్లే అవకాశం కలగడం ఈ గ్రూప్ ప్రత్యేకతగా నిలుస్తోంది. కళాశాల నిర్వహణ, ఉపాధ్యాయులు అందిస్తున్న నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంపై కూడా దృష్టి పెట్టడం వల్లే ఈ ఫలితాలు సాధ్యమయ్యాయని స్థానికులుఅభిప్రాయపడుతున్నారు. ఈ విజయంతో కృష్ణ శారద జూనియర్ ఒకేషనల్ కళాశాల పోరుమామిళ్ల ప్రాంతంలో మరోసారి తన ప్రతిష్టను నిలబెట్టుకుంది.



# మహిళా సాధికారతకు చారిత్రాత్మక అడుగు - మహిళా రిజర్వేషన్ బిల్లుకు జనసేన మద్దతు

### -పార్లమెంట్‌లో బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్

### -మహిళా సాధికారతకు జనసేన కట్టుబడి ఉందని దాసరి రవిశంకర్ స్పష్టం

ప్రజాభూమి, వేంపల్లె



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లు (నారీ శక్తి వందన్ అధినియం)ను మహిళా సాధికారతకు చారిత్రాత్మక అడుగుగా పులివెందుల నియోజకవర్గ జనసేన పార్టీ నేత దాసరి రవిశంకర్ తెలిపారు. మహిళలకు రాజకీయ రంగంలో మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యను ఆయన స్వాగతించారు. శుక్రవారం జరిగిన పార్లమెంట్ సమావేశంలో జనసేన పార్టీ తరపున కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు తెలిపారని అన్నారు. మహిళా శక్తిని బలోపేతం చేయడంలో ఈ బిల్లు కీలక పాత్ర పోషిస్తుందని ఆయన పేర్కొన్నారు. జనసేన పార్టీ మహిళా సాధికారతకు పూర్తిగా కట్టుబడి ఉందని దాసరి రవిశంకర్ స్పష్టం చేశారు. పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో మహిళల అభివృద్ధి, సమాన అవకాశాలు,రాజకీయ ప్రాతినిధ్యం పెంపొందించేం దుకు జనసేన పార్టీ నిరంతరం కృషి చేస్తోందని ఆయన తెలిపారు.

## ఉచిత కంటి పరీక్ష శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

### -మాజీ కౌన్సిలర్ మూలిమహేశ్వర రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని 32 వ వార్డు బ్రాహ్మణపల్లి గ్రామంలో సురక్ష కంటి ఆసుపత్రి వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని బ్రాహ్మణ పల్లె ప్రజలు పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ కౌన్సిలర్ మూలిమహేశ్వర రెడ్డి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఒక మాట్లాడు తూ బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు బ్రాహ్మణపల్లి గ్రామంలో ఉన్నటు వంటి గవర్నమెం ట్ స్కూల్ నందు కంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా తలనొప్పి ,కంటిచూపు విషయమై ఉచిత క్యాంపు సురక్ష కంటి ఆసుపత్రి వారు క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కావున నియోజకవర్గ, బ్రాహ్మణపల్లి గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆయన తెలిపారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు,ఆరోగ్యశ్రీ కార్డు తప్పనిసరిగా తీసుకొని రావాలన్నారు.

## సామాన్య భక్తులకు 500 రూపాయలు రాహు కేతు పూజలు దూరం చేయవద్దు

### స్థానిక భక్తులకు అంతరాలయ దర్శనం ఏర్పాటు చేయండి....

### ట్రస్టు బోర్డు మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు

ప్రజా భూమి ప్రతినిధి: శ్రీకాళహస్తి టౌన్



దక్షిణ కాశీగా పిలవబడే శ్రీకాళహస్తి దేవస్థానంలో జరిగే 500 రూపాయల రాహు కేతు పూజ టికెట్ ను రద్దు చేయవద్దని ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ అంజూర్ తారక శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఆయన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దక్షిణ కాశీగా పిలవపడే శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంనకు దేశం నలుమూల నుండి సామాన్య భక్తులు ప్రధానంగా 500 రూపాయల రాహు కేతు పూజలు జరుపుకుంటారు. కానీ దురదృష్ట శాతం పాలకమండలి నిర్ణయాల్లో ప్రధానంగా 500 రూపాయల టికెట్ ను రద్దు చేస్తున్నట్లు పాలకమండలి ప్రకటించడం చాలా బాధాకరమని దీనివలన సామాన్య భక్తులు ఇబ్బందులు పడతారని, ధరలు పెరుగుదలను సాకుగా చూపి 500 రూపాయల రాహు కేతు పూజను రద్దు చేయడాని మేము వ్యతిరేకిస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా స్థానిక భక్తులు శ్రీకాళహస్తి స్వామి అమ్మవార్లను దర్శనం చేసుకోవాలంటేనే చాలా ఇబ్బంది పడుతున్నారని, అంతరాలయ దర్శనం కూడా ఏదో ఒక సమయం లో కేటాయించాలని, భక్తులకు ఉపయోగపడే చర్యలు సమర్థిస్తాం, వ్యతిరేకంగా ఉంటే పోరాటం చేస్తామని మాజీ చైర్మన్ తెలియజేశారు.

## కైలసగిరి కాలనీలో మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ఘనంగా సరస్వతి పూజ, వార్షికోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

కైలసగిరి కాలనీలోని మునిసిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో సరస్వతి పూజ మరియు వార్షికోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు వి. హరి నాథ్ ఆధ్వర్యం వహించగా, ఉపాధ్యాయులు ఆశిక, నీలావతి, దిలీప్, లీలావతి, మోహన్ పాల్గొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా క్లాస్ టాపర్స్ మరియు అటెండెన్స్ టాపర్స్‌కు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటపాటలు ఆకట్టుకుని అందరినీ అలరించాయి. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ప్రధానోపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.



# టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు బాలిశెట్టి హరిప్రసాద్‌కు ఘన సన్మానం



ప్రజాభూమి, సిద్ధవటం: తెలుగుదేశం పార్టీ జాతీయ కమిటీలో కీలకమైన జాతీయ ఉపాధ్యక్ష పదవికి నియమితులైన పార్టీ సీనియర్ నాయకులు బాలిశెట్టి హరిప్రసాద్‌ను పార్టీ శ్రేణులు ఘనంగా సత్కరించాయి. శుక్రవారం కడపలోని హరి టవర్స్ లో ఈ సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సిద్దవటం మండలం మాధవరం-1 గ్రామానికి చెందిన టీడీపీ రాజంపేట పార్లమెంటు వాణిజ్య అధికారిక ప్రతినిధి చలపాటి చంద్ర, హరిప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. పార్టీ పట్ల హరిప్రసాద్ చేసిన సేవలను గుర్తిస్తూ అధిష్టానం ఆయనకు ఈ కీలక బాధ్యతలు అప్పగించడం పట్ల చంద్ర హర్షం వ్యక్తం చేశారు. అనంతరం బాలిశెట్టి హరిప్రసాద్‌కు చంద్ర శాలువా కప్పి, పూలమాల వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాధవరం-1 గ్రామానికి చెందిన పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. హరిప్రసాద్ నియామకం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందని, ఆయన నేతృత్వంలో పార్టీ మరింత ముందుకు సాగుతుందని కార్యకర్తలు ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# నేడు, రేపు మల్లేల ఉరుసు మహోత్సవం

### లౌకికత్వానికి ప్రతీకగా మల్లేల ఇమాంబి దర్గా

ప్రజా భూమి తొండూరు:



తొండూరు మండలం మల్లేల గ్రామంలో ప్రసిద్ధి చెందిన హజ్రతే సయ్యదా ఇమాంబి రహమతుల్లాహి అలైహా వారి దర్గాలో వార్షిక ఉరుసు మహోత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. హిందూ--ముస్లింల ఐక్యతకు ప్రతీకగా నిలిచిన ఈ పవిత్ర స్థలంలో ప్రతి సంవత్సరం జరిగే ఈ ఉత్సవాలు ప్రత్యేక ప్రాధాన్యం సంతరించుకున్నాయి. దేశం నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు ఇక్కడికి చేరుకుని ఉరుసు వేడుకల్లో పాల్గొని తమ భక్తిని చాటుకుంటారు. కడప జిల్లాలోని మల్లేల దర్గా అత్యంత ప్రాచుర్యం పొందిన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడ మొక్కులు పెట్టుకుంటే కోరికలు నెరవేరుతాయన్న విశ్వాసంతో భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తుంటారు. గ్రామస్థుల నమ్మకం ప్రకారం, ఇమాంబి మాత అనేక మహిమలు ప్రదర్శించి ప్రజల కష్టాలను తొలగించిన మహనీయురాలు. సుమారు 647 సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు నిరంతరంగా కొనసాగుతున్నాయి. ఈ ఏడాది ఉత్సవాల్లో భాగంగా శనివారం గంధం, మేళా తాళాల నడుమ ఫకీరుల జల్సాలతో గుర్రంపై ఊరేగింపు నిర్వహించనున్నారు. ఆదివారం రాత్రి ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఖవ్వాలి పోటీలు జరగనున్నాయి. ఈ కార్యక్రమాలకు వేలాది మంది హిందూ--ముస్లింలు హాజరుకానున్నారు.

# బస్టాండ్‌లోకి ఆటోల ప్రవేశంతో రద్దీ

### బస్సుల రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ఆర్టీసీ అధికారుల ఆందోళన

### పోలీసులకు వినతి -ఆర్టీసీ కంట్రోలర్లు పెద్దిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



వేంపల్లె ఆర్టీసీ బస్టాండ్‌లోకి ఆటోలు అధికంగా ప్రవేశించడం వల్ల రద్దీ పెరిగి బస్సుల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోందని ఆర్టీసీ అధికారు లు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆర్టీసీ కంట్రోలర్లు పెద్దిరెడ్డి, రాజశేఖర్ రెడ్డి శుక్రవారం స్థానిక పోలీసు స్టేషన్‌లో సీఐ. నరసింహులుకు వినతిపత్రం అందజేశారు. బస్సులు బస్టాండ్‌లోకి చేరుకునే సమయంలో ఆటోలు కూడా వరుసగా లోపలికి వస్తుండడంతో రద్దీ పెరిగి ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని వారు తెలిపారు. ప్రయాణికులను ఎక్కించుకునేందుకు ఆటోలు బస్టాండ్‌లో అడ్డంగా నిలిపి ఉండటంతో బస్సుల రాకపోకలు కొంతసేపు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొన్నారు. ప్రయాణికులు బస్టాండ్ వెలుపలికి వచ్చిన తర్వాత మాత్రమే ఆటోలు ఎక్కించుకోవాలని, బస్టాండ్‌లోకి ఆటోల ప్రవేశాన్ని నియంత్రించాలని ఆర్టీసీ అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే ఆటో డ్రైవర్లపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ విషయంపై స్పందించిన సీఐ. నరసింహులు బస్టాండ్‌లోకి ఆటోలు రాకుండా తగిన చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ సిబ్బందికి హామీ ఇచ్చారు.

# మున్సిపల్ కమిషనర్ ను కలిసిన టిడిపి నాయకులు



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల మున్సిపాలిటీ లో ఇన్చార్జి కమిషనర్ గా ఉన్న మునికుమార్ రెగ్యులర్ కమిషనర్ గా ఉత్తర్వులు రావడంతో అయినా కమిషనర్ గా గురువారం బాధ్యతలు చేపట్టారు. మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన మునికుమార్ ను మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తూగుట్ల రాఘవరెడ్డి, కడప మాజీ జిల్లా కార్యదర్శి వీరభద్ర రెడ్డి, సీనియర్ నాయకుడు బాలాజీ, మైనారిటీ నాయకుడు ఇనయతుల్లా. శుక్రవారం ఆయన చాంబర్లో ఆయనను కలసి దుశాల్వాతో, పూల హారంతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలోని సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆయనను కోరారు.

# అక్రమ మద్యం విక్రయాలపై పోలీసుల దాడి-ఒకరిపై కేసు నమోదు



ప్రజాభూమి, సిద్ధవటం: మండల కేంద్రమైన సిద్ధవటం పరిధిలోని లింగంపల్లి గ్రామంలో అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ముని సుబ్బరాయుడు అనే వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సై హారిక తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం సాయంత్రం అందిన ముందస్తు సమాచారంతో పోలీసులు గ్రామంలో దాడులు నిర్వహించి, నిందితుడి వద్ద నుంచి 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. మండలంలో అక్రమ మద్యం, గంజాయి, జూదం, కోడి పందేల వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఏఎస్ఐ కొండయ్య, కానిస్టేబుల్ రాఘవ తదితరులు పాల్గొన్నారు.

# లిడ్ క్యాప్ భూములను ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారిపై క్రిమినల్ కేసుల నమోదు చేయాలి

ప్రజాభూమి తిరుపతి 17:

తిరుపతి మాదిగ లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ డిమాండ్. తిరుపతి ఆర్డీవో కు వినతిపత్రం అందజేసిన నేతలు. తిరుపతి రూరల్ మండలం దామినేడు లెక్క దాఖలాలో లిడ్ క్యాప్ సంస్థ పేరుపై ఉన్న భూములపై దొంగ పట్టాలు సృష్టించి అక్రమంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని తిరుపతి ఆర్డిఓ కు మాదిగ లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ చైర్మన్ పి సుబ్బయ్య విజ్ఞప్తి చేశారు. శుక్రవారం తిరుపతి ఆర్డిఓ కార్యాలయానికి చైర్మన్ అధ్యక్షతన పరిరక్షణ కమిటీ సభ్యులు చేరుకొని ఈ మేరకు వినతిపత్రం అందజేశారు. ఈనెల 9వ తేదీన ఎస్సీ కమిషన్ చైర్మన్ ను కలిసి లిడ్ క్యాప్ భూ సమస్య పై వినతిపత్రం అందజేయగా జిల్లా కలెక్టర్ సూచన మేరకు తిరుపతి ఆర్డీవో ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పరిరక్షణ కమిటీ అధ్యక్షులు పిఎస్ సుబ్బయ్య మాట్లాడుతూ 71/ఏ 2.80 సెంట్లు, 72/3 ఎ 1.74 సెంట్లు, 72/2 ఏ 1.11 సెంట్లు, 101/3 ఏ 0.83 సెంట్లు, 101/ఏ లో 0.83 సెంట్లు, 101/2 ఏ 2.70 సెంట్లు భూమి ఉందని చెప్పారు. 1973 - 74 వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం చర్మ కారులకు లిడ్ క్యాప్ సంస్థ పేరు పైన




భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. ఇది మాదిగల అభ్యున్నతికి కోసం కేటాయించడం జరిగిందన్నారు. దీని ద్వారా చర్మకారులు తమ వృత్తులను కొనసాగించు కోవడానికి ఆర్థికంగా ఎదగడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. చర్మకారులకు తీరని అన్యాయం చేసేలా కొందరు భూకబ్జా కు బరితెగించడం దారణమని వారిపై కఠన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడపేరు చిట్టబాబు, ఎస్సీ, ఎస్టీ, వి.ఎం.సి పి.వాలముని మాట్లాడుతూ లిడ్ క్యాప్ భూమిలో 2023 వ సంవత్సరం గిరిధర్ మురారి, కంచి కదిరి వేలు కుమారుడు గోవిందరాజులు, మాజీ ఎంపీటీసీ అరుణాచలం కలిసి ఈ లిడ్ క్యాప్ సంస్థ ఆధీనంలో ఉన్న 72/2 ఏ 1.11 సెంట్లు భూమిని నాగమ్మ అనే మహిళకు సంబంధించినదని దొంగ డాక్యుమెంట్లు సృష్టించారని తెలిపారు. ఆ డాక్యుమెంట్ల ఆధారంగా రెవెన్యూ శాఖ, లిడ్ క్యాప్ సంస్థపై కోర్టులో దావాలు వేసి ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ భూమిని కబ్జా చేయాలన్న దురుద్దేశంతో వీరు



దొంగ డాక్యుమెంట్లు సృష్టించి బరితెగించారని పేర్కొన్నారు. గతంలోనూ వీరిపై ప్రభుత్వ, ప్రైవేటు, ఎండోమెంట్ భూములకు సైతం దొంగ డాక్యుమెంట్లు సృష్టించి వాటిని కబ్జా చేసి ప్లాట్లు వేసి అమ్ముకోవడం జరిగిందన్నారు. ఈ విధమైన భూ కబ్జాలకు పాల్పడుతూ కోట్ల రూపాయలు అక్రమంగా సంపాదించిన వీరిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కె.సుధాకర్ బాబు (ఎం.ఎం.జె.ఎస్.), చర్మకారుల సంక్షేమ సంఘం పి.కాటయ్య మాట్లాడుతూ ఏకంగా ప్రభుత్వ భూములకే దొంగ పట్టాలను సృష్టిస్తున్న వీరిని ఉపేక్షిస్తే భవిష్యత్తులో ప్రభుత్వ భూములు అన్నింటి పైన వీరు దొంగ డాక్యుమెంట్లు సృష్టించి అమ్ముకునే అవకాశం ఉందని తెలిపారు. అతి తెలివితో దుర్మార్గంగా దొంగ పట్టాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడుతున్న వీరిని తక్షణం అరెస్టు చేయాలని, క్రిమినల్ కేసులు నమోదు చేయాలని, ఇప్పటి వరకు వీరు దుర్మార్గంగా అక్రమంగా సంపాదించిన ఆస్తులను సైతం స్వాధీనం చేసుకోవాలని కోరారు. లేని పక్షంలో మాదిగ లిడ్ క్యాప్ భూముల పరిరక్షణ కమిటీ పెద్ద ఎత్తున ఉద్యమాలను చేపడుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం నాయకులు కారుమంచి మునిరామయ్య, ఆది జాంభవ కమిటి టి.కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నాయుడుపేట ఎల్ ఏ సాగరం హై స్కూల్లో మధ్యాహ్న భోజన నాణ్యతపై ఆకస్మిక తనిఖీ చేసిన

### -విద్యా కమిటీ చైర్మన్ నెలవల చంద్రశేఖర్

ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట



కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపడుతున్న మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా నాయుడుపేట , ఎల్.ఏ. సాగరం లోని హై స్కూల్‌లో నేడు స్కూల్ విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించడానికి స్కూల్ విద్యా కమిటీ చైర్మన్ నెలవల చంద్రశేఖర్ మరియు ప్రధానోపాధ్యాయులు డాక్టర్ కట్టిన సుబ్రమణ్యం ఆకస్మిక తనిఖీ చేపట్టారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. తనిఖీలో భాగంగా వారు కేవలం వంటశాలను పరిశీలించడమే కాకుండా, విద్యార్థులతో కలిసి భోజన హాల్లో కింద కూర్చుని మధ్యాహ్న భోజనాన్ని భుజించారు. విద్యార్థులకు పెడుతున్న అన్నం, కూర, సాంబారు నాణ్యతను స్వయంగా రుచి చూశారు. భోజనం రుచి, శుభ్రత గురించి వారు విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుబ్రమణ్యం మరియు చైర్మన్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థుల ఆరోగ్యమే మాకు ముఖ్యమని, భోజనం తయారీలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని వంట ఏజెన్సీ సిబ్బందిని హెచ్చరించారు. ప్రతిరోజూ మెనూ ప్రకారం, నాణ్యమైన మరియు రుచికరమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని, పరిశుభ్రతను పాటించాలని వారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

## చంద్రగిరి ఎల్లమ్మ తల్లి దర్శనం - భక్తులకు ప్రత్యేక అవకాశం

ప్రజాభూమి చంద్రగిరి



చంద్రగిరి ప్రాంతంలోని గ్రామదేవతగా ప్రసిద్ధి చెందిన ఎల్లమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో భక్తులకు ప్రత్యేక దర్శన అవకాశాన్ని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. భక్తులారా, మీకు వీలు దొరికిన సమయంలో తప్పక అమ్మవారిని దర్శించుకుని ఆమె కృపాకటాక్షాలు పొందాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ముఖ్యంగా ప్రతి శుక్రవారం ఉదయం 10:30 గంటల నుండి మధ్యాహ్నం 12:59 గంటల వరకు జరిగే ప్రత్యేక కార్యక్రమంలో అమ్మవారికి అభిషేకం నిర్వహించి, ఆ పవిత్ర అభిషేక జలాలను భక్తులపై చల్లే కార్యక్రమం జరుగుతుంది. ఈ అభిషేక జలాలు పవిత్రతకు ప్రతీకగా భావించబడుతూ, మనసులోని నెగెటివ్ ఆలోచనలు, భయాలు, ఆందోళనలు తొలగి ఆత్మశాంతి కలుగుతుందని భక్తులు విశ్వసిస్తున్నారు. అమ్మవారి ఆశీస్సులతో కుటుంబంలో శాంతి, ఆరోగ్యం, ఐశ్వర్యం నెలకొంటాయని స్థానికులు చెబుతున్నారు. చంద్రగిరి ప్రాంత ప్రజల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలిచిన ఎల్లమ్మ తల్లి ఆలయం ఎన్నో సంవత్సరాలుగా భక్తులకు ఆశ్రయంగా ఉంది. ప్రతి సంవత్సరం జరిగే జాతరలు, పూజలు విశేషంగా జరుగుతాయి. అందువల్ల ఈ పవిత్ర అవకాశాన్ని ప్రతి ఒక్కరూ వినియోగించుకుని, కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారిని దర్శించి ఆశీర్వాదాలు పొందాలని ఆలయ కమిటీ సభ్యులు కోరుతున్నారు.

## అంగన్వాడి చిన్నారులకు కావలసిన వసతులు కల్పిస్తాం.

**ఎన్టీఆర్ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు విద్యా సామాగ్రి వంపిణీ..**
**ప్రకాశం కాలనీ వారికి కళ్ళజోళ్ళు వంపిణీ.**

ప్రజాభూమి చెందోడు కోట17:

కోట ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కేంద్రాల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులకు మౌలిక వసతులు కల్పనకు ఎం వి రావు ఫౌండేషన్ కృషి చేస్తుందని ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీల మోహన్ కృష్ణ అన్నారు .శుక్రవారం కోట మండలం చెందోడు పంచాయతీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రం చిన్నారులకు ఎంవి రావు ఫౌండేషన్ అందజేసిన పలకలు, చాపలను విద్యార్థినీ విద్యా ర్థులకు ఎంపీపీ పాఠశాల ప్రధానో పాధ్యాయుడు



కోటేశ్వరరావు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు, అంగన్వాడీ కేంద్రం టీచర్ భారతి మాట్లాడుతూ మా అంగనవాడి సెంటర్స్ కు అవసరమైన విద్య సామాగ్రిని గత 18 సంవత్సరం ల నుంచి ఎం.వి రావు. ఫౌండేషన్ వారు అందచేయటశీ అభినదానియమని ఏది అడిగిన వెంటనే స్పందించి అందిస్తారని వారు అన్నారు. అదేవిధంగాఅదే విధంగా గత రెండు రోజుల క్రితం ప్రకాశం కలనీ లో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేసి ద్రుష్టి లోపం వున్నా వారిని గుర్తించి వారికీ కంటి అద్దాలు పంపిణి చేసారు. ఈ కార్య క్రమం లో ఎం.వి. రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ, సెక్రెటరీ ఎం. విజయలక్ష్మి, ఎంపీపీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు, అంగన్వాడి కేంద్రం ఉపాధ్యాయుని భారతి, పాఠశాల అంగన్వాడి కేంద్రం విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, దృష్టిలోపంతో ఎంపిక కాబడిన మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## 850 కిలోల గంజాయి దహనం - సూళ్లూరుపేట పోలీసుల భారీ ఆపరేషన్

ప్రజా భూమి, సూళ్లూరుపేట17:

సూళ్లూరుపేట, తడ, శ్రీహరికోట పరిధిలో నమోదు అయిన 34 కేసులకు సంబంధించిన భారీ గంజాయి నిల్వలను పోలీసులు నేడు నశింపజేశారు. సుమారు 850 కిలోల గంజాయిని కఠిన భద్రతా ఏర్పాట్ల మధ్య సూళ్లూరుపేట నుండి తిరుపతి ఎస్పీ కార్యాలయానికి సురక్షితంగా తరలించినట్లు సీఐ మురళీకృష్ణ తెలిపారు. అన్ని న్యాయపరమైన ప్రక్రియలు పూర్తి చేసిన అనంతరం అధికారుల సమక్షంలో గంజాయిని దహనం చేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ, అక్రమ మాదకద్రవ్యాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. ఈ దహనం చర్య మాదకద్రవ్యాల




వినియోగాన్ని అరికట్టడంలో కీలక ముందడుగు అని పేర్కొన్నారు. యువతను చెడు అలవాట్ల నుంచి దూరంగా ఉంచడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు ఉన్నతాధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి అక్రమ రవాణాలపై ఉక్కుపాదం కొనసాగుతుందని హెచ్చరించారు. స్థానిక ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండి పోలీసులకు సహకరించాలని కోరారు.

# మెగా ఉచిత వైద్య శిబిరం విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి రేణిగుంట.



కంటి శాస్త్ర చికిత్స పొందిన వారిని పరామర్శించిన బొజ్జల బృందమ్మ, అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేస్తాం - బొజ్జల బృందమ్మ హామీ. మాజీ మంత్రి బొజ్జల రానున్న రోజుల్లో మరింత విస్తృతంగా మెగా వైద్య శిబిరాన్ని కూడా నిర్వహిస్తామని బొజ్జల బృందమ్మ తెలిపారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా కార్యక్రమాలు కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. అనంతరం రేణిగుంట ఎంపీడీవో కార్యాలయం వద్ద అరవింద కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని శస్త్ర చికిత్స పొందిన,వారిని బృందమ్మ, పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ప్రజలకు అందుతున్న వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. తదుపరి బాలబడి పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. వారి అభ్యాసన పరిస్థితులను తెలుసుకుని, విద్యా వాతావరణంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే మంచినీలగుంట పార్కును పరిశీలించి, అక్కడ అవసరమైన సదుపాయాల కల్పనపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముని చంద్రారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ పుష్పనాదం, సుబ్రహ్మణ్యం రెడ్డి, మాభాష,కన్నారెడ్డి, ముచ్చెలిభాస్కర్ రెడ్డి, సింగల్ విండో భాస్కర్రెడ్డి,కిరణ్, మైనారిటీ నాయకుడు,నవాబ్, బాబు, దినేష్ ,సుధాముని, నెల్లూరు సుబ్రహ్మణ్యం, గజేంద్ర, జయ, హామీద తదితరులు పాల్గొన్నారు.





# నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న ప్రజా నాయకుడు ఎమ్మెల్యేకు డాక్టర్ పాశం సునీల్ కు ఘన సన్మానం

### ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన వేము దినకర్ బాబు

ప్రజాభూమి ప్రతినిధి, వాకాడు

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ నియమితులైన నేపథ్యంలో వాకాడు క్రిస్టియన్ కేవీసీ ప్రెసిడెంట్ వేము దినకర్ బాబు , టీడీపీ యువ నాయకుడు బల్లి హర్ష ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. శుక్రవారం గూడూరులోని ఎమ్మెల్యే స్వగృహంలో పాశం సునీల్ కుమార్‌ను కలిసిన దినకర్ బాబు అభినందనలు తెలి ఆయనకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి, పూలమాల వేసి అత్యంత ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దినకర్ బాబు మాట్లాడుతూ, ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నిరంతరం ప్రజల కోసం పడే కష్టాన్ని,



ఆయన నిబద్ధతను గుర్తించి పార్టీ అధిష్టానం ఈ గౌరవప్రదమైన పదవిని అప్పగించిందని హర్షం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి ఆయన చేస్తున్న కృషి అమోఘమని కొనియాడారు. గూడూరు నియోజకవర్గ అభివృద్ధిపై ఎమ్మెల్యేకు ఉన్న చిత్తశుద్ధి కారణంగానే గూడూరు నేడు అభివృద్ధి పథంలో వేగంగా నడుస్తోందని దినకర్ బాబు వివరించారు. డాక్టర్ పాశం సునీల్ కుమార్ మీద నమ్మకంతో ఈ కీలక బాధ్యతను అప్పగించిన తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబు, ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర, ప్రముఖ పారిశ్రామికవేత్త గంగా ప్రసాద్‌లకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ,వారి సంక్షేమం కోసం పనిచేసే సునీల్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని, ఆయన నాయకత్వంలో నియోజకవర్గం మరింత ప్రగతి సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో సునీల్ కుమార్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని, భవిష్యత్తులో ఆయనకు మరిన్ని రాజకీయ గౌరవాలు దక్కాలని వేము దినకర్ బాబు మనస్ఫూర్తిగా కోరుకున్నారు. దినకర్ బాబు వెంట యూవ నాయకులు హర్ష ఉన్నారు.

# ఏప్రిల్ 17 -- బలిదాన్ దివస్ సందర్భంగా అమరవీరుడు తాత్యా తోపేకు ఘన నివాళులు.

ప్రజాభూమి తిరుపతి 17:

(ఆర్టిఐ) ఫైట్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు పి. రవికుమార్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమరంలో అజరామరమైన పాత్ర పోషించిన మహావీరుడు తాత్యా తోపే బలిదాన దినోత్సవం ఈ రోజు. దేశ స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన త్యాగం, ధైర్యం, దేశభక్తి తరతరాలకు ఆదర్శంగా నిలిచాయి. ఛత్రపతి శివాజీ మహారాజ్ వారసత్వాన్ని కొనసాగించిన పేశ్వాల పాలనలో పెరిగిన తాత్యా తోపే, 1857 తొలి స్వాతంత్ర్య సమరంలో ప్రముఖ నాయకుడిగా ఎదిగారు. నానా సాహెబ్ తో కలిసి బ్రిటిష్ పాలనకు గట్టి ఎదురుదెబ్బ ఇచ్చారు. కాన్పూర్, కల్పి, గ్వాలియర్ ప్రాంతాల్లో ఆయన ప్రదర్శించిన సాహసం అపూర్వం. అంతేకాకుండా, ఝాన్సీ రాణి రాణి లక్ష్మీబాయి తో కలిసి గ్వాలియర్ కోటను స్వాధీనం చేసుకోవడం ఆయన సైనిక నైపుణ్యానికి నిదర్శనం. రెండు సంవత్సరాల పాటు నిరంతర పోరాటం కొనసాగిస్తూ, తాత్యా తన ధైర్యాన్ని ఎన్నడూ కోల్పోలేదు. తాత్యా తోపే కేవలం యోధుడే కాకుండా, గొప్ప వ్యూహకర్త కూడా. పరిమిత వనరులతోనే బ్రిటిష్ సేనలను గందరగోళానికి గురిచేసి, ఎన్నో యుద్ధాల్లో విజయాలు సాధించారు. దేశం కోసం తన ప్రాణాలను అర్పించడంలో ఆయన చూపిన త్యాగం అపూర్వం. బ్రిటిష్ వారు ఆయనను దేశద్రోహిగా ముద్ర వేయడానికి ప్రయత్నించినప్పటికీ, తాత్యా ధైర్యంగా ఎదురు నిలబడి "నేను బ్రిటిష్ వారి పౌరుడిని కాదు, దేశద్రోహి ఎలా అవుతాను" అని గర్వంగా ప్రకటించారు. ఇది ఆయన స్వాభిమానం, దేశభక్తిని స్పష్టంగా చూపిస్తుంది. చివరికి 1859 ఏప్రిల్ 17న ఆయనను ఉరి తీశారని చరిత్ర చెబుతున్నా, ఆయన జీవితం, మరణం గురించి ఇంకా అనేక సందేహాలు, చర్చలు కొనసాగుతూనే ఉన్నాయి. అయినప్పటికీ, తాత్యా తోపే చేసిన త్యాగం మాత్రం చిరస్మరణీయం. ఈ సందర్భంగా పి. రవికుమార్ గారు యువతకు పిలుపునిస్తూ -- దేశభక్తి, ధైర్యం, నిబద్ధత వంటి విలువలను తమ జీవితాల్లో ఆచరించాలని సూచించారు. అమరవీరుల త్యాగాలను గుర్తుంచుకుని, సమాజంలో న్యాయం కోసం పోరాడాలని అన్నారు.



# నిర్దేశిత గడువులోనే పద్మావతి చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేయాలి: జేఈవో ఎ. శరత్

ప్రజాభూమి తిరుపతి 17:

తిరుపతిలో నిర్మాణంలో ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానాలు ఆధ్వర్యంలోని శ్రీ పద్మావతీ చిన్నపిల్లల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నూతన భవన నిర్మాణాన్ని నిర్ణయించిన గడువులో పూర్తి చేయాలని జేఈవో (వైద్యం ఒ విద్య) డా. ఎ. శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. శుక్రవారం ఆయన అధికారులతో కలిసి నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఫ్లోర్‌లో ఒక గదిని మోడల్ యూనిట్‌గా అభివృద్ధి చేసి, అందులో ఇంజనీరింగ్, ఎలక్ట్రికల్, ఫైర్ సేఫ్టీ, మెడికల్ ఎక్విప్‌మెంట్ తదితర సదుపాయాలను సమగ్ర ప్రణాళికతో ఏర్పాటు చేయాలని సూచించారు. అన్ని గదుల్లో ఆమోదిత లేఅవుట్‌కు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించడంతో పాటు, పెండింగ్ పనులను సంబంధిత విభాగాలు సమన్వయంతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతి గదిలో రోగి సేవలకు అవసరమైన మెడికల్ మరియు సపోర్ట్ సదుపాయాలు నిర్దిష్ట ప్రమాణాల ప్రకారం ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. అవసరమైతే ప్రముఖ ఆసుపత్రుల్లో అమలులో ఉన్న ఉత్తమ విధానాలపై నివేదికలు సేకరించి అమలు చేయాలని సూచించారు. అనంతరం నూతన భవనంలోని ఆరు అంతస్తుల గదులు, పై అంతస్తులో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం ఆసుపత్రి సమీపంలో అధికారులతో సమావేశమై నిర్మాణ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఈ టి.వి. సత్యనారాయణ, ఆసుపత్రి డైరెక్టర్ డా. ఎన్. శ్రీనాథ్ రెడ్డి, ఎస్.ఈలు మనోహరం, వేంకటేశ్వర్లు, డిఈ సరస్వతి, డిప్యూటీ ఈఈ హర్షవర్ధన్ రెడ్డి తదితర అధికారులు పాల్గొన్నారు.





ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 9
శనివారం 18 ఏప్రిల్ 2026

# గంజాయి, మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం చట్ట రీత్యా నేరం

- విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహణ . . పట్టుబడిన వారి పై పి డి యాక్ట్ నమోదు
- జిల్లాలో పట్టుబడిన 4,100 కేజీల గంజాయి . . కోర్టు అనుమతితో డిస్పోజ్ చేస్తున్నాం :జిల్లా కలెక్టర్
- గంజాయి, మత్తు పదార్థాల వాడకం ద్వారా కలిగే దుష్ప్రభావం, ఆరోగ్య సమస్యల పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం
- ఆధ్యాత్మిక నగరం తిరుపతి . . తిరుపతి లో గంజాయి, మాదక ద్రవ్యాల కు చోటు లేదు : ఎస్ పి ఎల్ సుబ్బారాయుడు

ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.

జిల్లాలో పట్టుబడిన సుమారు 4,100 కేజీల గంజాయిని కోర్టు అనుమతి తో డిస్ పోజ్ చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ పేర్కొన్నారు. రేణిగుంట మండలం తుక్కివాకం వద్ద ఉన్న సాలిడ్ వెస్ట్ మేనేజ్‌మెంట్ సెంటర్‌లో జిల్లా వ్యాప్తంగా వివిధ కేసుల్లో పట్టుబడిన గంజాయిని జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ మరియు జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ల సమక్షంలో చట్టపరమైన విధానాల ద్వారా డిస్ పోజ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గంజాయి పండించడం, రవాణా, వినియోగం పై చాలా కఠినంగా వ్యవహరించేలా అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగానే ఈగల్ సంస్థను ఏర్పాటు చేసి ఐజీ ర్యాంక్ అధికారిని నియమించి ప్రతి జిల్లాలో అనుబంధంగా అధికారులను ఏర్పాటు చేసి గంజాయి మరియు ఇతర డ్రగ్స్ మీద కఠినంగా వ్యవహరించడం జరుగుతున్నదన్నారు. తిరుపతి జిల్లాలో గడిచిన రెండు నుంచి మూడు సంవత్సరాల్లో సీజ్ అయినటువంటి గంజాయిని తూకివాకంలో ఇన్సినరేషన్ పద్ధతి ద్వారా డిస్పోజ్ చేస్తున్నామని, సుమారు 208 కేసుల్లో పట్టుబడిన సుమారు రూ.20 కోట్ల విలువ గల 4,100 కేజీల గంజాయిని కోర్టు నుంచి అనుమతి తీసుకుని డిస్పోజ్ చేస్తున్నామన్నారు. దీని ద్వారా గంజాయి రవాణా, వినియోగించే వారికి గట్టి హెచ్చరిక పంపినట్లవుతుందన్నారు. తిరుపతి పట్టణం బెంగళూరు, చెన్నైకి ఒక ట్రాన్సిట్ పాయింట్‌గా గంజాయి రవాణాలో గుర్తించడం జరిగిందన్నారు. తిరుపతి జిల్లాకు ఎక్కువగా ఏఎస్ఆర్ జిల్లా నుంచి వైజాగ్, కాకినాడ మీదుగా బస్సుల్లో, ఇతర ప్రైవేట్ వాహనాల్లో తిరుపతికి వచ్చి, ఇక్కడి నుంచి చెన్నై, బెంగళూరు మరియు కేరళకు వెళ్లడం గమనించామన్నారు. వాటిని జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో సెర్చ్ పార్టీలను పెట్టి ట్రైన్స్, బస్సులు, లగేజీలను పరిశీలించి చేసి సీజ్ చేయడం జరిగిందన్నారు. పట్టుబడిన గంజాయిని సీజ్ చేయడంతో పాటు లక్ష మంది స్కూల్ మరియు కాలేజ్ 8, 9, 10, ఇంటర్మీడియట్ విద్యార్థులను ఒకే వేదికపైకి తెచ్చి, ఆన్లైన్ ద్వారా గంజాయి వల్ల కలిగే దుష్ప్రభావాల మీద అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఒక వైపు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ మరో వైపు పిడి యాక్ట్ కింద కేసులు పెడుతూ గంజాయి వాడకాన్ని నియంత్రిస్తున్నామన్నారు. రాష్ట్రంలోనే అత్యధికంగా జిల్లాలో సుమారు 15 పీడీ కేసులు (ప్రివెంటివ్ డిటెన్షన్) పెట్టడం జరిగిందన్నారు. గంజాయి మరియు ఇతర డ్రగ్స్ మీద రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల ప్రకారం, భవిష్యత్తులో ఎవరైనా గంజాయి రవాణా చేసినా, నిల్వ చేసినా, సహకరించినా లేదా వినియోగించినా వారిపై కఠినమైన చర్యలు ఉంటాయని తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ అందరికీ జిల్లాలో గత మూడు సంవత్సరాల నుండి సీజ్ చేసిన సుమారు 4 వేల కేజీల గంజాయి కోర్టు అనుమతితో డిస్పోజ్ చేస్తున్నామన్నారు. గంజాయి, మాదక ద్రవ్యాల సరఫరా, వినియోగం అరికట్టడంలో పోలీస్ శాఖ ఎటువంటి అలసత్వం వహించదు. ప్రజలకు అవగాహన కార్యక్రమాల ద్వారా గంజాయి, మత్తు పదార్థాల వాడకం దుష్ప్రభావం, ఆరోగ్య సమస్యల ను ప్రజల్లోకి తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. పట్టుబడిన వారి పై పి డి యాక్ట్ కింద అరెస్ట్ చేయడం జరుగుతుందన్నారు. వివిధ విద్యా సంస్థలు, ఎన్జీవోలు, పోలీస్ శాఖ ద్వారా అవగాహన కల్పిస్తామన్నారు. తిరుపతి ఒక ఆధ్యాత్మిక నగరం, ఎటువంటి గంజాయికి స్థానం లేదని ఆ దిశగా ప్రభుత్వం ఆదేశాల ప్రకారం పని చేయడం జరుగుతోందన్నారు. రానున్న రోజుల్లో ప్రజల్లో మరింత పూర్తిగా అవగాహన కల్పించి, లీగల్ ప్రొసీజర్ ప్రకారం వెళ్తూ గజాయిని పూర్తిగా రూపుమాపడానికి చర్యలు చేపడతామన్నారు. భవిష్యత్తులో గంజాయి, మాదక ద్రవ్యాలను పూర్తిగా నిర్మూలించడానికి ప్రజలు, మీడియా అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి లు, డిఎస్పి లు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.







# నారా, పులివర్తి కుటుంబాలపై అసత్య ఆరోపణ చేస్తే ఊరుకోం - మేకల తిరుమలరెడ్డి

**మీది అవినీతి, అరాచక కుటుంబం- అభివృద్ధి సంక్షేమమే నారా, పులివర్తి కుటుంబాల లక్ష్యం.**

**చెవిరెడ్డి మోహిత్ రెడ్డి పిల్ల బచ్చా : మంత్రి లోకేష్ ను విమర్శించే అర్హత నీకు లేదు.**

**దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలి : చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి టిడిపి నాయకులు సవాల్.**

ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రాపురం

రాష్ట్ర మంత్రి నారా లోకేష్, చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి వెంకట మణి ప్రసాద్ ( నాని) కుటుంబాలపై చంద్రగిరి వైసిపి సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అసత్య అవినీతి ఆరోపణలు చేస్తే ఊరుకోమని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మేకల తిరుమలరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల టిడిపి కార్యాలయంలో టిడిపి నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అవినీతి, అరాచకాలకు కేరాఫ్ అడ్రస్ చెవిరెడ్డి కుటుంబమని విమర్శించారు. మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నాని ప్రజా సంక్షేమము, అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. చంద్రగిరిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక చెవిరెడ్డి మోహిత్ రెడ్డి అసత్య ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు. చెవిరెడ్డి మోహిత్ రెడ్డికి దమ్ముంటే ఆధారాలతో బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరారు. రాజకీయ అనుభవం లేని పిల్ల బచ్చా మోహిత్ రెడ్డికి మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యేలో పులివర్తి నానిలను విమర్శించే అర్హత లేదన్నారు. చంద్రగిరిలో పదేళ్ల చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాలనలో తుడా నిధులు దుర్వినియోగం, లిక్కర్ మాఫియా , భూకబ్జాలు, మట్టి మాఫియాలో అక్రమంగా కోట్లాది రూపాయలు దోచుకున్నారని టిడిపి నాయకులు విమర్శించారు. రాష్ట్రంలో వైసిపి అవినీతి అరాచక పాలనను భరించలేక సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు చిత్తుగా ఓడించినా.... సిగ్గు లేకుండా నిప్పులాంటి మంత్రి నారా లోకేష్, ఎమ్మెల్యే పులివర్తి నానీల కుటుంబాలపై ఆరోపణలు చేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. లిక్కర్ మాఫియాలో నీకు.... నీ తండ్రి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి సంబంధం ఉంది కాబట్టి నీ తండ్రి జైలు పాలయ్యారు,... నువ్వు ముందస్తు బెయిల్ తో తిరుగుతున్నారన్నారు. మీ కుటుంబం అవినీతి అక్రమాలకు పాల్పడలేదని, అక్రమ సంపాదన చేయలేదని ప్రమాణం చేయగలరా అని ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో సింగల్ విండో చైర్మన్ సి జనార్దన్ చౌదరి, మాజీ ఎంపీపీ కేశవుల నాయుడు, కే నరసింహారెడ్డి, లెక్కల మహేష్ నాయుడు, ఢిల్లీ నాథ్ రెడ్డి, సురేంద్ర నాయుడు, సింగల్ విండో డైరెక్టర్ రాకేష్, సుగుణమ్మ, గుర్రం దేవరాజులు రెడ్డి, విజయ్ కుమార్, శేఖర్ నాయుడు, దిలీప్ రాయల్ లు పాల్గొన్నారు.





# గూడూరు పోలీసుల తీరుపై ఎమ్మెల్యే ఆగ్రహం

- శభాష్ ఎమ్మెల్యే అంటున్న గూడూరు ప్రజలు
- గూడూరు జాతీయ రహదారి కి ఎమ్మెల్యే పాశం ఆధ్వర్యంలో బారికేడ్లు తొలగింపు

ప్రజా భూమి ప్రతినిధి, గూడూరు,

ప్రమాదాల నివారణ కోసం గూడూరు సమీపంలోని జాతీయ రహదారిపై చిలుకూరు సర్కిల్ వద్ద సిమెంట్ దిమ్మెలు ఏర్పాటు చేసి పోలీసులు రహదారిని మూసివేశారు. దీంతో గూడూరు కి వచ్చే వాహనాలు తీవ్ర ఇబ్బందులకు గురైనారు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాల్సిన పోలీసులు ఆ దిశగా చర్యలు తీసుకోకుండా రహదారి మూసి వేయడంతో ప్రజల నుండి తీవ్ర నిరసన వ్యక్తం అయింది ఈ విషయం గూడూరు ఎమ్మెల్యే పి సునీల్ కుమార్ దృష్టికి వెళ్లడంతో వెంటనే స్పందించిన ఆయన గూడూరు పోలీసులు తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు జిల్లా ఎస్పీ రజిత వేజెండ్లతో మాట్లాడి జాతీయ రహదారిపై చిలుకూరు సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన సిమెంటు దిమ్మిలను భారీ ఎంత సాయంతో తొలగింప చేశారు. జాతీయ రహదారి నుండి గూడూరుకు రావాలంటే దాదాపు నాలుగు కిలోమీటర్ల దూరం నుండి తిరిగి గూడూరులోకి రావాల్సి ఉంది అలాగే గూడూరు నుండి నాయుడుపేట తిరుపతి మార్గాలకు వెళ్లాలంటే వాహనాలు ఆదిశంకర ఇంజనీరింగ్ కళాశాల వద్ద యూటర్న్ తీసుకుని వెళ్లాల్సి ఉంది ఇది కష్ట సాధ్యం కావడంతో వాహన చోదకులు ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురైనారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడంతో తనకు మాట మాత్రం గానైనా చెప్పకుండా ఇలా రహదారి మూసి వేయడం పట్ల ఆయన పోలీసుల తీరు పట్ల అసహనం వ్యక్తం చేశారు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని జాతీయ రహదారిపై పోలీసుల ఏర్పాటు చేసే సిమెంట్ దిమ్మెలను తొలగించి యధావిధిగా రాకపోకలను పునరుద్ధరించారు దీంతో పట్టణ ప్రజలు శభాష్ ఎమ్మెల్యే అంటూ ప్రస్తుతించారు. కనీసం ప్రజాభిప్రాయాన్ని కూడా పరిగణలోకి తీసుకోకుండా పోలీసులు ఏకపక్ష నిర్ణయంతో తీసుకున్న నిర్ణయాన్ని ప్రతిపక్షాలు సైతం తీవ్ర విమర్శలు చేసింది. గతంలో తాను ప్రతిపక్షంలో ఉన్న సమయంలో గూడూరుకు ఆర్టీసీ బస్సులు రావడం కోసం ధర్నాలు ఆందోళన చేసిన నేపథ్యంలో ప్రస్తుతం పోలీసులు చేసిన అనాలోచితి చెర్రీల వల్ల తాను ప్రజల్లో చులకన భావం ఏర్పడే అవకాశం ఉందని ఇందుకోసం ప్రజల పక్షాన నిలబడి వారికి ఎటువంటి అసౌకర్యం లేకుండా ఉండేందుకు ఈ సిమెంట్ దిమ్మెలను ఎస్పీ సహాయ సహకారాలతో తొలగించడం జరిగిందన్నారు .కాగా ఇక్కడ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు ట్రాఫిక్ కానిస్టేబుల్ నియమించడం గాని ట్రాఫిక్ సిగ్నల్స్ ఏర్పాటు చేసి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరారు అలాగే జీబ్రా లైను వేసి పాదచారులకు కూడా ఎటువంటి ప్రమాదం లేకుండా చర్యలు తీసుకోవాలని ఆయన పోలీసులకు సూచించారు. ప్రస్తుతం ఎమ్మెల్యే తీసుకున్న ఈ చర్యల పట్ల గూడూరు ప్రజలు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. గత నాలుగు రోజులు క్రితం పోలీస్ అధికారులు ప్రజల సమస్యలు పట్టించుకోకుండా, వారికి నచ్చిన నిర్ణయాలతో జాతీయ రహదారి ని మూసివేయడం జరిగింది. అప్పటి నుండి గూడూరు నియోజకవర్గం లోని ప్రజలు, రాష్ట్ర నలు మూలల నుండి బస్సులు, గూడూరు పట్టణం లోకి రావాలి అంటే ఇబ్బంది పడే పరిస్థితి. రెండు రోజులు క్రితం గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ కి కొంతమంది జర్నలిస్ట్ లు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పలు రకాలుగా సమస్య ను పరిష్కారం చేయాల్సిందిగా విన్నవించారు. నెల్లూరు నుండి గూడూరు పట్టణం లోకి రావాలంటే దాదాపుగా నాలుగు కిలోమీటర్లు దూరం తిరుగు కొని రావాలి. స్పందించిన గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం జిల్లా ఎస్పీ అజితా వేజెండ్ల తో మాట్లాడి, ప్రభుత్వపెద్దల సహకారం తో ఈరోజు జాతీయ రహదారి లో పోలీస్ లు ఏర్పాటు చేసిన బారికేడ్లు, రాళ్లు తొలగించేలా చర్యలు తీసుకోవడం జరిగింది. అది గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ చెబితే కచ్చితంగా చేస్తాడు. ప్రజల కోసమే గూడూరు ఎమ్మెల్యే అని అర్థం అవుతుంది. శభాష్ గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ అంటున్న గూడూరుపట్టణ,నియోజకవర్గం ప్రజలు.










# కళాత్తూరులో గ్రామసభలో పాల్గొన్న జనసేన మండల అధ్యక్షులు వి. థామస్

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కళాత్తూరు గ్రామ సచివాలయంలో నిర్వహించిన గ్రామసభలో కేవీబీపురం మండల జనసేన పార్టీ అధ్యక్షులు వి. థామస్ పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "జల సంరక్షణ - 100 రోజుల ప్రత్యేక కార్యాచరణ" కార్యక్రమంపై ఈ గ్రామసభలో చర్చించారు. ఏప్రిల్ 6వ తేదీ నుండి జూలై 14వ తేదీ వరకు జరిగే ఈ కార్యక్రమంలో చేపట్టాల్సిన పనులపై ప్రజలకు అవగాహన కల్పించారు.

చేపట్టే ప్రధాన పనులు: 1. చెరువులు, కుంటలలో పూడికతీత పనులు 2. భూగర్భ జలాల పెంపుదలకు ఇంకుడు గుంతల నిర్మాణం 3. కాలువల పూడికతీత, మరమ్మతులు 4. చెక్‌డ్యామ్‌ల నిర్మాణం, మరమ్మతులు 5. వర్షపు నీటి నిల్వ పెంచి ప్రతి వ్యవసాయ భూమికి సాగునీరు అందించేలా చర్యలు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, నీటి సంరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని వి. థామస్ పిలుపునిచ్చారు. ఈ గ్రామసభలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బంది, జనసైనికులు సందీప్, బాల, విమల్, సింసన్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ బడి అమ్మ ఒడి లాంటిది

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం అన్ని వసతులను కల్పిస్తున్నట్లు అవసరమైన దుస్తులు, పాఠ్య పుస్తకాలు మరియు నోటు పుస్తకాలు, బ్యాగులు, షూస్ ఉచితంగా అందిస్తున్నట్లు, అదేవిధంగా నాణ్యమైన భోజనంతో పాటు పౌష్టికాహార లోపం లేకుండా చూడడానికి వారానికి 5 గుడ్లు, మూడు చిక్కిలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రతి సబ్జెక్టుకు ఒక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ప్రభుత్వంచే నియమించబడినట్లు, విశాలమైన తరగతి గదులు, నూతన టెక్నాలజీ గల ఇంటరాక్టీవ్ ఫ్లాట్ ప్యానల్స్, మరియు ప్రొజెక్టర్లు, ల్యాబ్, లైబ్రరీ తాగునీటి వసతి, మద్రాసు ఐఐటి వారిచే అదనపు తరగతులు, చేతిరాత మెరుగు కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు, ఆడపిల్లల ఆత్మరక్షణకు కరాటే, శారీరకద్రత్వానికి క్రీడలు నందు కూడా శిక్షణను ఇప్పిస్తున్నట్లు తెలిపారు. విశాలమైన క్రీడా మైదానము ఉన్న కెవిబి పురం ఉన్నత పాఠశాలలో విద్యార్థులను చేర్చవలసినదిగా కలత్తూరు హరిజనవాడ మరియు కలతూరు ప్రాథమిక పాఠశాలల విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి వారిని ఒప్పించి కేవీబి పురం ఉన్నత పాఠశాలలో చేర్చుతున్నట్లు ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రవికుమార్ కెవిబి పురం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కూనాటి సురేష్ ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎలుమలై, స్వాతి, ఇతర ఉపాధ్యాయులు విజయభాస్కర్, కృష్ణ, ప్రకాష్, సిఆర్పి సూపర్ మొదలగు వారు పాల్గొన్నారు. తమ ఊరిలోని బడిని ప్రతి ఒక్కరూ రక్షించుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.





# మాజీ వైస్ ఎంపీపీ సుబ్రహ్మణ్యం రాజు మృతదేహానికి వైసీపీ నేతలు ఘన నివాళి

ప్రజాభూమి ప్రతినిధి కేవీబీపురం

కేవీబీపురం మండలం సదాశివ పురం పంచాయతీకి చెందిన సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు రామ్మోహన్ వర్మ చిన్నాయనమాజీ వైస్ ఎంపీపీ గౌనిపురం సుబ్రహ్మణ్యం రాజు (95) మృతి చెందారు. మృతదేహానికి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సత్యవేడు నియోజకవర్గ సమన్వయకర్త నూక తోటి రాజేష్, కే వి బి పురం మండల పార్టీ కన్వీనర్ పార్టీ సీనియర్ నేత హాయ్ గవర్ల కృష్ణయ్య ఎంపీపీ రాయదుర్గం ముని లక్ష్మి నందకుమార్ జడ్పిటిసి మూర్తి మునెమ్మ జిల్లా కార్యదర్శి లాల్బాబ్ యాదవ్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మాధవి రెడ్డి, సాంస్కృతిక విభాగం జిల్లా అధ్యక్షులు శాస్త్రి రాజు, దశరథ రామ్ రెడ్డి మండల పార్టీ ఉపాధ్యక్షులు గిరిబాబు రెడ్డి బిసి సెల్ అధ్యక్షులు హరిబాబు రెడ్డి దయాకర్ నాయుడు దేవల్ల మనీ ఢిల్లీ బాబు మాజీ సర్పంచులు ఎంపీటీసీలు తదితరులు హాజరయ్యారు.



# తిరుచానూరులో మహిళలకు భద్రతపై శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి తిరుచానూరు 17:

తిరుచానూరులోని సింధు సర్కిల్ వద్ద శక్తి టీమ్ ఆధ్వర్యంలో మహిళలు, బాలికల భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలకు చైన్ స్నాచింగ్, లోన్ యాప్స్ మోసాలు, డిజిటల్ అరెస్ట్ మోసాలు, మ్యాట్రిమోనియల్ మోసాలు, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలు వంటి సైబర్ నేరాలపై వివరించారు. అలాగే సైబర్ క్రైమ్‌లకు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్ 1930, అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించే 112 హెల్ప్‌లైన్, శక్తి యాప్ వినియోగం మరియు దాని ప్రయోజనాలపై అవగాహన కల్పించారు. ఇంటివద్ద చిన్న పిల్లలను ఒంటరిగా వదిలి వెళ్లడం వల్ల జరిగే ప్రమాదాలు, బాలలపై జరిగే దుర్వినియోగాలు, ఫోక్సో యాక్ట్ గురించి కూడా వివరించారు. ఉద్యోగ స్థలాల్లో మహిళలపై వేధింపులు, మహిళలపై హింస వంటి అంశాలపై జాగ్రత్తలు సూచించారు. అదేవిధంగా, వేసవికాలంలో పిల్లలు బావులు, చెరువుల వద్ద ఈతకు వెళ్లే సమయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరాన్ని గుర్తుచేశారు. ప్రస్తుత కాలంలో ఆడపిల్లలపై జరుగుతున్న అఘాయిత్యాలను దృష్టిలో ఉంచుకుని తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు, బాలికలు తమ భద్రతపై అప్రమత్తంగా ఉండేలా శక్తి టీమ్ సభ్యులు పలు సూచనలు చేశారు. స్థానిక మహిళలు ఈ కార్యక్రమాన్ని అభినందించారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 10
శనివారం 18 ఏప్రిల్ 2026

# విద్యుత్ తీగలు తెగి.. చెరకు తోట దగ్ధం...



ప్రజాభూమి ప్రతినిధి (పిచ్చాటూరు) కేవీబీపురం
పిచ్చాటూరు మండలం అడవి కోడియం బేడు గ్రామంలో శుక్రవారం విద్యుత్ తీగలు తెగిపడటంతో భారీ ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో గ్రామానికి చెందిన రైతు కేవీ భాస్కర్ నాయుడు కి సంబంధించిన ఒక ఎకరా చెరకు తోట పూర్తిగా కాలి బూడిదైంది. పరిసరాల్లోని పొలాల్లోంచి వెళ్తున్న విద్యుత్ తీగలు శుక్రవారం ఒక్కసారిగా షార్ట్ సర్క్యూట్‌తో తీగలు తెగి భాస్కర్ నాయుడు చెరకు తోటలో పడ్డాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటంతో మంటలు క్షణాల్లో తోటంతా వ్యాపించాయి. స్థానిక రైతులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినప్పటికీ, అప్పటికే ఎకరా తోట పూర్తిగా కాలిపోయింది.

# విమర్శల వార్తలు రాసే జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు ఏమాత్రం సరికాదు



ప్రజా భూమి అమరావతి 17:
ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించ బడతాయి..ఉన్నత న్యాయస్థానం సుప్రీం కోర్ట్. ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వార్తలు రాసిన జర్నలిస్టులపై క్రిమినల్ కేసులు పెట్టటం ఎంత మాత్రమూ సరికాదని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. విమర్శనాత్మక వార్తలు రాసిన సదరు జర్నలిస్టును అరెస్టు చేయకుండా మధ్యంతర రక్షణను దేశ అత్యున్నత న్యాయస్థానం మంజూరు చేసింది.తనపై ప్రభుత్వం నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన జర్నలిస్ట్ అభిషేక్ ఉపాధ్యాయ్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ హృషికేష్ రాయ్, జస్టిస్ ఎస్‌వీఎన్ భట్టితో కూడిన ధర్మాసనం విచారించి ప్రజాస్వామ్య దేశాల్లో అభిప్రాయాలు వ్యక్తపరిచే స్వేచ్ఛను అందరూ గౌరవించాలి.రాజ్యాంగంలోని ఆర్టికల్ 19 (1) (ఏ) ప్రకారం జర్నలిస్టుల హక్కులు రక్షించబడతాయి' అని సుప్రీంకోర్టు పేర్కొన్నది.

## శంఖంపల్లికి చెందిన శ్రావణ్ విద్యుత్ షాక్ తో మృతి..!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
పాకాల మండలం, శంఖంపల్లి గ్రామానికి చెందిన శ్రావణ్ ఎవరు గుర్తు తెలియని వ్యక్తులు అడవి జంతువుల కోసం అమర్చిన విద్యుత్ తీగలు తగిలి దుర్మరణం చెందాడు.అటవీ సమీప ప్రాంతమైన శంఖం పల్లిలో గుర్తు తెలియని వ్యక్తులు వేట కోసం అక్రమంగా విద్యుత్ తీగలను అమర్చారు.గ్రామానికి సమీపంలోని మామిడి తోటలో మంటలు చెలరేగడంతో, వాటిని ఆర్పేందుకు శ్రావణ్ తన స్నేహితుడు కాశీనందంతో కలిసి తోట వద్దకు వెళ్లాడు.తోటలో మంటలను గమనిస్తూ ముందుకు వెళ్తున్న క్రమంలో, వేటగాళ్లు అమర్చిన విద్యుత్ వైర్లు ప్రమాదకరంగా తగిలి శ్రావణ్ అక్కడికక్కడే తీవ్రంగా గాయపడి పడిపోయాడు.ఈ ప్రమాదాన్ని గమనించిన స్నేహితుడు కాశీనందం వెంటనే గ్రామస్తులకు సమాచారం అందించగా, వారు 108 వాహనం ద్వారా శ్రావణ్‌ను పి.కొత్తకోట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ఆసుపత్రికి తరలించే లోపే శ్రావణ్ మృతి చెందినట్లు పరీక్షించిన వైద్యులు నిర్ధారించడంతో గ్రామంలో తీవ్ర విషాదం నెలకొంది.ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, అక్రమంగా విద్యుత్ తీగలు అమర్చిన వారి కోసం దర్యాప్తు ప్రారంభించారు.

## సూళ్లూరుపేట సాయి నగర్‌లో నిర్మాణంలో ఉన్న వెంకయ్య స్వామి ఆలయం ధ్వంసం



ప్రజాభూమి సూళ్లూరుపేట 17:
తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణంలోని సాయి నగర్‌లో స్థానికులు శుక్రవారం వెంకయ్య స్వామి ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. అయితే 24 గంటలు గడవకముందే గుర్తుతెలియని వ్యక్తులు నిర్మాణంలో ఉన్న ఆలయాన్ని ధ్వంసం చేసిన ఘటన కలకలం రేపింది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీయాలనే ఉద్దేశంతో ఈ చర్య జరిగిందని వారు ఆరోపిస్తున్నారు. గుడిని కూల్చిన వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు వద్ద డిమాండ్ చేస్తున్నారు.

# మన సంకల్పం - విద్యాప్రగతి

### నినాదం: ప్రభుత్వ బడికి చలో... చలో!



ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:
"మన సంకల్పం -- విద్యా ప్రగతి" కార్యక్రమంలో భాగంగా, చంద్రగిరి నందు మండల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు మరియు రాములవారి గుడి పాఠశాల ఉపాధ్యాయుల సమక్షంలో ఆర్.వి.జి స్ట్రీట్‌లో అవగాహన మరియు నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా తల్లిదండ్రులు మరియు స్థానిక ప్రజలకు ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు మరియు విద్యా కార్యక్రమాల గురించి వివరంగా



తెలియజేయబడింది. ముఖ్యంగా: "సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర కిట్‌లి ద్వారా విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రి అందజేయబడుతున్నది. తల్లికి వందనం పథకం ద్వారా తల్లిదండ్రుల భాగస్వామ్యాన్ని పెంపొందిస్తున్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంద్వారా పోషకాహార భోజనం అందిస్తున్నారు.మనబడి -- మన భవిష్యత్తు పథకం ద్వారా పాఠశాలలో ఆధునిక వసతులు కల్పిస్తున్నారు.1 నుంచి 5వ తరగతి విద్యార్థులకు జి ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమం ద్వారా పాఠన, లిఖన నైపుణ్యాలను అభివృద్ధి చేస్తున్నారు.3 నుంచి 5వ తరగతి విద్యార్థులకు టి ఏ ఆర్ ఐ కార్యక్రమం ద్వారా నేర్పును మెరుగుపరుస్తున్నారు. ప్రాథమిక తరగతి విద్యార్థులకు లిజాదుపితారలి వంటి సృజనాత్మక కార్యక్రమాల ద్వారా ఆసక్తి కలిగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, ప్రతి విద్యార్థి తప్పనిసరిగా పాఠశాలలో చేరాలని తల్లిదండ్రులను కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతో పాటు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు.స్థానిక ప్రజలు ఈ కార్యక్రమానికి మంచి స్పందన వ్యక్తం చేసి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేందుకు ముందుకు వచ్చారు.

# ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్, డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు, కమిషనర్ ఎన్.మౌర్య

- నగరంలోని ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో తెలిసిపోయేలా ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనిచేస్తుంది: స్థానిక ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు
- స్మార్ట్ సిటీ లో ప్రతిష్టాత్మకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు: జిల్లా కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డా ఎస్.వెంకటేశ్వర్
- ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన కెమెరాల వలన ట్రాఫిక్, క్రైమ్ మేనేజ్మెంట్‌కి ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది : జిల్లా ఎస్పీ
- స్మార్ట్ సిటీ నిధులతో ఎన్.ఈ.సి, కెల్ట్రాన్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు: కమిషనర్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్





ప్రజా భూమి ప్రతినిధి తిరుపతి కలెక్టరేట్.
: స్మార్ట్ సిటీ లో ప్రతిష్టాత్మకంగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. గురువారం కచ్చపి ఆడిటోరియం నందు తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ నిధులతో ఏర్పాటు చేసిన ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ను శుక్రవారం తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, కలెక్టర్, నగరపాలక సంస్థ ప్రత్యేక అధికారి డాక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, కమీషనర్ ఎన్.మౌర్య ప్రారంభించి కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును పరిశీలించారు. స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వంలో నగరంలో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. నగరంలోని ఏ మూల ఏం జరిగినా క్షణాల్లో తెలిసిపోయేలా ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ పనిచేస్తుందని తెలిపారు. ముఖ్యంగా ట్రాఫిక్ ఉల్లంఘన, ఎమర్జెన్సీ, మున్సిపల్ సేవలు, వాహనాల దొంగతనాలు, నెంబర్ ప్లేట్లు లేకుండా తిరిగే వాహనాలు గుర్తించడం వంటి వాటికోసం ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఎంత ఉపయోగపడు



తుందని తెలిపారు. ఈ సెంటర్ నిర్వహణ చక్కగా చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ లో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కమాండ్ కంట్రోల్ సెంటర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. స్మార్ట్ సిటీలైన వైజాగ్, కాకినాడ తరహాలో తిరుపతి నగరంలో సీసీ కెమెరా ఏర్పాటు చేసి ట్రాఫిక్, శానిటేషన్, ఎమర్జెన్సీ వంటి సేవలకు ఉపయోగించడం జరుగుతుందని తెలిపారు. ఒక చోట నుండే నగరంలోని అన్ని ప్రాంతాల్లో జరిగేటువంటి వాటిని ఆపరేట్ చేయడానికి వీలుంటుందని తెలిపారు. నగరంలోని ముఖ్యమైన ప్రాంతాల్లో 360 డిగ్రీల సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సుమారు 120 కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు లో 80 శాతం పనులు పూర్తయ్యాయని, రెండు నెలల్లో పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తిరుపతి నగర ప్రజలకే కాకుండా తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు భద్రత కల్పించడానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. తిరుమలలో ముఖ్యమంత్రి చే ప్రారంభించిన సెంటర్ తో అనుసంధానం చేస్తే స్థానిక ఆలయాలతో పాటు తిరుమల లో జరిగే ఉత్సవాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చునని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల నుండి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవచ్చునని తెలిపారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏర్పాటు చేసిన కెమెరాల వలన ట్రాఫిక్ మేనేజ్మెంట్, క్రైమ్ మేనేజ్మెంట్ చేయడానికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లఘించిన వారికి పోలీస్ లేకున్నా ఆన్లైన్ ద్వారా జరిమానాలు విధించడం జరుగు తుందని తెలిపారు. తిరుపతి, తిరుమల లో జరిగే ఉత్సవాల్లో భక్తులను కంట్రోల్ చేయవచ్చునని తెలిపారు. తిరుపతి కి వచ్చినప్పటి నుండి వెళ్లేవరకూ ప్రతి వ్యక్తి కదలికలు గుర్తించేందుకు, ప్రకృతి వైపరీత్యాల వలన వచ్చే ఇబ్బందులు ఎదుర్కొనేందుకు ఈ సెంటర్ ఎంతో ఉపయోగ పడుతుందని తెలిపారు. మునిసిపల్, పోలీస్, రెవిన్యూ విభాగాలు కలసి మెరుగైన సేవలు అందిస్తామని తెలిపారు. కమిషనర్, స్మార్ట్ సిటీ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ.. స్మార్ట్ సిటీ నిధులతో ఎన్.ఈ.సి, కెల్ట్రాన్ సంస్థ ఆధ్వర్యంలో ఇంటిగ్రెటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని తెలిపారు. 120 కోట్లతో నగరంలోని 135 ప్రదేశాల్లో 400 సిసి కెమెరాలని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సెంటర్ ద్వారా ట్రాఫిక్ నియంత్రణ తో పాటు నగరంలో పారిశుధ్యం మెరుగ్గా చేపట్టడం, బ్లాక్ స్పాట్స్ గుర్తించడం, కాలువల్లో, ఎక్కడ పడితే అక్కడ చెత్త వేసే వాళ్ళని, భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా జూ పార్క్ మార్గంలో చెత్త వేయడం వలన చిరుత వంటివి వస్తున్నాయని తెలిపారు. జూ పార్క్ నుండి చెర్లోపల్లి వరకు ఎవరైనా చెత్త, భవన నిర్మాణ వ్యర్థాలను వేసే వారిని గుర్తించి జరిమానాలు విధించేందుకు 9 పి.టి.జడ్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో హస్తకళల శాఖ చైర్మన్ డాక్టర్ హరిప్రసాద్, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, మాజీ డిప్యూటీ మేయర్ ఆర్.సి. మునికృష్ణ, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజనీర్ శ్యాంసుందర్, స్మార్ట్ సిటీ జి.ఎం.చంద్రమౌళి, ఈ.ఈ.రవి, ఎన్.ఈ.సి., కెల్ట్రాన్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# రుయా వైద్యుల అద్భుతం

- ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి అరుదైన శస్త్రచికిత్స.
- ఏలూరు జిల్లాకు చెందిన రోగికి పునర్జన్మ ప్రసాదించిన వైద్య బృందం.
- రాష్ట్రవ్యాప్తంగా పలు ఆసుపత్రులు తిరిగినా దక్కని ఫలితం.. రుయాలో సఫలం





ప్రజా భూమి తిరుపతి 17:
తిరుపతి ఎస్వీ వైద్య కళాశాల అనుబంధ రుయా ఆసుపత్రి వైద్యులు మరో ఘనత సాధించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్న ఒక రోగికి అరుదైన శస్త్రచికిత్స నిర్వహించి, కడుపులో పెరిగిన 10 కిలోల భారీ ప్లీహాన్ని విజయవంతంగా తొలగించారు.ఏలూరు జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన సుబ్బారావు (45) గత రెండేళ్లుగా తీవ్రమైన కడుపునొప్పి, కడుపులో గడ్డ మరియు రక్తహీనతతో బాధపడుతున్నారు. రాష్ట్రంలోని అనేక కార్పొరేట్ ఆసుపత్రులు తిరిగినా, ఆయన ఆరోగ్య పరిస్థితి క్లిష్టంగా ఉందని, ఆపరేషన్ చేయడం ప్రమాదకరమని అక్కడి వైద్యులు తేల్చిచెప్పారు. చివరగా ఆశావహ దృక్పథంతో బాధితుడు తిరుపతి రుయా ఆసుపత్రిని ఆశ్రయించారు.జనరల్ సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్ సి. శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో రోగిని అడ్మిట్ చేసుకొని పరీక్షించగా, ఆయన కడుపులో ప్లీహం విపరీతంగా పెరిగిపోయిందని గుర్తించారు. ఆ సమయంలో రోగికి హిమోగ్లోబిన్ కేవలం 4.5జి /డీల్ మాత్రమే ఉంది.ప్లేట్లెట్లు అత్యంత ప్రమాదకర స్థాయిలో 9,000 కు పడిపోయాయి. వైద్యులు అనేక ప్యాకెట్ల రక్తం, ప్లేట్లెట్లు ఎక్కించినా పరిస్థితిలో పెద్దగా మార్పు రాకపోవడంతో, ప్రాణాలను పణంగా పెట్టి అయినా ఆపరేషన్ చేసి ప్లీహాన్ని తొలగించాలని నిర్ణయించారు.అత్యంత జాగ్రత్తగా నిర్వహించిన ఈ శస్త్రచికిత్సలో రోగి కడుపు నుండి ఏకంగా 10 కిలోల బరువున్న ప్లీహాన్ని వైద్యులు వెలికితీశారు. ప్రస్తుతం రోగి కోలుకొని ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు వెల్లడించారు. తన ప్రాణాలు కాపాడిన డాక్టర్లకు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి బాధితుడు సుబ్బారావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ అరుదైన ఆపరేషన్‌లో డాక్టర్ సి. శ్రీకాంత్ రెడ్డి, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కే. కిరణ్మయి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ జి. కవిత. ప్రొఫెసర్ డాక్టర్ టి. పద్మ, అసోసియేట్ డాక్టర్ బి. విజయభాస్కర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సి. వెంకటరమణయ్య పాల్గొన్నారు ఈ బృందాన్ని సహకరించిన బ్లడ్ బ్యాంక్ సిబ్బందిని రుయా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ బి. మనోహర్ ఘనంగా అభినందించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఇలాంటి క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతం కావడం పట్ల సర్వత్రా ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి.

# కొత్త శానంభట్ల గ్రామ పంచాయతీలో 'రీ-సర్వే' ప్రాజెక్టుపై గ్రామసభ నిర్వహణ..!

- ముఖ్య అతిథిగా హాజరై భూ యజమానులకు రీ-సర్వే ప్రయోజనాలపై అవగాహన కల్పించిన తాసిల్దార్ అమరేశ్వరి.
- గ్రామ సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకెళ్లిన స్థానికులు; త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ.
- రీ-సర్వే ద్వారా భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్పష్టం చేసిన రెవెన్యూ యంత్రాంగం.



ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రీ-సర్వే ప్రాజెక్టులో భాగంగా చంద్రగిరి మండలం, కొత్త శానంభట్ల గ్రామ పంచాయతీలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అధికారి మరియు చంద్రగిరి తాసిల్దార్ అమరేశ్వరి విచ్చేశారు. గ్రామ సెక్రెటరీ హరిత, యూనిట్ ఇంచార్జీ తులసేశ్వర రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం చేతికి అందించి ఘనంగా స్వాగతం పలికారు. వీరితో పాటు పార్టీ నాయకులు మరియు స్థానికులు తాసిల్దార్ కు సాదర స్వాగతం పలికారు. గ్రామ పంచాయతీ పరిధిలోని వినాయక స్వామి గుడి వద్ద ఉన్న రచ్చబండ వద్ద తాసిల్దార్ గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. అక్కడ వేచి ఉన్న రైతులతో, వృద్ధులతో వారి భూములకు సంబంధించిన రికార్డుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. స్థానికులు తమ గ్రామ పరిధిలోని పలు సమస్యలను తాసిల్దార్ దృష్టికి తీసుకురాగా, ఆమె సానుకూలంగా స్పందించారు. అనంతరం తాసిల్దార్ అమరేశ్వరి రీ-సర్వే ప్రాజెక్టు గురించి కీలక విషయాలను వెల్లడించారు. రీ-సర్వే వల్ల భూ యజమానులకు కలిగే లాభాలను, రికార్డులలో తప్పు ఒప్పులను ఏ విధంగా సరిచేసుకోవాలి అనే అంశాలపై అవగాహన కల్పించారు. సర్వే పూర్తయిన తర్వాత ప్రతి భూమికి ఒక స్పష్టమైన సరిహద్దు మరియు డిజిటల్ రికార్డు లభిస్తుందని, దీనివల్ల భవిష్యత్తులో భూ వివాదాలు తలెత్తవని స్పష్టం చేశారు. రైతులు తమ వద్ద ఉన్న భూమి పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్త శానంభట్ల యూనిట్ ఇంచార్జీ తులసేశ్వర రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు దేవేంద్ర రెడ్డి, బిజెపి నాయకుడు వెంకటముని, మండల సర్వేయర్ సురేష్, విఆర్ఓ శివ కుమార్, విలేజ్ సర్వేయర్ మహేష్, వీఆర్ఏ మధు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు, నాయకులు కలిసి గ్రామసభను విజయవంతం చేశారు.

# చిగురువాడ అకాడ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌పై ఆరోపణలు

## - అనుమతులు, నిబంధనలపై విచారణ కోరిన విద్యార్థి సంఘాలు




ప్రజాభూమి తిరుపతి రూరల్ 17:
చిగురువాడలో ఉన్న అకాడ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ పై పలు ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో, సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టాలని విద్యార్థి సంఘాలు, మీడియా ప్రతినిధులు డిమాండ్ చేశారు. సమాచారం మేరకు, పాఠశాలలో అనధికారికంగా మధ్యాహ్నం తర్వాత కూడా తరగతులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలపై విద్యార్థి సంఘ నాయకులు పాఠశాలకు వెళ్లి వివరణ కోరారు. అనంతరం ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో ప్రచారంలోకి వచ్చింది.ఈ నేపథ్యంలో మీడియా ప్రతినిధులు పాఠశాల వద్దకు వెళ్లి వివరణ కోరగా, పాఠశాల యాజమాన్యం తరపున డైరెక్టర్ వివేక్ దురుసుగా, నిర్లక్ష్యంగా స్పందించినట్లు ఆరోపణలు ఉన్నాయి. "విద్యార్థి సంఘాలు వచ్చి డబ్బులు అడిగారు, మేము ఇవ్వలేదని చెప్పాము. ఇప్పుడు మీరు ఎందుకు వచ్చారు? మీకు నచ్చినట్లు చేసుకోండి" అంటూ మీడియా ప్రతినిధులపై అనుచితంగా మాట్లాడినట్లు తెలిపారు. అదేవిధంగా, పాఠశాలకు అనుబంధంగా హాస్టల్ నిర్వహణ జరుగుతున్నప్పటికీ, ఆ హాస్టల్‌కు అవసరమైన అనుమతులు ఉన్నాయా అనే అంశంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అమలులో ఉన్న ఒకపూట బడి పథకానికి విరుద్ధంగా నిబంధనలు పాటించకుండా వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి.ఈ ఘటనపై విద్యార్థి సంఘాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, పాఠశాలకు ఉన్న అనుమతులు, హాస్టల్ నిర్వహణ, నిబంధనల అమలు వంటి అంశాలపై సమగ్ర విచారణ జరిపి నిజానిజాలు వెలికి తీయాలని డిమాండ్ చేశాయి.ప్రభుత్వ విద్యాశాఖ ఉన్నతాధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు మరియు మీడియా ప్రతినిధులు కోరుతున్నారు.

# భక్తులు మెచ్చేలా పెంచలకోన బ్రహ్మోత్సవాలు, భక్తులకు అన్ని సౌకర్యాలు - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ







ప్రజా భూమి ప్రతినిధి వెంకటగిరి.

ప్రముఖ పుణ్యక్షేత్రం పెంచలకోనలో జరిగే పెనుశిల లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాలను ఈసారి అంగరంగ వైభవంగా భక్తులు మెచ్చేలా నిర్వహించేందుకు ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేపట్టిందని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ . స్పష్టంచేశారు. ఈ మేరకు ఈనెల 27 నుంచి మే 3వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగుతున్నట్లు ఆయన వెల్లడించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి .తో కలిసి వెంకటగిరి శాసనసభ్యుడు కురుగొండ్ల రామకృష్ణ . సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసి ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎమ్మెల్యే రామకృష్ణ కోరారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ముఖ్యంగా మహిళలకు ఉచిత ప్రయాణం కల్పిస్తున్న స్త్రీశక్తి పథకం కారణంగా ఈసారి మహిళా భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగే అవకాశముందని పేర్కొన్నారు. అందుకు అనుగుణంగా ఆర్టీసీ అధికారులు అదనపు బస్సులను నడపాలని సూచించారు. విద్యుత్, పోలీస్, ఫైర్, వైద్య, ఆర్‌అండ్‌బి, మున్సిపల్, పంచాయతీ శాఖలు సమన్వయంతో పని చేసి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. హనుమంతుని సేవ, గరుడ సేవ, కళ్యాణోత్సవం వంటి ప్రధాన రోజుల్లో భక్తులకు ఉచితంగా లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చొరవతో బ్రహ్మోత్సవాలను రాష్ట్ర పండుగగా ప్రకటించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని ఎమ్మెల్యే వెల్లడించారు. ఫెస్టివల్ కమిటీని నియమించి బాధ్యతలను అప్పగించినట్లు చెప్పారు. కమిటీ సభ్యులు అంకితభావంతో పనిచేయాలని కోరారు. ఈసారి పెంచలకోన బ్రహ్మోత్సవాలను మంత్రి ఆనం రామనారాయణరెడ్డి .సహకారంతో కన్నుల పండువగా నిర్వహించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే రామకృష్ణ గారు పేర్కొన్నారు. కాగా ఎమ్మెల్యే అంతకుముందు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి .కి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు.

## వివాహిత ఒంటరి మహిళ పై దారుణ లైంగిక దాడి -- డీఎస్పీ నరసింహమూర్తి ఆదేశాలతో నాలుగు ప్రత్యేక బృందాల గాలింపు చర్యలు ముమ్మరం




ప్రజా భూమి ప్రతినిధి బుచ్చినాయుడు కండ్రిగ,

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని ఆర్. అనంతపురం గ్రామానికి చెందిన ఓ వివాహిత మహిళపై జరిగిన దారుణ లైంగిక దాడి ఘటన స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టించింది. మహిళల భద్రతపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల కథనం మేరకు, బాధిత మహిళ శ్రీ సిటీ లోని ఓ పరిశ్రమలో పనిచేస్తూ తన విధులు ముగించుకుని బుచ్చినాయుడు కండ్రిగలో బస్సుదిగి అక్కడి నుంచి గురువారం రాత్రి 8:30 గంటల సమయంలో తన స్వగ్రామమైన ఆర్. అనంతపురం వైపు వెళ్తుండగా, మార్గమధ్యంలోని పెద్దపాలేడు ఆర్చ్ సమీపంలో బుచ్చినాయుడు కండ్రిగ కు సంబంధించిన ఓ గుర్తుతెలియని వ్యక్తి ఆమెను వెంబడించాడు. అనంతరం చెరువు పొదల్లోకి బలవంతంగా లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డాడు. దాడి అనంతరం నిందితుడు అక్కడి నుంచి పరారయ్యాడు. బాధిత మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వడంతో పోలీసులు వెంటనే స్పందించి ఘటన స్థలానికి చేరుకుని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఈ ఘటనపై డీఎస్పీ నర్సింహమూర్తి ఆదేశాల మేరకు, సిఐ తిమ్మయ్య పర్యవేక్షణలో బి.ఎన్. కండ్రిగ సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, ఆధ్వర్యంలో నాలుగు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. నిందితుడి కోసం పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. క్లూజ్ టీం రంగంలోకి దిగి ఘటన స్థలానికి చేరుకుని ప్రాథమిక దర్యాప్తు చేపడుతున్నారు. సీసీటీవీ ఫుటేజ్, స్థానిక సమాచారం ఆధారంగా పోలీసులు కీలక వివరాలు సేకరిస్తున్నారు. నిందితుడిని త్వరలోనే పట్టుకుంటామని పోలీసులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, రాత్రి వేళల్లో ప్రత్యేక పహారా ఏర్పాటు చేసినట్టు అధికారులు తెలిపారు. ఈ ఘటనతో స్థానిక ప్రజల్లో భయాందోళనలు నెలకొన్నాయి. మహిళలు అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద వ్యక్తులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు

## ఆకస్మిక మృతి చెందిన సాయి నాగరాజు రెడ్డి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన :మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి టౌన్

శ్రీకాళహస్తి పట్టణం, బదురుపేట నాగాలమ్మ గుడి వద్ద నివాసం ఉంటున్న సాయి నాగరాజు రెడ్డి ఆకస్మిక మృతి చెందారు.కావున నేడు వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి . ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసి ధైర్యంగా ఉండాలని భరోసా ఇచ్చారు. నివాళులర్పించిన వారిలో శ్రీకాళహస్తి దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, పగడాల రాజు,బుల్లెట్ జైశ్యామ్ రాయల్,పంతులు, వెంకటరమణ, శివారెడ్డి, కుమార్ రెడ్డి, నాగమ్మ, సురేష్ రెడ్డి, హరి కృష్ణ, కిషోర్, చిన్న,మున్నా రాయల్,పఠాన్ ఫరీద్,గోరా, మహబూబ్ బాషా,ఆరీఫ్,గుణ,అస్లాం, బాబు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రకృతి విపత్తుల సమయంలో తమను తాము ఎలా రక్షించుకోవాలో అవగాహన సదస్సు



ప్రజా భూమి ప్రతినిధి శ్రీకాళహస్తి రూరల్.

శ్రీకాళహస్తి రూరల్ మండలం వేలంపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వెంకటగిరి బెటాలియన్ ఎస్ డి ఆర్ ఎఫ్ నైన్త్ బెటాలియన్ బృందం వారిచే విద్యార్థులకు ప్రకృతి విపత్తులు ఏర్పడినప్పుడు తమను ఎలా రక్షించుకోవాలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తీవ్రమైన తుఫానులు వరదలు తీవ్రమైన ఎండలు వడగాలులు వచ్చినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఎలా ప్రకృతి విపత్తుల నుండి తమను రక్షించుకోవాలో ప్రమాదాల బారిన పడకుండా ఏమి చేయాలో ఏం చేయకూడదు అవగాహన కార్యక్రమం విద్యార్థులకు గ్రామస్తులకు చక్కగా చేసి చూపించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రేణుక ఉపాధ్యాయులు గ్రామస్తులు ఎస్ డి ఆర్ ఎఫ్ 9వ బెటాలియన్ బృందం వారు పాల్గొని అవగాహన కలిగించారు ఈ కార్యక్రమం విద్యార్థులను ఆకట్టుకుంది కమాండెంట్ సాయి ప్రసాద్ .అసిస్టెంట్ కమాండెంటెడ్ ఆనంద్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించబడింది.



## సమానత్వానికి ప్రతీకగా పోలీస్ స్టేషన్కు అంబేద్కర్ చిత్రపటం



ప్రజా భూమి ప్రతి నిధి బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్. కండ్రిగ మండలంలోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు అంబేద్కర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటాన్ని బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ హరిప్రసాద్ చిత్రపటాన్ని స్వీకరించి మాట్లాడుతూ, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ ఆశయాలు ప్రతి ఒక్కరికీ సమన్యాయం కల్పించడమేనని పేర్కొన్నారు. అందరికీ న్యాయం జరిగేలా పోలీసు శాఖ తన విధులను నిబద్ధతతో నిర్వహిస్తుందని తెలిపారు. అంబేద్కర్ ఫౌండేషన్ తరపున గత కొంతకాలంగా మండలంలో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడుగు, బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి తమవంతు సహాయం అందిస్తూ, పేద విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్నారని చెప్పారు. విద్యను ప్రోత్సహించడమే తమ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ సభ్యులు వెల్లడించారు. ఫౌండర్ సిద్దేశ్వర్ మాట్లాడుతూ, "అంబేద్కర్ ఫౌండేషన్ ఎల్లప్పుడూ సమాజ సేవకు కట్టుబడి ఉంటుంది. అందరికీ సమాన అవకాశాలు కల్పించడం, అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం మా ధ్యేయం" అని అన్నారు. ఈ కార్యక్రమంలో బి. పరంధామయ్య, జి. చంద్ర, కే. వెంకటేష్, కే. శివ, టీ. చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## హత్య కేసులో నిందితుడు అరెస్ట్




ప్రజా భూమి తిరుపతి 17:

ఈనెల15 న రాత్రి దుర్గ సముద్రం పంచాయతీ ఆడపరెడ్డిపల్లి లో హత్య జరిగిన విషయం తెలిసిందే. అమర్నా థరెడ్డిని అతి దారుణంగా హత్య చేసిన రాహుల్ రెడ్డి.అమర్ రెడ్డి బంధువుల ఫిర్యాదు మేరకు క్రైమ్ నెంబర్: 149/2026 హత్య కేసు నమోదు చేసిన తిరుపతి రూరల్ పోలీసులు. అమర్నాథ్ రెడ్డి ఇంటి ముందు ఉన్న రెండు అడుగుల స్థల విషయంతో నే రాహుల్ రెడ్డి కుటుంబం మధ్య గొడవలు.అమర్నాథ్ రెడ్డి ఒంటరిగా తన మిద్దెపై క్రికెట్ చూస్తుండగా కత్తితో దారుణంగా దాడి చేసి హత్య చేసిన రాహుల్ రెడ్డి.రాహుల్ రెడ్డినీ అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు తిరుపతి రూరల్ సీఐ మద్దయ్య ఆచారీ తెలిపారు.

## వీధి కుక్కల నియంత్రణ, సంరక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నాం -కమిషనర్ ఎన్.మౌర్య




ప్రజాభూమి తిరుపతి 17:

నగరంలో వీధికుక్కల నియంత్రణ, సంరక్షణకు అన్ని చర్యలు చేపడుతున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. నగరంలో కుక్కలు పట్టేందుకు నూతనంగా తెచ్చిన వాహనాన్ని శుక్రవారం కమిషనర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని వీధింకుక్కలను పట్టేందుకు సుమారు 13లక్షల రూపాయలతో ప్రత్యేక వాహన తెప్పించామని తెలిపారు. ఈ వాహనం ద్వారా వీధి కుక్కలను సురక్షితంగా పట్టుకుని, వాటికి స్టేరిలైజేషన్, టీకాల కార్యక్రమాలను నిర్వహించేందుకు ఉపయోగిస్తామని తెలిపారు. ఈ వాహనంలో ఒక డ్రైవర్, నలుగురు సిబ్బంది ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల భద్రత ను పెంపొందిచడంతో పాటు జంతు సంక్షేమాన్ని కూడా కాపాడడం లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, వెటర్నరీ ఆఫీసర్ గుణ శేఖర్, డి.ఈ.రమణ, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య, ఉన్నారు.

## కాపర్ దొంగల అరెస్టు, కోర్టుకు తరలింపు

ప్రజా భూమి ప్రతినిధి సత్యవేడు.



తిరుపతి జిల్లా శ్రీ సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోగల అంబర్ కంపెనీప్లంట్ 2 లో ఈనెల 14వ తేదీ మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో కంపెనీ 1500 కేజీ కాపర్ చోరీ జరిగిందని ఈ చోరీకి కంపెనీలో పనిచేసే పోర్క్ లిఫ్ట్ ఆపరేటర్ గా పనిచేస్తున్న చిరంజీవి మరియు గజేంద్రుడు అను వారు దొంగిలిచ్చారని అంబర్ కంపెనీ సెక్యూరిటీ ఆఫీసర్ అయిన పి. మర్రయ్య ఇచ్చిన ఫిర్యాదు పై శ్రీ సిటీ పోలీస్ వారు కేసు నమోదు చేసి శ్రీ సిటీ డిప్యూటీ సూపరింటెండెంట్ అఫ్ పోలీస్, బి వి .శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, శ్రీనివాసులు ఆధ్వరంలో ఎస్సై .సుధీర్ కుమార్ రెడ్డి మరియు సిబ్బంది కుడుముల చిరంజీవి, వయసు 27 సంవత్సరాలు, తండ్రి కె అల్లా స్వామి, రాజుగుంట గ్రామం, సత్యవేడు మండలం మరియు అరగం గజేంద్రుడు, వయసు 32 సంవత్సరాలు, తండ్రి దశరధయ్య, కోటమిట్ట, సత్యవేడు టౌన్ అనువార్లను అరెస్టు చేసి వారు వద్ద నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకుని రిమాండ్ నిమిత్తం సత్యవేడు జడ్జ్ వారి వద్ద హాజరుపరచగా వారికి సత్యవేడు జడ్జ్ 14 రోజులు రిమాండ్ విధించినారు.

## అగ్నిప్రమాదాల నివారణపై అందరికీ అవగాహన ఉండాలి

### -అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

సమాజంలో ఉన్న వారందరూ అగ్ని ప్రమాదాల నివారణ పై అవగాహన కలిగి ఉండాలని స్థానిక అగ్నిమాపక కేంద్రం అధికారి ప్రభాకర్ పేర్కొన్నారు. జాతీయ అగ్నిమాపక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన, అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని బాలయేసు జూనియర్, డిగ్రీ కళాశాలల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కల్పించారు.అగ్ని ప్రమాదాలు ఎలా జరుగుతాయి, వాటిని ఎలా నివారించాలి, డిజాస్టర్ జరిగినప్పుడు, వరదలు వచ్చినప్పుడు, వాటిని ఎలా ఎదుర్కోవాలి అన్న అంశాలపై అగ్నిమాపక యంత్రంలో ఉన్న పరికరాల ద్వారా ప్రయోగాత్మకంగా వివరించారు. అలాగే అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు లిఫ్ట్ వాడకూడదని, మెట్లు మార్గమని రావాలని సూచించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదాలు జరిగితే వెంటనే సమీపంలో ఉన్న అగ్నిమాపక కేంద్రాలకు సమాచారం అందించాలన్నారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై , కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ప్రతాప్ రెడ్డి, కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్.ఎం.యు.ఏ విజయానికి అందరూ కృషి చేయాలి



ప్రజాభూమి, హిందూపురం టౌన్

త్వరలో జరిగే ఆర్టీసీ యూనియన్ గుర్తింపు ఎన్నికల్లో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ విజయానికి కార్మికులందరూ ఐకమత్యంతో కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం డిపో కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆర్.అండ్.బి. అతిథి గృహ ఆవరణలో యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రీజినల్ నాయకులు మాట్లాడుతూ, రాబోయే ఎన్నికలకు అందరూ సంసిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అభ్యర్థి ఎవరైనా నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని, ఎన్నికల శంఖారావం పూరించారు. డిపోలో మహిళా ఉద్యోగులు ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించి డిపో మేనేజర్ కి వినతిపత్రం ఇవ్వాలని, హైదరాబాద్ సర్వీసుకు ఉన్న లింకును తొలగించాలని, చెక్ పోస్ట్ రోడ్డు లో మహిళా కండక్టర్లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, హిందూపురం డిపో నందు బస్సుల సంఖ్యను పెంచాలని, ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా కొత్త రూట్లను ప్రవేశపెట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జోనల్ కార్యదర్శి ఎం. చెన్నారెడ్డి, రీజినల్ అధ్యక్షులు శ్రీరామ్ నాయక్, రీజినల్ కార్యదర్శి షబ్బీర్, రీజనల్ కార్యనిర్వహణ అధ్యక్షులు పి.రాజారెడ్డి, రీజనల్ నాయకులు తిరుపతమ్మ , సరోజమ్మ, విజయలక్ష్మి, డిపో కార్యదర్శి సి .వెంకటేష్, డిపో నాయకులు బాబా ఫక్రుద్దీన్, కిరణ్ కుమార్, అశ్వర్థ, రంగనాథ్, మారుతీ, వినోద్, వికాస్, టిఎస్.నాథ్ చౌడప్ప, ఎల్.అండ్ .టి. రెడ్డి ఎస్పీ.ఎం.భాష హిదయతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## మహిళా బిల్లుతో నవశకానికి నాంది

### ప్రధాని మోదీ,సీఎం చంద్రబాబు నిర్ణయం చారిత్రాత్మకం - ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ



ప్రజా భూమి ప్రతినిధి నాయుడుపేట.

మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం దిశగా అడుగులు పడటం దేశ చరిత్రలో ఒక గొప్ప మైలురాయని సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ పేర్కొన్నారు.ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆమె 2 వ రోజు పార్లమెంట్ పరిణామాలపై స్పందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మహిళలు సమాజంలో 50 శాతం ఉన్నప్పటికీ,చట్టసభల్లో వారి ప్రాతినిధ్యం తక్కువగా ఉండటం విచారకరం అన్నారు.ఈ అంతరాన్ని తొలగించి,మహిళా సాధికారతకు బాటలు వేస్తున్న ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అభినందనీయం అని పేర్కొన్నారు.ఈ చారిత్రక నిర్ణయానికి తాను పూర్తి స్థాయిలో మద్దతు తెలుపుతున్నట్లు చెప్పారు.తెలుగుదేశం పార్టీ మొదటి నుండి మహిళా పక్షపాతి అని గుర్తు చేస్తూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు కూడగట్టడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని ఆమె కొనియాడారు.మహిళల అభ్యున్నతి కోసం ఇప్పటికే సీఎం అనేక లేఖలు రాశారని,వారి సాధికారతే నిజమైన సమాజ పురోగతికి మూలమని ఆమె స్పష్టం చేశారు.ఢిల్లీలో సాగుతున్న ఈ చర్చలు సఫలీకృతమై, బిల్లు త్వరలోనే చట్టంగా మారుతుందనే ధీమాను ఆమె వ్యక్తం చేశారు.

## పాఠశాల వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించిన హెడ్మాస్టర్ రాజేశ్వరి

ప్రజా భూమి ప్రతినిధి ఏర్పేడు.

ఏర్పేడు మండలం బండివానిపల్లి ఫౌండేషన్ స్కూల్ నందూ ఈ రోజు పాఠశాల వార్షికోత్సవం జరిగింది హెడ్ మాస్టర్ రాజేశ్వరి . అధ్వర్యం లో విద్యార్థుల కు సరస్వతీ పూజ డాన్స్ కార్యక్రమం విద్యార్థులు తల్లిదండ్రులు సమాక్షీ లో నిర్వాహిం చారు హెడ్ మాస్టర్ రాజేశ్వరి . మాట్లడుతు విద్యార్థులు బాగా ఉన్నత విద్య చదావలాని విద్యార్థులు అసిర్వాదం అందిందించారు ఈ కార్యక్రమం లో విద్యార్థులు తల్లిదండ్రులు అదికా సంఖ్య పాల్గొన్నారు అని ఆనందం వ్యక్తపరిచారు ఈ కార్యక్రమం లో హెడ్ మాస్టే రాజేశ్వరి సిఆర్‌పి సురేష్‌బాబు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

జనరల్

శనివారం, ఏప్రిల్ 18, 2026 12


## మున్సిపల్ అధికారుల 'కమిషన్ల' కక్కుర్తి..

### కోట్ల రూపాయల ప్రజాధనం బుగ్గిపాలు.. ఐదేళ్లలో పనిచేసింది కేవలం 100 గంటలే

### పాతవి తుప్పు పట్టించి.. కొత్త యంత్రాల కొనుగోలుకు తెర వెనుక స్కెచ్?



మచిలీపట్నం, ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా

మచిలీపట్నం మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారుల నిర్లక్ష్యం పరాకాష్టకు చేరింది. ప్రజల కష్టార్జితమైన పన్నుల రూపంలో వచ్చిన కోట్ల రూపాయల నిధులను పక్కదారి పట్టిస్తూ, యంత్రాలను తుప్పు పట్టించిన వైనం ఇప్పుడు పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. కేవలం కమిషన్ల కోసం పాత యంత్రాలను పనికిరాకుండా చేసి, ఇప్పుడు మళ్లీ కొత్తవి కొనేందుకు సిద్ధమవుతుండటంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఏడాది గడిచినా వాడని యంత్రాలు2017లో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ. 1.20 కోట్లు వెచ్చించి ప్రధాన రహదారుల శుభ్రత కోసం డులెవో కంపెనీకి చెందిన రెండు సెల్ఫ్ వాక్యూమ్ క్లీనింగ్ వాహనాలను కొనుగోలు చేశారు. అయితే, ఇన్స్టాలేషన్ పేరుతో కంపెనీ వారు రాకపోవడం, అధికారుల ఉదాసీనత వల్ల ఏడాది పాటు ఆ యంత్రాలు గ్యా రంటీ పీరియడ్‌లోనే మూలన పడ్డాయి.రికార్డు స్థాయిలో.. ఐదు రోజులే పని2018లో ఎలాగోలా వాడకంలోకి తెచ్చినా, వారానికి కేవలం రెండు గంటలు మాత్రమే వీటిని ఉపయోగించారు. అధికారిక లెక్కల ప్రకారం ఏడాదికి కేవలం 120 గంటలు మాత్రమే ఇవి పనిచేశాయి. అంటే రోజు ల్లో లెక్కగడితే కేవలం 5 రోజులు మాత్రమే 2019లో కరోనా వంకతో వీటిని పూర్తిగా పక్కన పెట్టేశారు. నిర్లక్ష్యం కాదా.. కుట్రేనా?కరోనా సమయంలో కేవలం రూ. 5,000 ఖర్చు చేసి సోలోనాయిడ్ వాల్వ్ రిపేర్ చేయిస్తే ఈ యంత్రాలు నేడు మచిలీపట్నం రోడ్లను తళతళలాడించేవి. కానీ, అధికారులు ఆ పని చేయకుండా మట్టిలో వదిలేశారు. కరోనా మందు స్ప్రే చేయడం వల్ల రబ్బరు భాగాలు పాడ య్యాయని చెప్తున్న అధికారులు.. అవి తుప్పు పట్టే వరకు ఎందు కు పట్టించుకోలేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.14 ఏళ్ల కాలపరిమితి ఉన్న యంత్రాలను కేవలం 5 ఏళ్లకే స్క్రాప్ (పాత ఇనుము) కింద మార్చడం వెనుక అంతర్యమేమిటి?



**కొత్త కొనుగో లుపై కన్ను.. కలెక్టర్ విచారణ చేపడతారా?**

ప్రస్తుతం 2026లో వీటి స్థానంలో మళ్ళీ కోట్ల రూపాయలు వెచ్చించి కొత్త వాహనాలు కొనేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. పాత వాటిని ఉద్దేశపూర్వకంగానే పాడు చేశారనే అనుమానాలు బలపడుతున్నాయి. ప్రజల సొమ్మును దుర్వినియోగం చేసిన అధికారులపై పూర్తిస్థాయి విచారణ జరపాలి. ఎవరి అనుమతితో వీటిని పనికిరానివిగా ప్రకటించారో ప్రజలకు సమాధానం చెప్పాలి.పట్టణ పౌరుల డిమాండ్.ప్రస్తుతం మున్సిపాలిటీ ప్రత్యేక అధికారిగా ఉన్న జిల్లా కలెక్టర్ డి.కె. బాలాజీ ఈ భారీ కుంభకోణంపై దృష్టి సారించి, బాధ్యులపై చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూడాలి.

## అమరావతి చట్టబద్ధతపై వైసీపీ విషం..

### 'మావిగన్' పేరుతో ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు

### రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేకే బురదజల్లే ప్రయత్నాలు

### వీరంకి గురుమూర్తి



మచిలీపట్నం, (ప్రజాభూమి బ్యూరో కృష్ణాజిల్లా)

రాష్ట్ర రాజధానిగా అమరావతికి చట్టబద్ధత లభించడం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకు ఏమాత్రం మింగుడు పడటం లేదని కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షులు, రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి ధ్వజమెత్తారు. శుక్రవారం మచిలీపట్నంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అమరావతిని ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దుతుంటే, వైసీపీ నేతలు మాత్రం తలాతోక లేని విమర్శలు చేస్తు న్నారని మండిపడ్డారు.

రాజకీయ నటనలో పేర్ని నాని 'కమల్ హాసన్'..మాజీ మంత్రి పేర్ని నానిపై గురుమూర్తి ఘాటు వ్యాఖ్యలు చేశారు. రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వంపై అర్థం పర్థం లేని ఆరో పణలు చేస్తూ పేర్ని నాని పబ్బం గడుపుకుంటున్నారని, నటనలో ఆయన కమల్ హాసన్ ను మించి పోతున్నారని ఎద్దేవా చేశారు. ప్రపంచమంతా అమరావతిని హర్షిస్తుంటే, ఒక్క వైసీపీ నేతలు మాత్రం విజ్ఞత లేకుండా విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు.

టీడీపీ కార్యవర్గాల్లో జిల్లాకు పెద్దపీట:

తెలుగుదేశం పార్టీ జాతీయ, రాష్ట్ర కార్యవర్గాల్లో ఉమ్మడి కృష్ణా జిల్లాకు విశేష ప్రాధాన్యత లభించడంపై గురుమూర్తి హర్షం వ్యక్తం చేశారు.250 మంది కార్యవర్గంలో జిల్లాకు చెందిన 30 మందికి అవకాశం దక్కడం గర్వకారణం.మంత్రి కొల్లు రవీంద్రకు మరోసారి పొలిట్ బ్యూరో సభ్యుడిగా అవకాశం.మాజీ ఎంపీ, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ల నారాయణరావుకు జాతీయ కోశాధికారి బాధ్యతలు.ఈ అవకాశాలు కల్పించిన అధినేత చంద్రబాబుకు జిల్లా పార్టీ తరపున ధన్యవాదాలు తెలిపారు.లోకేష్‌పై విమర్శలు విడ్డూరం గోపు సత్యనారాయణటీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. అటు ప్రభుత్వాన్ని, ఇటు పార్టీని సమర్థవంతంగా నడిపించగల శక్తి సామర్థ్యాలు నారా లోకేష్‌కు ఉన్నాయన్నారు.

అటువంటి నేతపై వైసీపీ నేతలు మొరగడం వారి అజ్ఞానానికి నిదర్శనమని పేర్కొన్నారు. మాజీ మున్సిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ మాట్లాడుతూ, జిల్లా నేతలకు పార్టీలో పెద్దపీట వేయడం పార్టీ బలోపేతానికి దోహదపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కోస్తా మురళీకృష్ణ, బత్తిన దాసు తదితరులు పాల్గొన్నారు.




## ముప్పాళ్ళ గ్రామంలో 8వ పోషణ పక్వాడా కార్యక్రమం

ప్రజాభూమి నందిగామ :



ఎన్టీఆర్ జిల్లా చందర్లపాడు మండలం ముప్పాళ్ళ గ్రామం లో అంగన్వాడి సెంటర్ నందు 17 ఏప్రిల్ శుక్రవారము న ఎనిమిదోవ పోషణ పక్వాడ కార్యక్రమం ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ నందిగామ సిడిపిఓ లక్ష్మీ భార్గవి ఆదేశానుసారం ఏప్రిల్ తొమ్మిదోవ తేదీ నుండి ఏప్రిల్ ఇరవైముదోవ తేదీ వరకుఈ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం లోని ముఖ్య ఉద్దేశ్యములు, తల్లి మరియు శిశుపోషణ 0 నుండి మూడు సంవత్సరాల పిల్లల మెదడు అభివృద్ధి చెందటము మరియు మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లల ఆట ఆధారిత విద్యా అలాగే సామాజ పాత్ర, మరియు జంక్ ఫుడ్స్ ( పానీ పూరి పొటాటో చిప్స్ కురుకురే సోయాటిక్స్ )తినడం వల్ల వచ్చు అనారోగ్య సమస్యలు & స్క్రీన్( సెల్ ఫోన్లు టీవీలు ) అందుబాటులో ఉంచకపోవడం మొదలగు అంశాల గురించి ఐ సి డి సి ఎస్ ప్రాజెక్ట్ నందిగామ సూపర్వైజర్ ఎస్ కె. ఇష్రాత్ గారు వారికి అర్థమయ్యే విధంగా వివరించి జంక్ ఫుడ్స్ బదులుగా రాగి జావా నిమ్మరసం మజ్జిగ సున్నుండలు వంటి పోషకాలు ఉన్న పదార్థాలను పిల్లలకు ఇవ్వడం వలన వారికి మంచి పోషకాలు అందుతాయి ఆట ఆధారిత విద్య పిల్లలు సహజంగా ఆటపాటల ద్వారా విద్య నేర్చుకోవడం వలన వారిలో సృజనాత్మకత పెరిగి సొంతగా ఆలోచించే శక్తి పెరిగి పిల్లలు ఆరోగ్యంగాచురుకుగా ఉంటారని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమమునకు ఐ సి డి ఎస్ సూపర్వైజర్స్ ఎస్.కె.ఇష్రాత్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ , తల్లిదండ్రులు, అమ్మమ్మలు నాయనమ్మలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## జామియా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ హజ్ యాత్ర

ప్రజాభూమి పెడన



పట్టణ జామియా మసీద్ అధ్యక్షులు అబ్దుల్ ఖదీర్ హజ్ యాత్రకు బయలుదేరు సందర్భంగా ఈరోజుపట్టణ జామీయా మసీదు నుండి బస్టాండ్ వరకు సాగిన అభినందనలు తెలియజేసే ర్యాలీలో పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ముస్లిం పెద్దలు, ముస్లిం సోదర సోదరీమణులు, కూటమి నా యకులు అభినందనలు తెలియ చేశారు.

## తాళ్లపాలెం పంచాయితీ వాసులకు సీఎంఆర్ఎఫ్ భరోసా

**ఇద్దరు బాధితులకు ఆర్థిక సాయం అందజేత మంత్రి కొల్లు రవీంద్ర చొరవతో అందిన చెక్కులు**



మచిలీపట్నం, (రూరల్ ప్రజాభూమి)

అనారోగ్యంతో ఆసుపత్రి పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి (CMRF) కొండంత అండగా నిలుస్తోంది. మచిలీపట్నం నియోజకవర్గం, తాళ్లపాలెం పంచాయతీకి చెందిన ఇద్దరు బాధితులకు రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర సిఫార్సు మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆర్థిక సాయం మంజూరు చేశారు.లబ్ధిదారుల వివరాలుమేడేపల్లి పెర్సిన్ ఈయన కుటుంబానికి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం రూ. 23,920 మంజూరయ్యాయి.లంకపల్లి సీతారావమ్మ: అనారోగ్యంతో బాధపడుతున్న ఈమెకు రూ. 18,584 ఆర్థిక సాయం అందింది.బాధితుల విజ్ఞప్తి మేరకు మంత్రి కొల్లు రవీంద్ర తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖలు రాయడంతో ఈ నిధులు త్వరితగతిన విడుదలయ్యాయి. కష్టాల్లో ఉన్న వారిని పెద్ద కొడుకుగా ఆదుకుంటాను అని మాట ఇచ్చిన విధంగానే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సాయం అందించడంపై లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి, మంత్రి కొల్లు రవీంద్రకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. క్లస్టర్ ఇంచార్జ్ లంకె శేషగిరి, టిడిపి నాయకులు కొనకళ్ళ నాగరాజు, బోట్ల రాంబాబు,పీసు బాబు, ఊసలరమేష్ బాబు, మద్దాల బాబురావు, ముత్యాలరావు జయకృష్ణ, పోతురాజు, నాగేశ్వరరావు రంగారావు, జాన్,టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## నారీ శక్తి వందన్ అధినియయమ్ కు మద్దతుగా మచిలీపట్నం మహిళలు

మచిలీపట్నం/ప్రజాభూమి ప్రతినిధి



ఏప్రిల్ 16తేది నుండి జరుగుచున్న మూడు రోజుల పార్లమెంటు ఉభయ సభల ప్రత్యేక సమావేశాల్లో దేశంలోని ఎక్కువ మంది మహిళలు ప్రాతినిధ్యం వహించడానికి చట్ట సభలలో మహిళలకు 33% శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లు (నారీ శక్తి వందన్ అధినియయమ్) చారిత్రాత్మకమైన బిల్లు పార్లమెంటులో 16. తేదిన న ప్రవేశపెట్టరు. ఇది ప్రధాని నరేంద్ర మోడీ చిరకాల వాంఛ,భారతీయ మహిళల చిరకాల స్వప్నం సహకారం చేయడానికి, ఈ బిల్లుకు సంపూర్ణ మద్దతు ఇవ్వడానికి గాను ఈ రోజు తేది శుక్రవారం నాడుమచిలీపట్నం పద్మావతి డిగ్రీ కాలేజ్ లో సమావేశం ఏర్పాటు జరిగింది ఈ కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి శ్రీమతి బెల్లంకొండ విజయలక్ష్మి ముఖ్య అతిథిగా విచ్చేసినారు. ఆమె మాట్లాడుతూ దాదాపు 35 సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్న ఈ మహిళా రిజర్వేషన్ బిల్లును నరేంద్ర మోడీ నాయకత్వంలో చట్టబద్ధత తీసుకురావటం అనేది ఎంతో సంతోషకరమైన విషయం అని ఇది మహిళా సాధికారతకు ఎంతో ఉపకరిస్తుందని తెలియజేశారు. అలాగే నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి చేస్తున్న అనేక పథకాల గురించి ఆమె వివరించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన మహిళలు ఎంతో సంతోషం వ్యక్తపరిచి ప్రధానమంత్రి వారి మద్దతు మరియు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక కార్యకర్త ఆకూరి శ్వేత, బిజెపి కృష్ణా జిల్లా నాయకులు నడకుదుటి గాయత్రి, వేములపల్లి వెంకటరమణ, గంట సతీష్, ప్రసన్న కుమార్, జాహ్నవి హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## మదీనా మస్జిద్ కు రూ.38 వేల విలువైన ఏసీ వితరణ చేసిన బిజెపి సైదా



ప్రజాభూమి నందిగామ:

మదీనా మస్జిద్ కు రూ.38 వేల విలువైన ఏసీని శుక్రవారం బండిపాలెం మదీనా మసీదు కమిటీ సభ్యులకు అందజేశారు.ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బండిపాలెం గ్రామంలో ఒక కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ బిజెపి నాయకులు సైదా ని కమిటీ సభ్యులు ఏసిని అడగగా వెంటనే అందజేస్తానని కమిటీ సభ్యులకి భరోసా ఇచ్చారు. పది రోజులు తర్వాత వెంటనే బండిపాలెం మసీదు కమిటీ సభ్యులను పిలిపించి ఏసీ ని అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి సైదా మాట్లాడుతూ నమాజ్ చదివే భక్తులకు ఎండాకాలం ఏసీ ఎంతో అవసరం అని, ఈ రోజుల్లో ఏసీ వినియోగం సామాన్యమై పోయిందని, మసీదుకు ఏసీ ని దాతల ద్వారా వితరణ చేయడంలో నాకు చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా తెలియజేశారు. మరియు బండిపాలెం మదీనా మజీద్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ మా మసీదులో నమాజు చదివే భక్తుల కోసం యేసుని ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ షేక్ సైదాను సమాజ్ సేవ సైదా అని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మదీనా మసీదు కమిటీ సభ్యులు హబీబుల్లా మరియు, షేక్ అజిత్ భాయ్, షేక్ మొగలా సాహెబ్, సయ్యద్ జాన్ సైదా, షేక్ కరీముల్లా, సయ్యద్ బడేమియా, సయ్యద్ అబ్దుల్లా, సయ్యద్ జాన్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ కొలువుల్లో మహిళలకు రక్షణ కరువు రాష్ట్రపతికి విహెచ్పిమొర

**నాసిక్ టిసిఎస్ ఘటనపై కృష్ణా జిల్లా విశ్వ హిందూ పరిషత్ ఆందోళన 'లవ్ జిహాద్', మత మార్పిడి వేధింపులపై తక్షణ జోక్యం కోరుతూ వినతి**



మచిలీపట్నం (ప్రజా భూమి ప్రతినిధి):

కార్పొరేట్ సంస్థల్లో పని చేసే మహిళా ఉద్యోగుల భద్రత, గౌరవం ప్రశ్నార్థకంగా మారుతున్నాయని, ముఖ్యంగా హిందూ మహిళలను లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న వేధింపులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ కృష్ణా జిల్లా విశ్వ హిందూ పరిషత్ (VHP) ప్రతినిధులు భారత రాష్ట్రపతి ద్రౌపది ము ర్ము కి వినతి పత్రం సమర్పించారు. మహారాష్ట్రలోని నాసిక్ నగరంలో ఉన్న టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (TCS) కార్యాలయంలో వెలుగు చూసిన "లవ్ జిహాద్", లైంగిక వేధింపులు మరియు బలవం తపు మత మార్పిడి ఆరోపణలు దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్ర దేశ్ రాష్ట్రం, కృష్ణాజిల్లాకు చెందిన VHP సభ్యులు స్పందిస్తూ, బాధితులకు న్యాయం చేయాలని కోరారు.వినతి పత్రంలోని బాధితులను మానసిక ఒత్తిడికి గురిచేయడం, వారి హిందూ ధర్మంపై అవమానకర వ్యాఖ్యలు చేయడం వంటి చర్యలపై FIRలు నమోదైన విషయాన్ని రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు.సంస్థల్లో ఉండాల్సిన అంతర్గత ఫిర్యాదు కమిటీలు (ICC) విఫలమవ్వడం వల్ల నిందితులు రెచ్చిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 14 (సమానత్వం), ఆర్టికల్ 21 (జీవన స్వేచ్ఛ), మరియు ఆర్టికల్ 25 (మత స్వేచ్ఛ)లను ఈ ఘటనలు కాలరాస్తున్నాయని పేర్కొన్నారు.నాసిక్ ఘటనపై ప్రత్యేక దర్యాప్తు బృందం (SIT) ద్వారా పారదర్శక విచారణ జరిపించి, నిందితులకు కఠిన శిక్షలు పడేలా చూడాలి.కార్పొరేట్ రంగంలో మహిళల రక్షణ కోసం ప్రత్యేక జాతీయ చట్టాన్ని రూపొందించాలి.మత మార్పిడి బలవంతం, "లవ్ జిహాద్" వంటి సామాజిక విచ్ఛిన్నకర చర్యలపై ఉక్కుపాదం మోపాలి.జాతీయ స్థాయి పర్యవేక్షణ సంస్థను ఏర్పాటు చేసి పని ప్రదేశాల్లో భద్రతను సమీక్షించాలి.హిందూ మహిళల రక్షణే ధ్యేయంఇటీవలి కాలంలో హిందూ యువతులను లక్ష్యంగా చేసుకుని పద్ధతి ప్రకారం జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని VHP సభ్యులు స్పష్టం చేశారు. రాష్ట్రపతి తక్షణమే జోక్యం చేసుకుని కేంద్ర ప్రభుత్వానికి మరియు సంబంధిత విభాగాలకు ఆదేశాలు జారీ చేయాలని వారు ఈ సందర్భంగా వేడుకున్నారు. విశ్వహిందూ పరిషత్ ఆర్ఎస్ఎస్ బిజెపి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కొనకళ్ళ నారాయణరావును ఘనంగా సన్మానించిన టీడీపీ నేతలు

### జాతీయ కోశాధికారిగా నియమితులైన సందర్భంగా మర్యాదపూర్వక భేటీ

మచిలీపట్నం (ప్రజాభూమి ప్రతినిధి)



తెలుగుదేశం పార్టీ జాతీయ కోశాధికారిగా నియమితులైన మాజీ ఎంపీ కొనకల్ల నారాయణరావు ని ఈరోజు మచిలీపట్నంలోని వారి నివాసంలో పలువురు పార్టీ ముఖ్య నేతలు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు తెలిపి, ఘనంగా సన్మానించారు.కృష్ణా జిల్లా గౌడ్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ సన్మాన కార్యక్రమం జరిగింది. కొనకల్ల నారాయణరావు అనుభవం పార్టీ బలోపేతానికి, జాతీయ స్థాయిలో పార్టీ ఆర్థిక వ్యవహారాల నిర్వహణకు ఎంతో దోహ దపడుతుందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సి పల్ చైర్మన్మోటమర్రి బాబా ప్రసాద్,కోస్తా మురళి కృష్ణ,బత్తిని దాసు,మరియు ఇతర ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొని కొనకల్ల కి, దండలు వేసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## భీమా సొమ్మును నామిని కి అందించిన పోస్టల్ సూపర్డెంట్ శ్రీనివాస రావు..

మచిలీపట్నం/ ప్రజాభూమి ప్రతినిధి

మచిలీపట్నం డివిజన్ పరిధిలో బందరు మండలం సిరివెళ్లపాలెం గ్రామానికి చెందిన బత్తిన బాబురావు తపాలా బీమా పాలసీ తీసుకున్నారు. ఇటీవల ఆయన మరణించడంతో ఆ బీమా డెత్ క్లైమ్ మొత్తాన్ని నామిని అయిన తన భార్యకు శుక్రవారం హెడ్ పోస్టల్ కార్యాలయంలో సూపర్డెంట్ శ్రీనివాసరావు చెక్కు రూపంలో ఆమెకు అందించారు.ఈ సందర్భంగా సూపర్డెంట్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు జీవిత బీమా పాలసీని తీసుకొని తమ జీవితాలను భద్రపరుచుకోవాలని అన్నారు. జీవిత బీమా ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా చేసుకోవాలన్నారు. కుటుంబ పెద్ద లేకపోయినా జీవిత బీమా సొమ్ము ఆ కుటుంబ అవసరాలకు అక్కరకొస్తుందన్నారు. తపాలా బీమా సంస్థ లో భీమా జీవితానికి భరోసానిస్తుందన్నారు. తపాలా కార్యాలయంలో అందుబాటులో ఉన్న పలు బీమా పాలసీ లను వినియోగదారులకు వివరించారు. అదేవిధంగా మొవ్వ మండలం భట్ల పెనుమర్రు గ్రామం కు చెందిన అద్దేపల్లి కోటేశ్వరరావు మరణానంతరం డెత్ క్లైమ్ భీమ సొమ్మును ఆయన భార్య అర్జున కుమారికి చెక్కు రూపంలో అందించారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.



## పోగొట్టుకున్న లక్ష రూపాయలు నగదు సొమ్మును ఇచ్చినిజాయితీని చాటుకున్న అర్చకుడు సాయిరాం

అర్చకులు సాయిరాం నిజాయితీకి ఫిదా..

ప్రజాభూమి నందిగామ:

డబ్బులు, విలువైన వస్తువులు దొరికితే తమ సొంతం చేసుకుంటారుగానీ, పోగొట్టుకున్న వ్యక్తులకు వాటిని అప్పగించాలని ఆలోచించరు. వాటిని చూడగానే మనిషి ప్రవర్తన మారిపోతుంది. కానీ, కొందరు మాత్రం తమది కానిది ఒక్క రూపాయి కూడా ఆయాచితంగా తీసుకోడానికి ఇష్టపడరు. పరుల సొమ్ముకు ఆశపడకుండా ఆత్మాభిమానంతో ఉంటారు. తాజా గా, అలాంటి సంఘటన గురువారం సాయంత్రం నందిగామ శివారు గ్రామీణ ప్రాంతంలో చోటుచేసుకుంది నందిగామ మండలం రాగాపురం నివాసి రుద్ర వరం గొర్రెలు కొనడానికి వెళ్లి వస్తూ ఉండగా లక్ష రూపాయల



బ్యాగును పోగొట్టుకున్నాడు. ఇంటి కి వెళ్లి బ్యాగు లేకపోయేసరికి ఎక్కడ పోగొట్టుకున్నాడో తెలియక బాధపడుతూ ఉన్నాడు.కానీ ఆ రాత్రి ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం గొల్లమూడి శివాలయంలో ప్రధాన అర్చకులుగా పనిచేస్తున్న తొర్లపాటి సాయిరాం కు లక్ష రూపాయలు బ్యాగు రోడ్డుపై దొరికింది.వెంటనే అర్చకులు సాయిరాం గొల్లమూడి శివాలయం గ్రూపులో ఈ సమాచారాన్ని అందించారు సమాచారం తెలుసుకున్న బాధితులు గొల్లమూడి శివాలయం అర్చకుల్ని సంప్రదించారు.శుక్రవారం ఉదయం నందిగామ వినాయకుడి గుడి అర్చకులు ప్రధాన అర్చకులు ఐతపు రఘు శర్మ బాధితులని నందిగామకు పిలిపించి నందిగామ పట్టణ సిఐ ను సంప్రదించి పూర్తి వివరాలు తెలపగా పట్టణ సీఐ ఆదేశాల మేరకు నందిగామ వినాయకుడు ఆలయంలో చైర్మన్ తిరుపతిరావు ఆధ్వర్యంలో గొల్లమూడి శివాలయం ప్రధాన అర్చకులు చేతుల మీదుగా పోగొట్టుకున్న సొమ్ము నగదు 1 లక్ష రూపాయలు రాఘవపురం నివాసి అయిన వరదబోయిన మురళీకృష్ణ కు అప్పగించారు.పోయిందనుకున్నా లక్ష రూపాయలు సొమ్ము తిరిగి వచ్చేసరికి అర్చకులు సాయిరాం నిజాయితీకి ఫిదా అయ్యాడు. నందిగామ పాత బస్టాండ్ వినాయకుడి గుడి ఆలయంలో భక్తులంతా సన్నివేశాన్ని చూసి సాయిరాం నిజాయితీకి ప్రశంసలు కురిపించారు.


Printed by MOHANEESWARPUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at East Godavari and published at d.no.70-7-28/1A, KRISHNA NAGAR, SBI COLONY PARK RAMANAYYA PETA KAKINADA editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .RNI NO:APTEL/25/A1470.cell:9502116677.

# రిజర్వ్ స్థానాలను రాజకీయ వారసులకు కాకుండా సాధారణ మహిళలకు దక్కేలా చూడాలి

### మహిళా బిల్లుపై జరిగిన చర్చలో జనసేన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి



ప్రజాభూమి ప్రతినిధి – కాకినాడ

చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్ కోసం కేంద్రం తీసుకొస్తున్న బిల్లు ద్వారా మహిళలకు రిజర్వు చేయబోయే స్థానాలను రాజకీయ వారసులకు కాకుండా అన్ని వర్గాలకు చెందిన సాధారణ మహిళలకు దక్కేలా చూడాలని జనసేన ఎంపీ తంగెళ్ల ఉదయ్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. గురువారం లోక్ సభలో మహిళా బిల్లుపై జరిగిన చర్చలో జనసేన పార్టీ తరపున ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ మాట్లాడారు. దశాబ్దాలుగా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం చర్చలకే పరిమితం అవ్వగా, నేడు ప్రధాని మోడీ నాయకత్వంలో మహిళా సాధికారిక, నాయకత్వ అభివృద్ధి దిశగా అడుగులు వేయడం అభినందనీయమన్నారు, 1992లో రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడంతో సుమారు 44 శాతం మహిళలు ప్రజా ప్రతినిధులుగా ఉన్నారని, అయితే స్థానిక సంస్థలతో పోల్చుకుంటే పార్లమెంట్, అసెంబ్లీలలో మహిళల ప్రాతినిధ్యం అంతంత మాత్రంగానే ఉంటున్నారు, 18వ లోక్ సభలో 13.6, రాజ్యసభలో 14, రాష్ట్రాల అసెంబ్లీల్లో కేవలం 9 శాతం మాత్రమే మహిళల ప్రాతినిధ్యం ఉంటున్నారు. మహిళా బిల్లు ఆమోదం తర్వాత సాధారణ మహిళలకు అవకాశాలు కల్పించకపోతే చట్టం నిరుపయోగమవుతుందన్నారు, మహిళా బిల్లు చట్టంగా మారకముందే తమ నాయకుడు పవన్ కళ్యాణ్ మహిళల రాజకీయ ప్రాతినిధ్య అవసరం గుర్తించి 2019 లోనే ఎన్నికల మేనిఫెస్టోలో ప్రధాన అంశంగా చేర్చారని గుర్తుచేశారు. అలాగే డిలిమిటేషన్ బిల్లు తో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే భయాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో ఏ రాష్ట్రానికి నష్టం జరగకుండా, ప్రతి రాష్ట్రానికి కనీసం 50 శాతం సీట్లు పెంచుతామని ప్రధాని మోడీ స్పష్టమైన హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా బిల్లుకు జనసేన పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తుందని, 2029 తర్వాత దేశంలో మహిళా ప్రజాప్రతినిధుల సంఖ్య మరింత పెరిగి భారత పార్లమెంట్ మరింత సమర్ధవంతంగా మారుతుందని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ విశ్వాసం వ్యక్తం చేశారు.

## మంత్రి నిమ్మలను మర్యాదపూర్వకంగా కలిసిన నరసాపురం డి.ఎస్.పి



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

పాలకొల్లులో మంత్రి క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం మంత్రి నిమ్మల రామానాయుడును నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నర్సాపురం డి.ఎస్.పి ఎం సుధాకర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన పండ్లు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ నర్సాపురం రెవిన్యూ డివిజన్ పరిధిలో శాంతిభద్రతలను పరిరక్షించేలా విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించాలన్నారు.

## జిల్లా కారాగారాన్ని సందర్శించిన ఉమ్మడి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

రాష్ట్ర న్యాయ సేవాదికార సంస్థ అమరావతి వారి ఆదేశాలు ప్రకారం ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు ఏలూరు నగరంలోని శుక్రవారం జిల్లా కారాగారాన్ని సందర్శించారు. ఆహార పదార్థాలను, పరిసరాలను పరిశీలించి కొన్ని సూచనలను జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.రత్నప్రసాదు మాట్లాడుతూ ప్రతి నెలలో తనిఖీల్లో భాగంగా ఈరోజు జిల్లా కారాగారాన్ని సందర్శించడం జరిగిందని, ఖైదీలకు అందిస్తున్న ఆహార పదార్థాలు, మంచినీటి సౌకర్యం, వైద్య సదుపాయాలుపై వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని తెలిపారు. అలాగే ఆర్థికంగా వెనకబడి న్యాయవాది నియమించుకోలేని ముద్దాయిలకు ఉచిత న్యాయవాదిని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఖైదీల కుటుంబ సభ్యులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను పొందుటంలో అవసరమైన న్యాయ సహాయాన్ని ఉచితంగా అందజేయడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ కోనే.సీతారాం, డిప్యూటీ లీగల్ ఎయిడ్ కౌన్సిల్ వరప్రసాదు, జిల్లా కారాగార సూపరింటెండెంటు నరసింహారెడ్డి, జైలరు కె.శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

## నీరు లేనిదే జీవం లేదు.. ప్రతి నీటి చుక్కను భద్రపరుచుకోవాలి



ప్రజాభూమి ప్రతినిధి – ఏటపాక

సీతాపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జల్ పక్వాడా కార్యక్రమాన్ని బాబురావు సూచనల మేరకు ఇంచార్జీ, సీనియర్ ఉపాధ్యాయిని సునీత ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఇందులో భాగంగావిద్యార్థులు, ఉపాధ్యాయులు ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ రోజువారీ జీవితంలో నీటి వృథాను అరికట్టడంపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని, చెరువులు, కుంటలు, భూగర్భ జల మట్టాలను పెంచే చర్యలను ప్రోత్సహించాలని , వర్షపు నీటిని ఒడిసిపట్టే పద్ధతులపై అవగాహన కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అందుకే కేంద్ర ప్రభుత్వం జల్ పక్వాడా(జల పక్షోత్సవాలు) కార్యక్రమాన్ని చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవత్, వెంకటేశ్వర్లు, రవి నాయక్, శాంతి కుమారి, వెంకటేష్, సలోమి, లక్ష్మణ రావు, అక్షయ్, సత్తిపండు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు

## విద్యుత్ ఆదా కోసం ప్రత్యేక వర్క్‌షాప్



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు

ఏపీఈపీడీసీఎల్ ఆధ్వర్యంలో పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారులకు "విద్యుత్ ఆదా – డిమాండ్ రెస్పాన్స్"పై రెండు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహిస్తున్నట్లు పర్యవేక్షక ఇంజనీర్ పి. సాల్మన్ రాజు తెలిపారు.ఐఐటీ మద్రాస్ స్టార్టప్ "ఎలిమెంట్స్ ఎనర్జీ" భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యుత్ వినియోగ సామర్థ్యాన్ని పెంచడం, ఖర్చులను తగ్గించడం, స్థిరమైన విద్యుత్ వ్యవస్థను అభివృద్ధి చేయడం లక్ష్యంగా ఈ వర్క్‌షాప్ నిర్వహిస్తున్నారు. ఈ నెల 17న విశాఖపట్నంలో మొదటి దశ, 18న రాజమహేంద్రవరం విద్యుత్ కార్యాలయంలో రెండవ దశ కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, ఏలూరు జిల్లాల పరిశ్రమలు, వాణిజ్య వినియోగదారులు పాల్గొంటున్నారు. విద్యుత్ వినియోగం తగ్గింపు, ఖర్చు నియంత్రణ, డిమాండ్ మేనేజ్‌మెంట్‌పై అవగాహన కల్పించబడుతుందని, సంబంధిత వర్గాలు పాల్గొని ప్రయోజనం పొందాలని కోరారు.

## కామ్రేడ్ సీనియర్ నేత మృతికి నివాళి అర్పించిన నాయకులు



ప్రజాభూమి ప్రతినిధి – కూనవరం

భారత కమ్యూనిస్టు పార్టీ సీనియర్ నాయకులు సూరం వెంకటేశ్వర్లు 67 శుక్రవారం తెల్లవారుజామున ఆయన నివాసంలో గుండెపోటుతో కన్నుమూశారు. వెంకటేశ్వర్లు మృతికి సిపిఎం, సిపిఐ, తెలుగుదేశం, జనసేన, బిజెపి, ఎమ్మార్పీఎస్ నాయకులు పలువురు సంతాపం తెలిపారు. సిపిఐ సీనియర్ నాయకులు జుత్తుక సూర్య చంద్రరావు మాట్లాడుతూ వెంకటేశ్వర్లు లేని లోటు సిపిఐలోఎవరు తీర్చలేనిదని అన్నారు. మూడుసార్లు వార్డు మెంబర్ గా గెలిచి పార్టీ కోసం ఎంతో కృషి చేశారని అన్నారు. వెంకటేశ్వర్లు భౌతిక కాయంపై ఎర్రజెండాలు కప్పి జోహార్లు అర్పించారు. సంతాపం తెలిపిన వారిలో సిపిఐ డివిజన్ కార్యదర్శి గుజ్జా మోహన్‌రావు, సహాయకార్యదర్శి వాసం రాము, గన్నవరం ఎంపీటీసీ కంటే రాజు, మండల కార్యదర్శి లంబు శ్రీనివాసరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుంటుక రంజిత్ కుమార్, జిల్లా మహిళా సంఘం నాయకురాలు గుంటుక కుసుమ, తదితరులు ఉన్నారు.

## పెద్ద రావిగూడెంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం.. సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన



ప్రజాభూమి ప్రతినిధి – కుకునూరు

కుక్కునూరు మండల పరిధిలో పెదరావిగూడెం పంచాయతీలో ఫ్రైడే- డ్రై డే కార్యక్రమం శుక్రవారం నాడు నిర్వహించారు .ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల గురించి మాట్లాడుతూ దోమల నిర్వహణ డెంగ్యూ మలేరియా వంటి సీజనల్ వ్యాధులు అరికట్టే అందుకు ప్రతి శుక్రవారం నిర్వహించే ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమమే ఫ్రైడే –డ్రై డే అని ఈ కార్యక్రమంలో భాగంగా ఇళ్ల చుట్టుపక్కల నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ కన్వీనర్ గాడిద వెంకటేశ్వర్లు వైద్య సిబ్బంది జయ ఏఎన్ఎం సీత ,సంతోషి ఆశా వర్కర్స్ లో బి శ్రావణి ,బి నాగమణి ,కే అనురాధ, కె సుశీల ,డి సుబ్బలక్ష్మి, బి సరోజినీ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సమస్యలపై మహాధర్నాకు పిలుపు



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

ఉపాధి హామీ పనుల్లో ఫేస్ యాప్ రద్దు చేయాలని, రెండు పూట్ల పని విధానాన్ని ఎత్తివేయాలని, కూలీలకు రోజుకు రూ. 600 కనీస వేతనం ఇవ్వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి. రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆగిరిపల్లి మండల కమిటీ సమావేశంలో మాట్లా డుతూ ఫేస్ యాప్ కారణంగా కూలీలకు పనులు దొరకక ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అధికారుల నిర్లక్ష్యంతో పరిస్థితి మరింత దిగజారిందన్నారు. కూలీలకు సరైన సౌకర్యాలు, శిక్షణ కల్పించాలని కోరుతూ ఏప్రిల్ 20న రాష్ట్ర కమిషనర్ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## బిజెపి జిల్లా కార్యవర్గ సమావేశం



ప్రజాభూమి ప్రతినిధి – ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా బిజెపి కార్యవర్గ సమావేశం, జిల్లా అధ్యక్షులువిక్రమ్ కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర బిజెపి ప్రధాన కార్యదర్శి సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ రాష్ట్ర, జాతీయ పార్టీ సూచనల మేరకు పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టించి పనిచేయాలని, జిల్లా వ్యాప్తంగా పార్టీ పథకాలను ప్రజల వద్దకు విస్తృత స్థాయిలో తీసుకువెళ్లాలని, అలాగే నరేంద్ర మోడీ మన్ కి బాత్ ప్రోగ్రాం, సమగ్ర ఓటర్ల సవరణ కార్యక్రమం ప్రతి ఒక్క భారతీయ జనతా పార్టీ కార్యకర్త నాయకుడు పని చేయాలని, ప్రతి ఇంటికి( బి ఎల్ ఎన్ 2) కార్యకర్త వెళ్లి కొత్త ఓటర్ల నమోదు , అడ్రస్ మార్పు ప్రజల వద్దకు వెళ్లాలని అలాగే ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రభుత్వ అధికారుల. ద్రుష్టి కి తీసుకెళ్లాలని,బూత్ స్థాయి నుంచి జిల్లా స్తాయి వరకు అన్ని సమస్యలను కలక్టర్ స్పందన లో భారతీయ జనతా పార్టీ జనతా వారధి ద్వారా కార్యక్రమం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శిలు నగరపాటి సత్యనారాయణ, గాది రాంబాబు, నివాస్.మాజీ ఎమ్మెల్యే అంబికా కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చక్రవర్తి వర్మ,జిల్లా ఉపాధ్యక్షులు నేరసు నెలరాజా, గుమ్మడి చైతన్య,మండల అధ్యక్షులు, జిల్లా మోర్చా అధ్యక్షులు, మండల జిల్లా రాష్ట్ర వివిధ బాధ్యతలో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలిట్ బ్యూరో సభ్యులుగా నియమితులైన మంత్రి నిమ్మలను అభినందనలతో ముంచెత్తిన కూటమి పార్టీ శ్రేణులు



ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు

తెలుగుదేశం పార్టీలో అత్యంత ప్రతిష్టాకరమైన పోలిట్ బ్యూరో లో మంత్రి నిమ్మల రామా నాయుడుకు అపూర్వమైన గౌరవం దక్కింది. పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, వర్కింగ్ ప్రెసిడెంట్ నారాలోకేష్‌ల సారధ్యములోని పొలిట్ బ్యూరో సభ్యునిగా ఆయనకు స్థానం దక్కింది. ఈ సందర్భంగా పాలకొల్లు నియోజకవర్గంలో టిడిపి శ్రేణులతో పాటు కూటమి శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం మంత్రి క్యాంప్ కార్యాలయంలో మంత్రి నిమ్మలను పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు, ముఖ్యంగా మహిళా శ్రేణులు పాల్గొని అభినందనలతో ముంచెత్తారు. ఆయనకు నిలువెత్తు గజమాలవేసి సత్కరిం చారు. పెద్ద సంఖ్యలో నాయకులు పుష్ప గుచ్చాలు, కాయగూరలు అందజేసి అభిమానాన్ని చాటుకున్నారు.

## ఇండ్ల లెక్కింపుకు గణకుల శిక్షణ ముగింపు



ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి

భారతదేశ జనాభా గణనలో భాగంగా నిర్వహించనున్న ఇండ్ల లెక్కింపు ప్రక్రియకు గణకులకు రెండవ విడతగా నిర్వహించిన మూడు రోజుల శిక్షణ బుధవారం ఎన్నారై కళాశాలలో ముగిసింది. మండల బాధ్య అధికారి, ఎమ్మార్వో పి.ఎన్.వి. ప్రసాద్ మాట్లాడుతూ గణనను ఖచ్చితంగా, పారదర్శకంగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని, ప్రతి గణకుడు తన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తించాలని సూచించారు. ప్రభుత్వం అందించిన స్వీయ నమోదు సదుపాయాన్ని ప్రజలు వినియోగించుకోవాలని, ఇది ఏప్రిల్ 30 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. ఈ విడతలో ఏప్రిల్ 15, 16, 17 తేదీల్లో మొత్తం 40 మంది గణకులు శిక్షణ పొందారు. వీరికి ఫీల్డ్ శిక్షకులుగా కె. అజరయ్య, ఆర్. సాంబశివరావు మార్గదర్శకత్వం అందించారు. చివరి విడతగా ఏప్రిల్ 20, 21, 22 తేదీల్లో మరో 40 మందికి, అందులో 17 మంది పర్యవేక్షకులతో శిక్షణ ఇవ్వనున్నారు. శిక్షణ పూర్తి చేసిన గణకులు మే 1 నుండి ప్రారంభమయ్యే ఇండ్ల లెక్కింపు కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో మండల గణాంక అధికారి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## గోపు సత్యనారాయణ, కుంచె నానిలకు ప్రజాభూమి వార్షికోత్సవ డైరీ అందజేత






ప్రజాభూమి ప్రతినిధి – మచిలీపట్నం

ప్రజా సమస్యల పరిష్కారంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించాలని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ అన్నారు. మచిలీపట్నంలో ప్రజాభూమి పత్రిక వార్షికోత్సవం సందర్భంగా రూపొందించిన ప్రత్యేక డైరీని కృష్ణా జిల్లా బ్యూరో అనంత సురేష్, గోపు సత్యనారాయణకు మరియు మచిలీపట్నం మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నానికి అందజేశారు. సమస్యలను వెలుగులోకి తీసుకురావాలి గోపు సత్యనారాయణ ఈ సందర్భంగా గోపు సత్యనారాయణ మాట్లాడుతూ.. ప్రభుత్వానికి, నాయకులకు మరియు ప్రజలకు మధ్య జర్నలిస్టులు వారధిగా పని చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేయా లని ఆయన ఆకాంక్షించారు. ప్రజాభూమి కృషి అభినందనీయం కుంచె నాని మార్కెట్ యార్డ్ చైర్మన్ కుంచె నాని మాట్లాడుతూ.. విలువలతో కూడిన జర్నలిజాన్ని కొనసాగిస్తున్న ప్రజా భూమి యాజమాన్యాన్ని అభినందించా రు. సమాజ హితం కోరి వార్తలు ప్రచురిస్తున్న పత్రికలు మరిన్ని విజయాలు సాధించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పత్రిక ప్రతినిధులు మరియు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న యనమల కృష్ణుడు



ప్రజాభూమి ప్రతినిధి – తుని

తుని పట్టణంలోని రాజా గ్రౌండ్‌లో వెలసిన శ్రీ భద్రకాళి అమ్మవారి గంధ అమావాస్య ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకల సందర్భంగా ఆలయ చైర్మన్ ఎస్.ఆర్.వి. పృథ్వీ రాజు, ఆలయ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యనమల కృష్ణుడు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పోల్నాటి శేషగిరిరావుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీలకు ఎస్ఐ ప్రశంసలు



ప్రజాభూమి ప్రతినిధి – వి.ఆర్.పురం

ఇటీవల నిర్వహించిన ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నందు ఉత్తమ ప్రతిభ కనపరిచిన విఆర్ పురం ప్రభుత్వ జూనియర్ కళాశాల ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు బి సాహితీ, సౌజన్య, వి అమృత, కె దుర్గా వైష్ణవి లను వి ఆర్ పురం ఎస్ఐ సాదిక్ శుక్రవారం నగదు ప్రోత్సాహక బహుమతి అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారితో మాట్లాడుతూ, విద్యార్థినులు మరింత ఏకాగ్రతతో చదివి భవిష్యత్‌లో మరింత విజయాలు సాధించాలని సూచించారు. ఈ విజయం వెనుక ఉన్న అధ్యాపక అధ్యాపకేతర సిబ్బందిని అభినందించారు. ఏఎస్ఐలు కె రాజేశ్వర రావు, పి వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ బీవీవీఎస్ నారాయణ, కానిస్టేబుల్ కె కల్యాణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.కె నాగుల్ మీరా, ఎకనామిక్స్ అధ్యాపకులు ఎస్ సాయి రమణ, తెలుగు అధ్యాపకులు బి శివప్రసాద్, సీనియర్ సహాయకులు ఎం చినబాబు, కళాశాల అధ్యాపకులు అందరూ పాల్గొన్నారు.

## ఆశిష్‌లాల్‌కు ఘన స్వాగతం



ప్రజాభూమి ప్రతినిధి – తాళ్లపూడి

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులై తొలిసారి కొవ్వూరు నియోజక వర్గానికి విచ్చేసిన కొత్తపల్లి ఆశిష్‌లాల్‌కు కాపవరం జంక్షన్ వద్ద కూటమి నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. కాపవరం నుంచి కొవ్వూరు నివాసం వరకు భారీ ర్యాలీ నిర్వహించి సంబరాలు చేసుకున్న పార్టీ శ్రేణులు. ఈ సందర్భంగా ఆశిష్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి మంత్రి లోకేష్ కు, పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుకు ధన్యవాదాలు తెలిపారు. తెలుగుదేశం పార్టీని ప్రజల వద్దకు మరింత చేరువ చేయడానికి కృషి చేస్తూ ఎల్లవేళలా కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. తాళ్లపూడి మండలం నుంచి నామా సురేంద్ర కుమార్ ఆధ్వర్యంలో భారీగా యువత పాల్గొని ర్యాలీని జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాభూమి
జనరల్ 14
శనివారం 18, ఏప్రిల్ 2026

## మహిళా రిజర్వేషన్ బిల్లుపై హర్షాతిరేకాలు.. అమలు తీరుపై భిన్నాభిప్రాయాలు

-మచిలీపట్నం వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మీడియా సమావేశం



**ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం**

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లుపై దేశవ్యాప్తంగా చర్చ నడుస్తున్న తరుణంలో, మచిలీపట్నంలో మిశ్రమ స్పందన వ్యక్తమవుతోంది. శుక్రవారం మచిలీపట్నంలోని వైఎస్సార్‌సీపీ పార్టీ కార్యాలయంలో శీలం భారతి ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. చట్టసభల్లో మహిళలకు ప్రాతినిధ్యం పెంచే ఈ బిల్లును స్వాగతిస్తూ పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. శీలం భారతి మాట్లాడుతూ, మహిళల రాజకీయ సాధికారతకు వైఎస్సార్‌సీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని పేర్కొన్నారు.ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్థానిక సంస్థలు, నామినేటెడ్ పదవుల్లో మహిళలకు 50 శాతం రిజర్వేషన్లు అమలు చేస్తున్న ఘనత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని గుర్తు చేశారు. చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పించడం వల్ల సామాజిక అభివృద్ధి వేగవంతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అమలు విధానంపై ముస్లిం మహిళల అసంతృప్తి మరోవైపు, ఈ బిల్లు అమలు ప్రక్రియపై కొన్ని వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ముస్లిం మహిళా ప్రతినిధులు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తున్నారు.జనగణనతో ముడిపెట్టడం ఏంటి?: దేశంలో జనగణన ప్రక్రియ పూర్తి కాకముందే, సరైన గణాంకాలు లేకుండా బిల్లును ప్రవేశపెట్టడం వల్ల ఆశించిన ప్రయోజనం ఉండదని వారు అభిప్రాయపడ్డారు.వర్గాల వారీగా (ముస్లిం, మైనారిటీ మరియు వెనుకబడిన వర్గాలకు) రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారనే విషయంలో స్పష్టత లేకపోవడాన్ని వారు తప్పుబట్టారు.ప్రభుత్వం జనగణన పూర్తయ్యాక, అన్ని వర్గాలకు సమన్యాయం జరిగేలా బిల్లును తీసుకువస్తే మరింత సమగ్రంగా ఉండేదని పేర్కొన్నారు.మొత్తంగా మహిళా రిజర్వేషన్ బిల్లుకు ఒకవైపు విస్తృత మద్దతు లభిస్తున్నప్పటికీ, దాని అమలు కాలయాపన మరియు వర్గీకరణపై ఉన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు.

### హజ్ యాత్రికుల సౌకర్యార్థం పటిష్ట ఏర్పాట్లు జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

-గన్నవరం ఎస్.ఎమ్ కళ్యాణ మండపంలో బందోబస్తును పరిశీలించిన ఎస్పీ



**ప్రజాభూమి బ్యూరో-కృష్ణాజిల్లా**

హజ్ యాత్రకు వెళ్లే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేస్తోందని కృష్ణా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు. గన్నవరం ఎస్.ఎమ్ కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన హజ్ యాత్రికుల వసతి కేంద్రం మరియు బందోబస్తు ఏర్పాట్లను ఆయన ఈరోజు పోలీస్ అధికారులు, కమిటీ సభ్యులతో కలిసి స్వయంగా పరిశీలించారు.క్షేత్రస్థాయి పరిశీలన వసతి గృహంలో యాత్రికులకు అందుతున్న సౌకర్యాలపై కమిటీ సభ్యులతో చర్చించి, అదనంగా కావాల్సిన సదుపాయాలపై ఎస్పీ దిశానిర్దేశం చేశారు. ప్రస్తుతం వివిధ జిల్లాల నుండి వచ్చిన 160 మంది యాత్రికులు ఇక్కడ బస చేస్తున్నారు. రెండు విడతలుగా మొత్తం 335 మంది యాత్రికులు ఇక్కడి నుండి ప్రయాణం కానున్నారు.మహిళలు మరియు పురుషులకు విడివిడిగా వసతి గదులను ఏర్పాటు చేసి, ప్రశాంతమైన వాతావరణం కల్పించారు. యాత్రికుల రక్షణ కోసం మరియు క్రమశిక్షణ కోసం మొత్తం 120 మంది పోలీస్ సిబ్బందితో కట్టుదిట్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు.ప్రయాణికుల లగేజీ నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి, అక్కడ ప్రత్యేక సిబ్బందిని నియమించారు."హజ్ యాత్రకు వెళ్లే భక్తులు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎక్కడా భద్రతా లోపం తలెత్తకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించాం. యాత్రికుల ప్రయాణం సాఫీగా సాగేందుకు అన్ని శాఖల సమన్వయంతో ఏర్పాట్లు పూర్తి చేశాం." జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ అధికారులు, హజ్ కమిటీ సభ్యులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

### బడీ పిలుస్తోంది కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

శత శాతం విద్యార్థులు నమోదు కావాల్సిందే

జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**ప్రజాభూమి ప్రతినిధి-చిత్తూరు**

2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి బడి పిలుస్తోంది ప్రత్యేక ప్రవేశోత్సవ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని, జిల్లాలో శత శాతం విద్యార్థుల నమోదు సాధించాల్సిందేనని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 17 నుండి 23 వరకు నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో ప్రతి అర్హత గల బాల,బాలిక ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల్లో 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న పిల్లలు, 5వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులు, డ్రాప్‌అవుట్స్, స్కూల్‌కు వెళ్లని పిల్లలను ప్రత్యేకంగా గుర్తించి ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. స్లమ్ ప్రాంతాలు, గ్రామీణ ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న ఉచిత విద్య, పాఠ్యపుస్తకాలు, యూనిఫార్ములు, మధ్యాహ్న భోజనం, డిజిటల్ తరగతులు వంటి సౌకర్యాలను తల్లిదండ్రులకు వివరించి, వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించేలా అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాల పరిధిలో సర్వే నిర్వహించి, ఇంటింటికీ వెళ్లి పిల్లల వివరాలు సేకరించి, ప్రవేశాలు పూర్తి చేయాలని కలెక్టర్ పై ప్రకటనలో తెలిపారు.

# ఏయూ శతాబ్ది ఉత్సవ ముగింపు వేడుకలకు సమగ్ర ఏర్పాట్లు

- **జిల్లా యంత్రాంగం, ఏయూ అధికారులు సమన్వయంతో పని చేయాలి**
- **వీసీ జి.పి. రాజశేఖర్ తో కలిసి సమీక్షించిన జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్**




**ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్టణం**

ఆంధ్ర విశ్వవిద్యాలయం శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల నిర్వహణకు సమగ్ర ఏర్పాట్లు చేయాలని, విజయవంతం చేసేందుకు ప్రణాళికాయుత చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ పేర్కొన్నారు. ఈ నెల 27న జరగనున్న శతాబ్ది ఉత్సవాల ముగింపు వేడుకల నిర్వహణపై ఏయూ వీసీ జి.పి. రాజశేఖర్, జేసీ గొబ్బిళ్ల విద్యాధరిలతో కలిసి జిల్లా అధికారులు, యూనివర్సిటీ అధికారులతో శుక్రవారం ఏయూ సెనేట్ హాలులో సంయుక్త సమీక్షా సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. వర్చ్యువల్ గా పాల్గొన్న రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, కాలేజియేట్ ఎడ్యుకేషన్ కమిషనర్ భరత్ గుప్తా పలు అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లూ చేసుకోవాలని సూచించారు. ఈ క్రమంలో ముందుగా ఏయూ తరపున చేయబోయే కార్యక్రమాలను, ప్రాథమిక ప్రణాళికలను వీసీ జీజీ రాజశేఖర్ వివరించారు. ముగింపు వేడుకలను ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహించడానికి నిర్ణయించామని, సుమారు 25 వేల మంది భాగస్వామ్యం కానున్నారని, ఆ రోజు మధ్యాహ్నం 4.00 గంటల నుంచి కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు. దీనికి సంబంధించిన ఇన్చార్జి అధికారులను నియమించామని చెప్పారు. ఉప రాష్ట్రపతి, సచిన్ తెందూల్కర్ ముఖ్య అతిథులుగా విచ్చేస్తున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ మాట్లాడుతూ వేడుకలను విజయవంతంగా నిర్వహించేందుకు రెండు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. అడ్వైజరీ (సలహా) కమిటీలో యూనివర్సిటీ పూర్వ విద్యార్థులు, స్థానిక ప్రజాప్రతినిధులు సభ్యులుగా ఉంటారని, వర్కింగ్ (నిర్వహణ) కమిటీ జిల్లా యంత్రాంగం, యూనివర్సిటీ అధ్యాపకులతో సమన్వయంగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ముగింపు వేడుకలకు భారత ఉపరాష్ట్రపతి, రాష్ట్ర ముఖ్యమంత్రి, గవర్నర్, ఉప ముఖ్యమంత్రి, ఐటీ శాఖ మంత్రి, సచిన్ తెందూల్కర్ హాజరుకానున్న నేపథ్యంలో ప్రోటోకాల్, భద్రతా ఏర్పాట్లను కట్టుదిట్టంగా అమలు చేయాలని అధికారులకు చెప్పారు. వివిఐపీల రాక, బస, భద్రత అంశాల్లో ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, సాధారణ పౌరులు మధ్యాహ్నం 2:00 గంటలకే తమకు కేటాయించిన స్థానాల్లో కూర్చునేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. వీవీఐపీలు వచ్చే లోపు విద్యార్థుల కోసం ప్రత్యేక సైడ్ స్టేజ్‌పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం 100 సంవత్సరాల చరిత్రను ప్రపంచానికి చాటిచెప్పేలా ఈ శతాబ్ది ఉత్సవాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ గుర్తు చేశారు.

వేదిక ఇన్చార్జులు, గ్రీన్ రూమ్ ఇన్చార్జి అధికారులు చాలా జాగ్రత్తగా ఉండాలని, చెక్ లిస్టు ప్రకారం అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించిన మినిట్ టు మినిట్ షెడ్యూల్ తయారు చేయాలని జేసీకి చెప్పారు. ప్రధాన వేదిక, గ్యాలరీలు, సీటింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గ్యాలరీల్లోనే కాకుండా ప్రధాన వేదిక పరిసరాల్లో, బీచ్ రోడ్లోని ఏయూ కన్వెన్షన్ హాలులో, బీచ్ రోడ్లో ప్రత్యేక ఎల్.ఈ.డి. స్క్రీన్లు ఏర్పాటు చేయాలని సూచించారు. పార్కింగ్ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని, వెహికల్ పాసులు, ఇతర పాసుల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎలక్ట్రికల్ సేఫ్టీ, వైద్య పరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్సులను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. ప్రతి అంశంపైనా సునిశిత పరిశీలన ఉండాలని, సూక్ష్మ స్థాయి అంశాలను పరిగణనలోకి తీసుకొని ప్రణాళికలు సిద్ధం చేయాలని, భద్రతా పరమైన ఏర్పాట్లు పటిష్టంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. జిల్లా యంత్రాంగం, ఏయూ అధికారులు సమన్వయంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు..!

# మద్యం మాఫియా పీడ విరగడ.. ఎక్సైజ్ శాఖలో విప్లవాత్మక మార్పులు

- **గుంటూరులో మద్యం షాపును ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి కొల్లు రవీంద్ర**
- **జగన్ రెడ్డి 'సొంత బ్రాండ్ల'తో 30 వేల మంది బలి.. కూటమి పాలనలో 'సురక్ష' గ్యారంటీ**

**ప్రజాభూమి ప్రతినిధి-**

రాష్ట్రంలో గత ఐదేళ్ల 'చీకటి' మద్యం పాలనకు చరమగీతం పాడుతూ, ఎక్సైజ్ వ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని రాష్ట్ర ఎక్సైజ్, గనులు మరియు భూగర్భ వనరుల శాఖ మంత్రి కొల్లు రవీంద్ర స్పష్టం చేశారు. శుక్రవారం ఆయన గుంటూరులో పర్యటించి, ఎక్సైజ్ కార్యాలయం, మద్యం పరీక్షా కేంద్రం (ల్యాబ్) మరియు మద్యం షాపులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్వయంగా బాటిళ్లను స్కాన్ చేసి, వినియోగదారులతో మాట్లాడి నాణ్యతను అడిగి తెలుసుకున్నారు.

అవకతవకలకు తావులేదు -- పారదర్శకతే మా బ్రాండ్!ఈ సందర్భంగా మంత్రి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ.. వైసీపీ హయాంలో ఎక్సైజ్ శాఖను తాడేపల్లి ప్యాలెస్ నింపే ఏటీఎంలా వాడుకున్నారని ధ్వజమెత్తారు. నాణ్యత లేని మద్యం కారణంగా రాష్ట్రంలో సుమారు 30 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, లక్షలాది మంది అనారోగ్య పాలయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రస్తుత మార్పులు ఇవే:**

ఎక్సైజ్ సురక్ష యాప్: ప్రతి బాటిల్‌ను తయారీ నుంచి అమ్మకం వరకు ట్రాక్ చేసే వ్యవస్థ.

టెస్టింగ్ ల్యాబ్స్: విశాఖ, కాకినాడ, చిత్తూరు, కర్నూలు, గుంటూరులలో అత్యాధునిక ల్యాబ్స్ ఏర్పాటు.



తనిఖీల జోరు: గతంలో ఏడాదికి 14 వేల శాంపిల్స్ పరీక్షిస్తే, ఇప్పుడు నెలకు 30 వేలకు పైగా శాంపిల్స్ పరీక్షిస్తున్నాం.

డిజిటల్ పేమెంట్స్: 1 శాతం నుంచి డిజిటల్ లావాదేవీలను 40 శాతానికి పెంచి అవినీతికి అడ్డుకట్ట వేశాం.

రూ.99కే క్వాలిటీ: సామాన్యుల కోసం నాణ్యమైన మద్యాన్ని అందుబాటులోకి తెచ్చాం.

**వైసీపీ కుట్రలను తిప్పికొడతాం!**

మొలకలచెరువు, ఇబ్రహీంపట్నం వంటి ప్రాంతాల్లో వైసీపీ నేతలే ఉద్దేశ్యపూర్వకంగా కల్తీ మద్యం తయారు చేసి ప్రభుత్వంపై నెపం నెట్టాలని చూశారని మంత్రి విమర్శించారు. అలాంటి కుట్రలను ఎక్సైజ్ సురక్ష యాప్ ద్వారా అడ్డుకుంటున్నామని తెలిపారు. "జగన్ రెడ్డి హయాంలో జరిగిన దేశంలోనే అతిపెద్ద మద్యం కుంభకోణంపై విచారణ జరుగుతోంది. తప్పు చేసిన వారు శిక్ష నుంచి తప్పించుకోలేరు" అని హెచ్చరించారు.

సరిహద్దుల్లో పెరిగిన అమ్మకాలు ఏపీలో మద్యం నాణ్యత పెరగడంతో పొరుగు రాష్ట్రాల నుంచి అక్రమ రవాణా తగ్గిందని, సరిహద్దు జిల్లాల్లో ఏపీ మద్యం అమ్మకాలు 30-50 శాతం పెరిగాయని మంత్రి వివరించారు. ఎక్సైజ్ ఐ (జుఇ-ఎఅంవ జుఎవ) యాప్ ద్వారా షాపుల పనివేళలు, సీసీ కెమెరాల పర్యవేక్షణ జరుగుతోందని, ప్రజలు కూడా ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉందని పేర్కొన్నారు.

# వేసవి తీవ్రత ప్రాణాంతకం కావచ్చు

- **ఉదయం 11 నుండి మధ్యాహ్నం 3 వరకు అత్యవసరం అయితే తప్ప బయటకు రావద్దు**
- **జిల్లా కలెక్టర్**

**ప్రజాభూమి ప్రతినిధి-చిత్తూరు**

జిల్లాలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల నేపథ్యంలో ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ శుక్రవారం ఉదయం మీడియా మిత్రుల ద్వారా వెల్లడించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ వేసవి కాలం కొంత కష్టతరంగా ఉండే అవకాశం ఉన్నందున, ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటకు రావద్దని ఆయన సూచించారు. వేడి గాలుల ప్రభావం వల్ల ప్రాణాపాయం కూడా సంభవించే అవకాశాలు ఉన్నాయని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ప్రతి రోజు వాతావరణ అంచనాలు విడుదల చేస్తూ, అలాగే వచ్చే మూడు నెలల పరిస్థితులపై ముందస్తు సమాచారం అందిస్తోందని తెలిపారు. తీవ్ర ఉష్ణోగ్రతలు ఉన్న ప్రాంతాల వివరాలను కలెక్టర్లకు మరియు సంబంధిత విభాగాలకు అప్రమత్తంగా ఉండేందుకు



ముందస్తుగా సమాచారం అందిస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో ఉష్ణోగ్రతలు సాధారణంగా 36 నుండి 40 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదవుతున్నాయని, ముఖ్యంగా గంగవరం, రంపచర్ల, విజయపురం మండలాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో అధికారికంగా హీట్ వేవ్ ప్రకటించలేదని, అయితే రాష్ట్రంలోని కొన్ని మండలాల్లో మాత్రమే తీవ్ర స్థాయి హీట్ వేవ్ నమోదైనట్లు తెలిపారు.

అయితే, వచ్చే పది రోజులలో జిల్లాలో హీట్ వేవ్ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున ప్రజలు మరింత జాగ్రత్తగా ఉండాలని కలెక్టర్ సూచించారు. గతంలో వేడి గాలుల కారణంగా మరణాలు సంభవించిన సందర్భాలు ఉన్నాయని గుర్తుచేశారు. ముఖ్యంగా తగినంత నీరు తాగకపోవడం, ఎండలో ఎక్కువసేపు తిరగడం వంటి కారణాలు ప్రమాదానికి దారితీస్తాయని పేర్కొన్నారు.

భారత వాతావరణ విభాగం (×వీణ) అంచనాల ప్రకారం, వచ్చే నెల మేలో కొంత వర్షపాతం ఉండే అవకాశం ఉన్నప్పటికీ, ఎల్నినో ప్రభావంతో ఈ ఏడాది వర్షపాతం కొంత తగ్గే అవకాశముందని తెలిపారు. అందువల్ల నీటి వృథాను నివారించడం అత్యంత అవసరమని, ప్రతి ఒక్కరూ నీటి సంరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు.జిల్లాలో తాగునీటి కొరత రాకుండా చర్యలు తీసుకుంటున్నామని, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, పంచాయతీ కార్యదర్శులు మరియు సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చినట్లు తెలిపారు. ఎక్కడైనా నీటి సమస్యలు ఉంటే వెంటనే బోర్‌వెల్స్ తవ్వడం, అవసరమైతే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు.మండల స్థాయి అధికారులు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వేడి గాలుల ప్రభావం తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఎటువంటి అనర్థాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.

### హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ప్రజాభూమి ప్రతినిధి-విశాఖపట్నం**

జిల్లాలో శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్ పర్యటన నేపథ్యంలో చేపట్టిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం. అభిషిక్త్ కిశోర్ శుక్రవారం సాయంత్రం పరిశీలించారు. ఎండాడ సన్ ఇంటర్నేషనల్ స్కూల్ పక్కన నిర్మించనున్న జ్యుడిషియల్ బిల్డింగ్ శంకుస్థాపన ప్రాంతాన్ని పరిశీలించి అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమం ఎంతసేపు ఉంటుంది.. ఎంతమంది హాజరవుతారు అనే విషయాలను పక్కగా తెలుసుకొని దానికి తగ్గట్లు ఏర్పాట్లు చేసుకోవాలని భీమిలి ఆర్డీవో, జీవీఎంసీ అధికారులకు సూచించారు. ఎక్కడా ఎలాంటి లోపాలు తలెత్తకుండా, అతిథులకు అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత విభాగాల అధికారులు పాల్గొన్నారు..

### కోనేరు సెంటర్ లో అమృత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అన్న సమారాధన..



**ప్రజాభూమి ప్రతినిధి-మచిలీపట్నం**

అమృత అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో ప్రతి నెల పూర్ణ దీక్షితులు బ్రాహ్మశ్రీ ఘంటసాల మురళి స్వామి ఆశీస్సులతో మచిలీపట్నం కోనేరు సెంటర్ నందు జరిగే మహా అన్నసమారాధన కార్యక్రమం శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రమం లో పాల్గొని జయప్రదం గావించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు. మహరెడ్డి. సత్యనారా యణ. గౌరవ అధ్యక్షులు కోకా సత్యనారాయణ. కోన ప్రసాద్ (కిరణ్ స్వామి) అయ్యప్ప సేవా సమితి సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా ప్రమాణాలకు ప్రభుత్వం పెద్దపీట

- **పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనలో రాజీలేదు**
- **విద్యార్థులు సద్వినియోగం చేసుకొని బాగా చదువుకోవాలి**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ప్రజాభూమి ప్రతినిధి-విజయవాడ**

ప్రభుత్వ పాఠశాలల్లో అత్యున్నత విద్యా ప్రమాణాలతో విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోందని.. పాఠశాలల్లో కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని చిన్నారులు బాగా చదువుకొని ఉన్నతంగా ఎదగాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ క్షేత్రస్థాయి సందర్శనల్లో భాగంగా శుక్రవారం నందిగామలోని డీవీఆర్ కాలనీ ఎంపీపీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. చిన్నారులతో ముచ్చటించి విద్యా నైపుణ్యాలను పరీక్షించారు. మధ్యాహ్న



భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. ఆహార నాణ్యత, వంటగది పరిశుభ్రత, నీటి వినియోగం, నిల్వ విధానాలపై సమగ్రంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం పోషక విలువలతో కూడి, ప్రభుత్వ నిర్దేశించిన మెనూ ప్రకారం ఉందో లేదో చూశారు. విద్యార్థులతో కలిసి భోజనం చేసి నాణ్యతపై సంతృప్తి వ్యక్తం చేశారు. చిన్నారులకు అందిస్తున్న భోజనం రుచి, నాణ్యతపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం శ్రీమతి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం అమలుపై ప్రత్యేకంగా దృష్టిసారించిందని.. ఈ పథకం విద్యార్థుల ఆరోగ్యం, హాజరు శాతం, విద్యా పురోగతిపై సానుకూల ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు సౌకర్యవంతమైన వాతావరణంలో చదువుకునేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని.. తరగతి గదులు, తాగు నీరు, పారిశుద్ధ్యం, విద్యుత్ వంటి అంశాల్లో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు వివరించారు. విద్యార్థులు అందిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని చదువులో ఎంచాలని, తమ లక్ష్యాలను సాధించే దిశగా కృషి చేయాలని సూచించారు. మధ్యాహ్న భోజనం నాణ్యత విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ నిర్లక్ష్యాన్ని సహించబోమని.. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని సంతృప్తి స్థాయిని పెంచేందుకు అధికారులు, సిబ్బంది కృషిచేయాలని కలెక్టర్ లక్ష్మీశ ఆదేశించారు.